**విలేకరులు కావలెను**

కర్నూలు నుండి వెలువడుతున్న 'విజయ సారథి' తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం ఉన్న విలేకరులు కావలెను.. తెలుగు రాష్ట్రాలలోని అన్ని జిల్లాలు మరియు అన్ని మండల కేంద్రాలలో స్థానిక సమస్యలపై పోరాడేందుకు ఆసక్తి ఉన్న రిపోర్టర్లు వెంటనే సంప్రదించండి.. సెల్ నెం: 9700370499

సీనియర్ జర్నలిస్ట్, ఎడిటర్ : పి.వెంకటేశ్వర్లు



# విజయ సారథి

RNI / APTEL/2015/64956

తెలుగు దినపత్రిక



**టీవీ రిపోర్టర్లు కావలెను**

A.P VISION TV

రెండు తెలుగు రాష్ట్రాలలో సంచలనం సృష్టిస్తున్న విజన్ టీవీలో రిపోర్టర్లు & వీడియో గ్రాఫర్లు, కెమెరామెన్లు కావలెను. ఆసక్తి ఉన్న వారు వెంటనే సం॥ సెల్ నెం: 9700370499

యండి. పి.వెంకటేశ్వర్లు



చీఫ్ఎడిటర్ : పేరపోగు వెంకటేశ్వర్లు | శుక్రవారం 19-09-2025 | సంపుటి : 11 | సంచిక : 221 | పేజీలు : 8 | వెల : రూ 3-00

కర్నూలు, నంద్యాల, అనంతపురం, కడప, చిత్తూరు, తిరుపతి, ప్రకాశం, గుంటూరు, నెల్లూరు, విజయవాడ, విజయనగరం, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి,శ్రీకాకుళం, కాకినాడ, విశాఖపట్నం, హైదరాబాద్.


# జిఎస్టీ సంస్కరణలు స్వాగతిస్తూ అసెంబ్లీ తీర్మానం

**జీఎస్టీ 2.0 సంస్కరణలతో పేదలకు ఎంతోమేలు**

**140 కోట్ల మందికి మేలు జరుగుతుంది**

**ఇలాంటి సాహసం కేవలం మోడీకే సాధ్యం**

**అసెంబ్లీలో సిఎం చంద్రబాబునాయుడు**




అమరావతి,సెప్టెంబర్18 జీఎస్టీ 2.0 సంస్కరణలను స్వాగతిస్తూ ఏపీ అసెంబ్లీ తీర్మానంచేసింది. ఇది పేదలకు పెద్ద ఊరట కలిగించే అంశంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. దేశంలో తొలిసారిగా జీఎస్టీ 2.0 సంస్కరణలపై ఏపీ శాసనసభ తీర్మానం చేసిందని తెలిపారు. జీఎస్టీ 2.0 కొత్త శ్లాబుల వల్ల జరిగే ప్రయోజనాల గురించి శాసనసభ ద్వారా రాష్ట్ర ప్రజలకు ముఖ్యమంత్రి చంద్రబాబు వివరించారు. తన రాజకీయ జీవితంలో మొదటిసారి ఇలాంటి జీఎస్టీ సవరణలు చూశానని చెప్పుకొచ్చారు. గతంలో డబ్బులు లేనప్పుడు ట్యాక్స్ వేసేవారని.. దీంతో ప్రజలు ఇబ్బందులు పడేవారని తెలిపారు. ఆర్థిక సంస్కరణలు, టెక్నాలజీ, సవరణలను అమలు చేయడానికి తాను ముందు ఉంటానని ఉద్ఘాటించారు. ఎవరైతే సంపద సృష్టించలేరో వారికి సంక్షేమం ఇచ్చే అర్హత లేదని చమత్కరించారు. జీఎస్టీ స్లాబ్‌లలో మార్పు వస్తే ఇబ్బందులు వస్తాయని.. ఆదాయం తగ్గుతుందని ఆర్థిక శాఖ అధికారులు తనకు మొదట చెప్పారని గుర్తుచేశారు. అయితే వారితో దేశమే తొలి ప్రాధాన్యమని .. దాని తర్వాతే ఆదాయమని తాను చెప్పానని అన్నారు. ముందు ఏపీ నుంచి అధికారులు వెళ్లి జీఎస్టీ 2.0 సంస్కరణలకు మద్దతు ఇవ్వాలని ఆదేశించినట్లు- చెప్పారు. ఐదు టైర్ల స్లాబ్‌ల నుంచి 2 స్లాబ్‌లకు జీఎస్టీని మార్చడం వల్ల 140 కోట్ల మందికి మేలు జరుగుతుందని తెలిపారు. ఈసారి అన్ని పండుగలు ఘనంగా చేసుకునే అవకాశం వస్తుందని చెప్పుకొచ్చారు. గతంలో సంక్రాంతికి కానుక ఇచ్చామని... ఈరోజు జీఎస్టీ సవరణలతో 12 శాతంలో ఉన్న వారు సున్నా శాతం జీఎస్టీ కిందకు వచ్చేస్తారని తెలిపారు. కొంతమందే ఇలాంటి జీఎస్టీ సవరణలు చేయగలుగుతారని... అలాంటి వారిలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ముందుంటారని సీఎం చంద్రబాబు ఉద్ఘాటించారు. 11 సంవత్సరాల్లో ప్రధాని మోదీ నిర్ణయాలు చూస్తే ట్యాక్స్ పేయర్స్ 130 శాతం మంది పెరిగారని వివరించారు. జీఎస్టీ బిల్లులు 207 శాతం పెరిగాయని... ఈరోజు రూ.22.08 లక్షల కోట్ల ఆదాయం జీఎస్టీ ద్వారా వస్తోందని వెల్లడించారు. అన్ని రాష్ట్రప్రభుత్వాలకు జీఎస్టీ 2.0 సవరణలను వివరించిన తర్వాతనే ఆమోదించారని తెలిపారు. ఇంకా కొంచెం కష్టపడితే డబుల్ డిజిట్స్ సాధించే ఏ-కై-క దేశం భారతదేశమే అవుతుందని నొక్కిచెప్పారు సీఎం చంద్రబాబు. జీఎస్టీ వల్ల రూ.2లక్షల కోట్లు- జనరేట్ అవుతుందని వివరించారు. ఒక్క నిర్ణయం వల్ల వస్తుందని అన్నారు. ట్యాక్స్ , ఉద్యోగాలు, ఆదాయం ఇలా ఒకదానికి ఒకటి ఆధారపడి ఉండి ఆర్థిక వ్యవస్థకు బూస్ట్‌గా తయారు అవుతాయని చెప్పుకొచ్చారు. ఈ బెనిఫిట్‌ను డబుల్ ఇంజన్ సర్కార్ ఎలా ఉపయోగపడుతుందో ప్రజలకు చెప్పాలని సూచించారు. నిత్యావసరాలు చాలా వరకూ బెనిఫిట్ లభిస్తుందని పేర్కొన్నారు. కార్లు, ఏసీలు, ఫ్రిడ్జ్‌లు 28 నుంచి 18శాతం జీఎస్టీ తగ్గుతుందని.. దీంతో మధ్యతరగతి వారు కూడా ఏసీలు వినియోగించడానికి ముందుకు వస్తారని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

# తీరం వెంబడి ఈదురు గాలులు..

# మత్స్యకారులకు బిగ్ అలర్ట్




విశాఖ: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పలుచోట్ల తేలిక పాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని విశాఖ తుపాన్ హెచ్చరిక కేంద్రం అధికారి శ్రీనివాసరావు తెలిపారు. ఉపరితల ఆవర్తనం విస్తరించి ఉన్న నేపథ్యంలో రానున్న నాలుగు రోజులు దక్షిణకోస్తా, రాయలసీమలోని పలు ప్రాంతాల్లో పిడుగులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. మరీ ముఖ్యంగా రాయలసీమలో కొన్ని చోట్ల కుండపోత వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించాం ం.కోనసీమ, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, ఏలూరు, గుంటూరు, బాపట్ల, నంద్యాల, శ్రీసత్యసాయి, కడప, చిత్తూరు జిల్లాల్లో మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. తీరం వెంబడి బలమైన ఈదురు గాలులు వీస్తాయని, ఈ సమయంలో మత్స్యకారులు ఎవరూ వేటకు వెళ్లకూడదని విశాఖ తుపాన్ హెచ్చరిక కేంద్రం అధికారి శ్రీనివాసరావు హెచ్చరించారు. అలాగే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఉరుములతో కూడిన వర్షాలు పడేటప్పుడు ఎవరూ చెట్ల కింద నిలపడకూడదని అలర్ట్ చేశారు. శుక్రవారం నాడు ప్రకాశం, నెల్లూరు, కర్నూలు, అనంతపురం జిల్లాల్లో పిడుగులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని శ్రీనివాసరావు వెల్లడించారు. కోస్తాంధ్రలోనూ పలు జిల్లాలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని శ్రీనివాసరావు సూచించారు.

# పదిరోజుల పాటు అసెంబ్లీ సమావేశాలు

**బిఎసి సమావేశంలో నిర్ణయం**



అమరావతి,సెప్టెంబర్18: ఏపీ అసెంబ్లీ సమావేశాలు 10 రోజుల పాటు- నిర్వహించాలని స్పీకర్ అయ్యన్నపాత్రుడి అధ్యక్షతన జరిగిన బీఏసీ సమావేశంలో నిర్ణయించారు. . సభలో చర్చించేందుకు 18 అంశాలను తెదేపా ప్రతిపాదించింది. గురువారం ఏపీ అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమయ్యాయి. ఈ క్రమంలో అసెంబ్లీ సమావేశాలు ఈనెల 30వ తేదీ వరకు జరగనున్నాయి. 10 రోజుల పాటు- అసెంబ్లీ సమావేశాలు నిర్వహించాలని బీఏసీ సమావేశంలో నిర్ణయించారు. శాసన సభ స్పీకర్ అయ్యన్న పాత్రుడి అధ్యక్షతన జరిగిన శాసనసభ వ్యవహారాల సలహా కమిటీ- భేటీలో ముఖ్యమంత్రి చంద్రబాబుతో పాటు- మంత్రులు నాదెండ్ల మనోహర్, పయ్యావుల కేశవ్, ఎమ్మెల్యేలు జీవీ ఆంజనేయులు, విష్ణుకుమార్ రాజు తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా అసెంబ్లీ సమావేశాల నిర్వహణపై తుది నిర్ణయం తీసుకున్నారు. కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ స్లాబ్ లు తగ్గించడంతో ధరలు తగ్గడం, ప్రజలకు కలిగిన లాభంపై ఇవాళ్టి సభలో ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ప్రకటన చేయనున్నారు. ఈ ప్రకటనపై పలువురు ఎమ్మెల్యేలు మాట్లాడనున్నారు. కేంద్రాన్ని అభినందిస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు సమాధానం ఇవ్వనున్నారు. అలాగే, జలవనరుల శాఖపై నేడు చర్చ జరపనున్నారు. ఈ నెల 22న శాంతి భద్రతలు, 23న వైద్యారోగ్యం, 24న పరిశ్రమలు, 25న సూపర్ సిక్స్ పథకాలు, 26న క్వాంటం, 27న లాజిస్టిక్స్, 29న స్వర్ణాంధ్ర దిశగా ఏపీ, 30వ తేదీన రాయలసీమ- కోస్తా- ఉత్తరాంధ్ర అభివృద్ధిపై ప్రధానంగా చర్చించనున్నారు. ఈ నెల 20, 21, 28 తేదీల్లో అసెంబ్లీకి సెలవులు ఇచ్చారు. ప్రతీ రోజు ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకూ అసెంబ్లీ సమావేశాలు జరపాలని బీఏసీ సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. ప్రశ్నోత్తరాలతో పాటు జీరో అవర్ లోనూ సభలో మంత్రులు ఉండాలని సీఎం చంద్రబాబు సూచించారు. అసెంబ్లీలో చర్చించేందుకు 9 అంశాలను బీజేపీ ప్రతిపాదించింది.

# జిఎస్టీ సంస్కరణలకు ఎపి తొలిమద్దతు

**ప్రజలకు మేలు కలిగించాలన్నదే లక్ష్యం**

**సంస్కరణలతో ప్రజల ఆదాయం మెరుగవుతుంది**

**శాసనభలో డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్**




అమరావతి,సెప్టెంబర్18 రాష్ట్ర ఆదాయాలకు ఇబ్బందిగా ఉన్నా జీఎస్టీ చారిత్రాత్మక సంస్కరణలకు మద్దతు తెలిపిన తొలి రాష్ట్రం ఏపీనే అని డిప్యూటీ- సీఎం పవన్ కల్యాణ్ ఉద్ఘాటించారు. జీఎస్టీ పన్నుల నూతన విధానం ద్వారా ప్రజలకు మేలు చేసే విధానం మంచిదని.. దీనివల్ల దేశం స్థిరమైన వృద్ధి పెరుగుతోందని చెప్పుకొ చ్చారు. జీఎస్టీ 2.0 సంస్కరణలపై ఏపీ శాసనసభలో డిప్యూటీ- సీఎం పవన్ కల్యాణ్ తీర్మానం చేశారు. 79వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా జీఎస్టీ సంస్కరణలపై ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రకటనను స్వాగతిస్తున్నామని పేర్కొన్నారు. జీఎస్టీ మండలి 56వ సమావేశంలో జీఎస్టీ సంస్కరణలను కేంద్రమంత్రి నిర్మాలా సీతారామన్ ఆమోదించారని గుర్తుచేశారు. ఇది ప్రజలు, ఆర్థిక వ్యవస్థకు చాలా లాభదాయకని నొక్కిచెప్పారు. వ్యవసాయ పనిముట్లు-, యంత్రాల రేట్లు తగ్గి ఉత్పత్తి పెరుగుతుందని పేర్కొన్నారు. పాలు, పెరుగుపై పన్ను 5శాతం నుంచి సున్నా శాతానికి అలాగే నిత్యావసరాల ధరలు చాలా వరకూ 18 నుంచి 5శాతానికి తగ్గుతున్నాయని గుర్తుచేశారు. సిమెంట్‌పై పన్నును 28 నుంచి 18కి తగ్గించారని తెలిపారు. అత్యవసర మందులపై జీఎస్టీ పన్ను లేకుండా చేయడం ఎంతో మేలు చేస్తుందని పేర్కొన్నారు. ఈ సంస్కరణల ద్వారా ప్రజల చేతిలో సంపద పెరిగి వస్తువుల వాడకం పెరుగుతుందని పవన్ కల్యాణ్ చెప్పుకొచ్చారు. జీఎస్టీ విషయంలో అన్ని వాణిజ్య, వ్యాపార సంఘాలు అంగీకారం తెలిపినందుకు ఏపీ ప్రభుత్వం తరఫున ధన్యవాదాలు చెబుతున్నట్లు- పేర్కొన్నారు.

# బంగ్లా చొరబాటుదారులకు అండ

**ఓట్లచోరీ ఆరోపణల వెనక ఇదే లక్ష్యం**

**రాహుల్ తీరుపై మండిపడ్డ అమిత్ షా**

పాట్నా,సెప్టెంబర్18: ఓట్ల చోరీ అంటూ 'ఇండియా' కూటమి తప్పుడు ఆరోపణలు చేస్తోందని కేంద్ర మంత్రి అమిత్ షా విమర్శించారు. భాజపా అధికారంలోకి వస్తే రిజర్వేషన్లను తొలగిస్తుందని గతంలో ఇదే తరహా దుష్ప్రచారం చేసిందన్నారు. బిహార్‌లోని డెహరీ ఆన్ సోన్‌లో పార్టీ శ్రేణులతో సమావేశమైన సందర్భంగా ఆయన ఈ మేరకు మాట్లాడారు. బంగ్లాదేశీ చొరబాటుదారులను రక్షించడమే లక్ష్యంగా రాష్ట్రంలో ఇటీవల రాహుల్ గాంధీ యాత్ర నిర్వహించారని ఆరోపించారు. ఒకవేళ ప్రతిపక్ష కూటమి అధికారంలోకి వస్తే.. రాష్ట్రమంతా చొరబాటు-దారులతో నిండిపోతుందని వ్యాఖ్యానించారు. బంగ్లాదేశ్ నుంచి వచ్చిన చొరబాటుదారులను రక్షించడమే రాహుల్ గాంధీ 'ఓటర్ అధికార్ యాత్ర' ప్రధాన ఉద్దేశం. ఈ నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఇంటింటికీ తిరుగుతూ.. 'ఇండియా' కూటమి అధికారంలోకి వస్తే బిహార్ చొరబాటు-దారులతో నిండిపోతుందని చెప్పండి. అదేవిధంగా 'ఓట్ల చోరీ' అంటూ చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని తిప్పికొట్టండి. ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లను రద్దు చేయడానికి భాజపా యత్నిస్తుందని గతంలో ఇదే తరహా ఆరోపణలు చేశారు. కానీ.. అలాంటిదేమీ జరగలేదు కదా' అని కాషాయ శ్రేణులను ఉద్దేశించి అమిత్ షా పేర్కొన్నారు. బిహార్‌లో త్వరలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చించేందుకు అమిత్ షా ఈ పర్యటన చేపట్టారు. మగధ-శాహాబాద్ ప్రాంతంలోని 10 జిల్లాల నేతలతో సమావేశమయ్యారు.

# మార్షల్స్ తీరు సరికాదు

**హడావిడి వ్యవహారాలపై లోకేశ్ ఆగ్రహం**

అమరావతి,సెప్టెంబర్18: ఏపీ అసెంబ్లీ లాబీల్లో మార్షల్స్ అతిప్రవర్తనపై ఐటీ, విద్య శాఖల మంత్రి నారా లోకేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు. చాంబర్ నుంచి మంత్రి లోకేష్ బయటకు వస్తున్న సమయంలో.. లాబీల్లో ఇతరులను తప్పుకోండి అంటూ మార్షల్స్ హడావుడి చేశారు. సభ్యుల వ్యవహారాల్లో మీకేం పని అంటూ మంత్రి లోకేష్ ప్రశ్నించారు. ఇంకా తాడేపల్లి ప్యాలెస్ పాలనలో ఉన్నామనుకుంటున్నారా అంటూ చురకలు అంటించారు. బయటి వ్యక్తులు లోపలకు రాకుండా చూసుకోవాలి కానీ.. ఎమ్మెల్యేల వ్యవహారంలో జోక్యం చేసుకోవద్దని మార్షల్స్‌కు లోకేష్ హితవు పలికారు. గురువారం ఉదయం తొమ్మిది గంటలకు ఏపీ అసెంబ్లీ, పది గంటలకు శాసనమండలి సవ ావేశాలు ప్రారంభమయ్యాయి. అసెంబ్లీకి వచ్చే ముందు వెంకటపాలెంలో దివంగత




మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు విగ్రహానికి సీఎం నారా చంద్రబాబు నాయుడు, టీ-డీపీ ఎమ్మెల్యేలు నివాళులు అర్పించారు. కార్మిక, పరిశ్రమలు, మోటార్ వాహనాలు, ఎస్టీలకు సంబంధించి అసెంబ్లీలో 8 చట్ట సవరణ బిల్లులు ప్రవేశపెట్టనుంది ఏపీ ప్రభుత్వం. అసెంబ్లీలో చర్చించేందుకు 22 అంశాలను సిద్ధం చేసింది ఏపీ ప్రభుత్వం.

# పాక్-సౌదీ ఒప్పందంతో కలిగే పర్యవసానాలను పరిశీలిస్తున్నాం: కేంద్ర ప్రభుత్వం

పాకిస్థాన్, సౌదీ అరేబియా దేశాల మధ్య తాజాగా కుదిరిన సమగ్ర వ్యూహాత్మక రక్షణ ఒప్పందంపై భారత్ స్పందించింది. ఈ ఒప్పందం వల్ల కలిగే పర్యవసానాలను నిశితంగా పరిశీలిస్తున్నామని విదేశాంగ శాఖ ప్రతినిధి తాజాగా పేర్కొన్నారు. పాక్, సౌదీల్లో ఏ ఒక్క దేశంపై దాడి జరిగినా ఇరువురిపై దాడిగా పరిగణించేలా ఈ ఒప్పందం కుదుర్చుకున్న విషయం తెలిసిందే తాజా పరిణామాలు తమ దృష్టికి వచ్చాయని విదేశాంగ శాఖ ప్రతినిధి రణ్‌ధీర్ జైస్వాల్ తాజాగా పేర్కొన్నారు. అంతర్జాతీయ, ప్రాంతీయ సుస్థిరతలపై ఈ ఒప్పందం పర్యవసానాలను నిశితంగా పరిశీలిస్తున్నామని అన్నారు. దేశ ప్రయోజనాల పరిరక్షణకు కట్టుబడి ఉన్నామని అన్నారు. అన్ని కోణాల్లో జాతీయ ప్రయోజనాలను కాపాడుకుంటామని తెలిపారు స్ట్రాటజిక్ మ్యూచువల్ డిఫెన్స్ అగ్రిమెంట్ పేరిట ఇరు దేశాలు ఈ రక్షణ ఒప్పందాన్ని కుదుర్చుకున్నాయి. పాక్ ప్రధాని షహబాస్ షరీఫ్ సౌదీ పర్యటన సందర్భంగా సౌదీ క్రౌన్స్ ప్రిన్స్ మొహమ్మద్ బిన్ సల్మాన్ ఈ ఒప్పందం కుదుర్చుకున్నారు. ఇటీవల హమాస్ నేతలను టార్గెట్ చేస్తూ ఖతర్‌పై ఇజ్రాయెల్ దాడి చేసిన నేపథ్యంలో సౌదీ, పాక్ మధ్య ఈ ఒప్పందం కుదరడం గమనార్హం. అయితే, ఈ దాడులను అమెరికా స్వయంగా తప్పుబట్టింది. అమెరికాతో పాటు ఇజ్రాయెల్ జాతీయ ప్రయోజనాలకు ఇది విఘాతమని పేర్కొంది. ఇక పహల్గాం దాడి తరువాత భారత్ పాక్ మధ్య ఘర్షణల నేపథ్యంలో ఈ ఒప్పందానికి ప్రాధాన్యం ఏర్పడింది.

# సంపాదకీయం

శుక్రవారం 19-09-2025

## దివాళా దిశగా పాకిస్తాన్

ప్రస్తుతం పాకిస్తాన్లో ఆర్థిక, రాజకీయ గందరగోళం ఏర్పడింది. దాని కారణంగా ఈ దేశం దివాళా అంచున ఉంది. పాకిస్థాన్ పరిస్థితి గురించి ప్రపంచం మొత్తానికి బాగా తెలుసు. అదే సమయంలో ఐఎంఎఫ్ షరతులకు తలొగ్గేందుకు పాకిస్థాన్ కూడా సిద్ధంగా లేదు. ఇలాంటి పరిస్థితుల్లో రానున్న కాలంలో ఈ దేశ పరిస్థితి మరింత దారుణంగా మారే అవకాశం కనిపిస్తోంది. పాక్ పరిస్థితి కారణంగా ప్రపంచంలోని రెండు దేశాలు చాలా ఆందోళన చెందుతున్నాయి. ఈ రెండు దేశాలు సౌదీ అరేబియా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ ఈ రెండు దేశాలు పాకిస్తాన్లో చాలా పెట్టుబడులు పెట్టాయి కాబట్టి ఈ రెండు దేశాల ఆందోళన చెందుతున్నాయి. చైనా, జపాన్లు అమెరికా ప్రభుత్వ బాండ్లలో పెట్టుబడులు పెట్టే స్థితిలో ఉన్నట్లే, పాకిస్థాన్ పరిస్థితి కారణంగా ఈ రెండు దేశాలు కూడా భారీ నష్టాలను చవిచూడవచ్చు. అంతర్జాతీయ స్థాయిలో అనేక రకాల పరిస్థితులు సృష్టించబడుతున్నాయి. ఇందులో పాకిస్తాన్ పుంజుకునే పరిస్థితి ఎక్కడా కనిపించదు. విదేశీ రుణాలను తిరిగి చెల్లించడానికి పాకిస్తాన్ వద్ద ఎటువంటి నిధులు లేవు. పొరుగు దేశం వద్ద కేవలం 4 బిలియన్ డాలర్ల విదేశీ మారకద్రవ్య నిల్వలు మాత్రమే మిగిలి ఉన్నాయి. మరోవైపు చైనా, యూఏఈ, సౌదీ అరేబియా పాకిస్థాన్కు సాయం చేస్తాయని ఊహాగానాలు కూడా వచ్చాయి. ఈ దేశాలన్నీ కలిసి వచ్చిన తర్వాత కూడా పెద్దగా నిధులు సేకరించలేకపోయాయికొద్ది వారాలు పాకిస్తాన్లో వరదలు తీవ్ర విధ్వంసం సృష్టించాయి. లక్షలాది మంది వరదల బారినపడ్డారు. జనజీవనం అస్తవ్యస్తమైంది. ఆహార పదార్థాల ధరలు కూడా బాగా పెరిగాయి. రెండు వారాల్లోనే పాకిస్తాన్లోని అనేక ప్రాంతాల్లో 20 కిలోల గోధుమ పిండి బస్తా ధర 2,500 రూపాయలకి చేరింది. బియ్యం ధరల్లో కూడా భారీగా పెరుగుదల కనిపించింది. 25 కిలోల బియ్యం సంచి ఇప్పుడు 9 వేల నుంచి 9,500 రూపాయలకు అమ్ముడవుతోంది, ఇంతకుముందు రూ. 8 వేలు ఉండేదని కమిషన్ ఏజెంట్లు చెబుతున్నారు. 25 కిలోల బియ్యం బస్తా ధర గతంలో కంటే 1,000 రూపాయలకు పైగా పెరిగింది. ఒక్కో కేజీకి 40 రూపాయల వరకూ పెరిగింది. వరదల తర్వాత, మార్కెట్కు గోధుమల సరఫరా తగ్గిందని, గోడౌన్లలో నిల్వ చేసిన ధాన్యం కూడా పాడైపోయిందని పిండి మిల్లుల యజమానులు చెబుతున్నారు. ధరలు పెరగడానికి ఇదే కారణమని వారంటున్నారు. అయితే, ఆహార పదార్థాల కొరత కంటే నిల్వలు దాచిపెట్టుకోవడం, లాభార్జన కోసం చూడడం వల్లే ధరలు పెరుగుతున్నాయని నిపుణులంటున్నారు. వరదల వల్ల కొరత ఏర్పడిందా? లేదంటే నిల్వలు దాచుకుంటున్నారా? ఈ సమస్యను అర్థం చేసుకోవడానికి, పిండి మిల్లుల యజమానులు, ధాన్యం మార్కెట్కు చెందిన వ్యాపారులు, నిపుణులతో బీబీసీ మాట్లాడింది. పాకిస్తాన్లో గోధుమలు, పిండి ధరలు సాధారణంగా ఏటా సెప్టెంబర్ తర్వాత పెరుగుతాయి. ఈ సమయంలో, కొత్త పంట వచ్చినప్పుడు, ప్రజలు తమ అవసరాల కోసం గోధుమలు కొంటారు. అవి అయిపోతే మార్కెట్లో పిండి కొనడం ప్రారంభిస్తారు. పిండి మిల్లులు కూడా మార్కెట్ నుంచి గోధుమలను కొని పిండిగా మార్చి అమ్ముతాయి. దీనివల్ల డిమాండ్ పెరిగినప్పుడు.. పిండి, గోధుమల ధరలు కూడా పెరుగుతాయి. దీనిని 'సీజనల్ సైకిల్' అంటారు. దీనిని నియంత్రించడానికి ప్రభుత్వం తన గిడ్డంగులలోని గోధుమలను మార్కెట్లో విక్రయిస్తుంది. స్టాక్ తక్కువగా ఉంటే దిగుమతులు చేసుకుంటారు. దీంతో ధరలు మామూలుగా ఉంటాయి. ప్రభుత్వ గణాంకాల ప్రకారం, ఈ సంవత్సరం పాకిస్తాన్లో మొత్తం గోధుమ ఉత్పత్తి 29.6 మిలియన్ టన్నులు. 32 మిలియన్ టన్నుల ఉత్పత్తి జరగాలన్నది ప్రభుత్వ లక్ష్యం. అయితే, ప్రభుత్వం వద్ద అదనపు గోధుమ నిల్వలున్నాయి. ఐఎంఎఫ్ ఒత్తిడి, ప్రభుత్వ గిడ్డంగులలో అదనపు గోధుమలు ఉండటం వల్ల, ప్రభుత్వం రైతుల నుంచి గోధుమలు కొనలేదు. దీంతో, మార్కెట్లో ధరలు తగ్గడం మొదలైంది. గత ఏడాది మాండ్(సుమారుగా 40 కిలోలు) గోధుమల ధర 3,900 రూపాయలుంటే.. ఇప్పుడు 1,800 నుంచి 2,000 రూపాయలకు తగ్గింది. అందుకే రైతులు నిరసనలు ప్రారంభించారు."గోధుమ ధరలు తక్కువగా ఉన్నప్పుడు, సాధారణంగా గోధుమలను కొనని అనేక రంగాలవారు కూడా వాటిని కొనడం మొదలుపెట్టారు. ఉదాహరణకు పౌల్ట్రీ ఫీడ్, పశుగ్రాస ఫ్యాక్టరీల వంటివారు. ఎందుకంటే, దాణాలో ఉపయోగించే మొక్కజొన్న వంటి ఇతర పదార్థాల కంటే గోధుమలు చౌకగా ఉంటాయి" అని కమోడిటీ నిపుణులు షంసుల్ ఇస్లాం చెప్పారు. ఈ సంవత్సరం పంట కోతల తర్వాత గోధుమ ధర తగ్గడం వల్ల, పిండి కూడా చౌకగా మారిందని ఆయన తెలిపారు."పాకిస్తాన్, భారత్ యుద్ధ సమయంలో బియ్యం, గోధుమల నిల్వల్లో అకస్మాత్తుగా పెరుగుదల కనిపించింది. అప్పుడు పిండి మిల్లులు కూడా గోధుమలను నిల్వ చేశాయి. ఇతరులు కూడా రంగంలోకి దిగారు" అని షంసుల్ ఇస్లాం తెలిపారు. ఆగస్ట్ మధ్య నుంచి భారీ వర్షాల కారణంగా పంజాబ్లోని చాలా ప్రాంతాల్లో వరద పరిస్థితి కొనసాగుతోంది. ఆగస్ట్ చివరిలో కేంద్ర ఆహార భద్రతా మంత్రి రాణా తన్వీర్ అహ్మద్ అధ్యక్షతన గోధుమ బోర్డు సమావేశం జరిగింది. దేశంలో తగినంత గోధుమ నిల్వలు ఉన్నందున, ప్రభుత్వం గోధుమలను దిగుమతి చేసుకోవాల్సిన అవసరం లేదని నిర్ణయించారు. మార్కెట్లో ధరలను పెంచొచ్చు, తగ్గించొచ్చు అని నిల్వదారులు గ్రహించారు" అని షంసుల్ ఇస్లాం అన్నారు. ఒక మాండ్ గోధుమలను 2,200 రూపాయలకు కొనుగోలు చేసిన వారు ఇప్పుడు 4,000 రూపాయల చొప్పున అమ్ముతున్నారని, అందుకే వినియోగదారులకు పిండి రేటు పెరిగిందని ఆయన తెలిపారు.

## ఈవీఎంలలలో అభ్యర్థుల కలర్ ఫోటోలు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 18, ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్ల (ఈవీఎంలు)పై కేంద్ర ఎన్నికల కమిషన్ కీలక నిర్ణయం తీసుకుంది. ఈవీఎంలపై ఇప్పటి వరకూ పార్టీ గుర్తులు మాత్రమే ఉండేవి. ఇక, గుర్తులతో పాటు పోటీచేసే అభ్యర్థుల కలర్ ఫోటోలను కూడా ఉంచనున్నట్టు తెలిపింది. బిహార్ అసెంబ్లీ ఎన్నికల నుంచే ఈ కొత్త నిబంధనలు అమల్లోకి రానున్నాయి. ఈవీఎం బ్యాలెట్లపై కలర్ ఫోటోలను ముద్రించడం వల్ల ఓటర్లకు మరింత స్పష్టం వస్తుందని పేర్కొంది. ఈ కొత్త నిబంధనలు త్వరలోనే జరగనున్న బిహార్ శాసనసభ ఎన్నికల నుంచే అమల్లోకి వస్తాయని తెలిపింది. ఈసీ ప్రకారం.. ఓటర్లకు స్పష్టంగా కనిపించేలా ఈవీఎంలపై అభ్యర్థుల కలర్ ఫోటోను ఉంచనున్నారు. 'ఎన్నికల ప్రక్రియలను మరింత సులభతరం, పారదర్శకం కోసం, ఓటర్ల సౌలభ్యాన్ని మరింత పెంచడానికి గత 6 నెలల్లో తీసుకున్న 28 సంస్కరణల సరసన ఇది నిలుస్తుంది' అని ఈసీ తన ప్రకటనలో వెల్లడించింది. ఈవీఎంలపై పోటీచేసే అభ్యర్థుల సీరియల్ నెంబర్లు, పేర్లు ఒకే రకమైన ఫాంట్ టైప్లో, పెద్ద అక్షరాలలో ముద్రించనున్నారు. తద్వారా ఓటర్లు సులభంగా చదవగలిగేలా ఉంటుంది. అలాగే, ఈవీఎం బ్యాలెట్ 70 జీఎస్ఎం పేపర్పై ముద్రించనున్నారు. అసెంబ్లీ ఎన్నికల కోసం పింక్ కలర్ పేపర్, ఈ అప్గ్రేడ్ చేసిన బ్యాలెట్ పేపర్లు బీహార్ అసెంబ్లీ ఎన్నికలతో మొదలవుతుందని ఈసీ స్పష్టం చేసిందికాగా, ఈవీఎంలపై ప్రతిపక్షాలు ఆరోపణలు చేస్తున్న తరుణంలో ఈ నిర్ణయం తీసుకోవడం గమనార్హం. ఈవీఎంలను ట్యాంపరింగ్ చేస్తున్నారని, బ్యాలెట్ పద్ధతిలోనే ఎన్నికలు నిర్వహించాలని విపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి. దీనిపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఏకంగా మీడియా సమావేశం ఏర్పాటుచేసి.. పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. అంతేకాదు, బీజేపీకి ఈసీ అనుకూలంగా వ్యవహరిస్తోందని, పలు రాష్ట్రాల ఎన్నికల్లో అక్రమాలు జరిగాయనేది విపక్షాల వాదన. దీనిపై రాహుల్ గాంధీ బిహార్లో 'ఓటు చోరీ యాత్ర' చేపట్టిన విషయం తెలిసిందే. మరోవైపు, బిహార్ ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణపై దుమారం రేగుతోంది. ఈ అంశంపై సుప్రీంకోర్టులో విచారణ కొనసాగుతోంది. ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ చట్టవిరుద్ధమని నిర్ధారణ అయితే.. రద్దుచేస్తామని ఈసీని సర్వోన్నత న్యాయస్థానం హెచ్చరించింది. ఇదే సమయంలో ఓటర్ నమోదుకు ఆధార్ కార్డును కూడా 12వ పత్రంగా తీసుకోవాలని కూడా కోర్టు స్పష్టం చేసింది. వచ్చే నెల 7న ఈ అంశంపై చివర విచారణ జరిపి, కేసును ముగిస్తామని సుప్రీంకోర్టు వెల్లడించింది.

## గ్రేట్ నికోబార్ రచ్చ

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 18, భారతదేశం ఇండో?పసిఫిక్ ప్రాంతంలో తన స్థానాన్ని బలోపేతం చేసుకోవడానికి గ్రేట్ నికోబార్ దీవిలో రూ.72 వేల కోట్లతో భారీ ప్రాజెక్టును చేపట్టింది. ఈ ప్రణాళిక దేశ ఆర్థిక, రక్షణ అవసరాలను తీర్చడమే కాకుండా, చైనా విస్తరణకు చెక్ పెట్టే వ్యూహం అని కేంద్రం చెబుతోంది. అయితే, ప్రతిపక్షాలు, పర్యావరణవాదులు దీన్ని ఆదివాసీ సంస్కృతులకు, జీవవైవిధ్యానికి ముప్పుగా చూస్తున్నారు. కాంగ్రెస్ అగ్రనేత తాజాగా రాసిన ఆర్టికల్తో ఈ వివాదం మళ్లీ తెరపైకి వచ్చింది. 2021లో ప్రారంభమైన ఈ ప్రణాళిక, నిత్థి ఆయోగ్ 2022లో ఆమోదించింది. అండమాన్ ? నికోబార్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ (ఏఎన్ఐఐడీసీవో) ద్వారా అమలు చేస్తున్న దీని ప్రధాన భాగాలు ఇంటర్నేషనల్ కంటైనర్ ట్రాన్షిప్మెంట్ టెర్మినల్ (ఐసీటీటీ), అంతర్జాతీయ విమానాశ్రయం, 450 మెగావాట్ గ్యాస్ ? సోలార్ ఎనర్జీ ప్లాంట్, 16 వేల హెక్టార్లలో మెగా టౌన్షిప్. గలతీ బేలో జనాభా తక్కువగా ఉన్న ప్రదేశంలో ఐసీటీటీ నిర్మాణం, 2050 నాటికి 6.5 లక్షల మంది నివాసం ఉంటారని ప్రభుత్వం చెబుతోంది. ఇది హాంకాంగ్ మోడల్పై ఆధారపడి, కొలంబో, పోర్ట్ క్లాంగ్లతో సమాన దూరంలో ఉండటం వల్ల వాణిజ్యానికి అనుకూలం. 2027?28 నాటికి మొదటి దశ పూర్తి చేయాలని లక్ష్యం, 2025 జూలైలో ఎన్జీటీకి నివేదిక సమర్పించారు. గ్రేట్ నికోబార్ మలాక్కా స్ట్రెయిట్ ప్రవేశ ద్వారానికి సమీపంలో (సిక్స్ డిగ్రీ చానల్), ప్రపంచ వాణిజ్యంలో 30?40% రవాణా జరిగే ప్రాంతం. చైనా 80% చమురు దిగుమతులు ఇక్కడి ద్వారా జరుగుతాయి, బంగాళాఖాతం, హిందూ మహాసముద్రంలో ప్రభావం పెంచుకోవడానికి 'స్ట్రింగ్ ఆఫ్ పెరల్స్' వ్యూహంలో భాగంగా హమ్బంటోటా (శ్రీలంక), చిట్టాగాంగ్ (బంగ్లాదేశ్), క్యాక్యుయుక్?ఫ్యూ (మయన్మార్), కోకో ఐలాండ్స్లో మిలిటరీ స్థావరాలు నిర్మిస్తోంది. ఇండోనేషియాలో సుందా, లాంబోక్ స్ట్రెయిట్ల సమీపంలో చైనా నౌకాస్థావరాలు ఏర్పాటు చేస్తోంది. ఈ నేపథ్యంలో, గ్రేట్ నికోబార్లో డీప్ సీపోర్ట్, డ్యూయల్?యూజ్ విమానాశ్రయం (సివిల్?డిఫెన్స్) నిర్మించడం భారత్కు మలాక్కా సంధిపై పట్టు దొరుకుతుంది. విశాఖపట్నం ఏకైక తూర్పు నావల్ బేస్పై ఒత్తిడి తగ్గుతుంది, ఫిజీ, జపాన్తో కనెక్టివిటీ పెరుగుతుంది. 'నెక్లెస్ ఆఫ్ డైమండ్స్'గా అండమాన్?నికోబార్ను చూస్తూ, ఈ ప్రాజెక్టు భారత్ 'యాక్ట్ ఈస్ట్' పాలసీ, ఏజీఏఆర్ డాక్ట్రిన్కు బలం. ఇప్పటికే బాజ్ నావల్ ఎయిర్ స్టేషన్ ఉంది, ఇది చైనా ప్రభావానికి ప్రతివ్యూహంగా పనిచేస్తుంది. 900 చదరపు కి.మీ. విస్తీర్ణంలో రెండు జాతీయ పార్కులు (క్యాంప్బెల్ బే, గలతీ) ఉన్న దీవి, 800కి పైగా వృక్ష జాతులు, నికోబార్ మెగాపోడ్ పక్షి, లెదర్బ్యాక్ తాబేళ్లు, మొసళ్లు ఇక్కడ జీవిస్తాయి. ప్రాజెక్టు 15% అడవులను(8.5 లక్షల నుంచి 58 లక్షల వృక్షాలు) నరికితే, కోరల్ రీఫ్లు, మెరైన్ ఎకోసిస్టమ్ దెబ్బతింటాయి. డ్రిల్లింగ్, ప్లాస్టిక్ వ్యర్థాలు పర్యావరణాన్ని దెబ్బతీస్తాయి, పక్షులు, జంతువుల వలసలు ఆటంకపడతాయి. షాంపెన్ (పీవీజీటీ, 200?300 మంది), నికోబారీస్ తెగలు (1,761 మంది) జీవనోపాధి అడవులపై ఆధారపడి ఉంది. 2004 భూకంపం తర్వాత నికోబారీస్ గ్రామాలు కూలిపోయి, తిరిగి స్థిరపడాలని ఆశలు పెట్టుకున్నారు, కానీ ప్రాజెక్టు భూములు ఆ ప్రాంతాల్లోనే ఉన్నాయి. ఫారెస్ట్ రైట్స్ యాక్ట్ (ఎఫ్ఆర్ఏ) 2006, ల్యాండ్ అక్విజిషన్ యాక్ట్ 2013 ఉల్లంఘన అవుతున్నాయని ఆరోపణలు ఉన్నాయి. సోషల్ ఇంపాక్ట్ అసెస్మెంట్ (ఎస్ఐఏ)లో తెగలు పాల్గొనలేదు. ట్రైబల్ కౌన్సిల్ రద్దు చేసింది. సీస్మిక్ జోన్లో ఉండటం వల్ల భవిష్యత్ విపత్తులకు దీని రూపం మారవచ్చు. ఈ ప్రాజెక్టు భారత్కు వాణిజ్య హబ్గా, రక్షణ బలంగా మారవచ్చు, సింగపూర్, కొలంబో పోర్టులపై ఆధారపడటాన్ని తగ్గిస్తుంది. చైనా 'స్ట్రింగ్ ఆఫ్ పెరల్స్'కు ప్రతిస్పందనగా ఇది ఇండో?పసిఫిక్లో క్వాడ్ (భారత్, అమెరికా, జపాన్, ఆస్ట్రేలియా) లక్ష్యాలకు సహాయపడుతుంది. అయితే, పీవీటీజీల జీవన విధానం, ఏకైక జీవవైవిధ్యం కాపాడాలి. ప్రభుత్వం ట్రైబల్ ఇన్పుట్ తీసుకుంటే, గ్రీన్ టెక్నాలజీ (సోలార్, ఎకో?ఫ్రెండ్లీ పోర్ట్) అమలు చేస్తే సమతుల్యత సాధ్యం.

## కవితతో భేటీ నేరమేనా



హైదరాబాద్ సెప్టెంబర్ 18, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవిత వ్యవహారం బీఆర్ఎస్ నేతల్లో ఆందోళన కలిగిస్తోందన్న చర్చ జరుగుతోంది. తండ్రి కేసీఆర్కు రాసిన లేఖ లీక్..తర్వాత పరిణామాలతో కవితను పార్టీ నుంచి సస్పెండ్ చేశారు. దీంతో ఇక సొంతంగా రాజకీయం చేయాలని కవిత భావిస్తున్నట్లు తెలుస్తోంది. అందుకు అనుగుణంగానే ఆమె జాగృతి పేరుతో యాక్టివిటీని స్పీడప్ చేసేందుకు ప్లాన్చేసుకుంటున్నారు. త్వరలోనే తెలంగాణ జాగృతిని రాజకీయ పార్టీగా మార్చి..వచ్చే ఎన్నికల నాటికి గ్రౌండ్లోకి దిగాలని కవిత భావిస్తున్నట్లు ఆమె సన్నిహితులు చెబుతున్నారు. ఈ క్రమంలోనే బీఆర్ఎస్తో పాటు ఇతర పార్టీల నేతలను, తెలంగాణ ఉద్యమంలో పని చేసిన పరువురు ప్రముఖులను జాగృతిలోకి ఆహ్వానిస్తున్నారట కవిత. అయితే కవిత ఆహ్వానానికి పెద్దగా స్పందన రావడం లేదని తెలుస్తోంది. కవితను ఎవరు ఏ పనిమీద కలిసినా వాళ్లు తెలంగాణ జాగృతిలో చేరిపోయేందుకే కవితను కలిశారన్న ప్రచారం జోరుగా సాగుతోంది. ఏదైనా కార్యక్రమానికి ఇన్వైట్ చేయడానికైనా..లేదా ఏదో అంశం మీద చర్చించడానికి అయినా సరే కవితను కలిస్తే చాలు.. వాళ్లు జాగృతిలో చేరిపోతున్నారనో..లేదంటే త్వరలోనే చేరబోతున్నారనో టాక్ బయలుదెరుతోంది. తాజాగా జూబ్లీహిల్స్ మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నాయకుడు పి.విష్ణువర్ధన్ రెడ్డి విషయమే ఇందుకు నిదర్శనంగా చెబుతున్నారు. జూబ్లీహిల్స్ పెద్దమ్మ తల్లి ఆలయంలో దేవీ శరన్నవరాత్రుల సందర్భంగా కవితను ఆహ్వానించేందుకు విష్ణువర్ధన్ రెడ్డి ఆమె నివాసానికి వెళ్లి కలిశారు. శరన్నవరాత్రుల కార్యక్రమంలో పాల్గొనాలని ఆహ్వానించారు. అయితే విష్ణువర్ధన్ రెడ్డి కవిత నివాసానికి అలా వెళ్లాడో లేదో..ఇలా మీడియాలో సోషల్ మీడియాలో విష్ణువర్ధన్ రెడ్డి తెలంగాణ జాగృతిలో చేరిపోతున్నారని, త్వరలో జరిగే జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో ఆయన జాగృతి తరపున పోటీ చేయబోతున్నట్లు ప్రచారం మొదలైంది. ఇది బీఆర్ఎస్ పార్టీకి పెద్ద షాక్ అంటూ ఓ సెక్షన్ వార్తను స్ప్రెడ్ చేసేసింది. తాను కవిత నివాసం నుంచి బయటకు రాగానే ఈ విషయం తెలుసుకున్న విష్ణువర్ధన్ రెడ్డి నిజంగానే షాక్ తిన్నారట. అక్కడి నుంచి నేరుగా తెలంగాణ భవన్కు చేరుకున్న విష్ణువర్ధన్ రెడ్డి..తాను బీఆర్ఎస్ను వదిలే ప్రసక్తే లేదని, కేటీఆర్ వెంటే తన ప్రయాణం అని వివరణ ఇచ్చుకోవాల్సి వచ్చింది. విష్ణువర్ధన్ రెడ్డికే కాదు.. బీఆర్ఎస్ నాయకులు, ఇతర ముఖ్యుల విషయంలోనూ ఇలానే జరిగిందని పార్టీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ఎవరు ఏ పనిమీద కవితను కలవడానికి వెళ్లినా..వెంటనే వాళ్లు తెలంగాణ జాగృతిలో చేరిపోతున్నారనే ప్రచారం జరగడం నేతలకు కోపం తెప్పిస్తోందట. ఈ ప్రచారం చేస్తున్నదెవరు.? కవిత టీమే లీకులిచ్చి మరీ వార్తలు వచ్చేలా చేస్తోందా.?లేదా ఇంకెవరైనా బీఆర్ ఎస్ పార్టీలో కన్ఫ్యూజన్ క్రియేట్ చేయడానికి ఇలా ప్లాన్ చేస్తున్నారా అని ఆరా తీస్తున్నారట లీడర్లు. కవితను అలా కలిశారో లేదో ఇలా.. మీడియాకు, సోషల్ మీడియాలో న్యూస్ రావడం చూసి షాక్ అవుతున్నారట. దీంతో ఇప్పుడు కవిత ఇంటికి కాదు..ఆ దరిదాపుల్లోకి వెళ్లడానికే జంకుతున్నారట బీఆర్ఎస్ నేతలు. కవిత అంశం ఎక్కడైనా చర్చకు వచ్చినా సైలెంట్గా ఉండిపోతున్నారే తప్ప ఎందుకొచ్చిన గొడవని ఎవ్వరు పెద్దగా స్పందించడం లేదట.

### ఎల్ఐసీ ఆఫీసులో అగ్నిప్రమాదం

మేడ్చల్,మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం ఉదయం అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. మేడ్చల్ పట్టణంలోని పోలీస్ స్టేషన్ పక్కన ఉన్న ఎల్ఐసీ కార్యాలయంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల ఒక్కసారిగా భవనం మొత్తం మంటలు, పొగలు కమ్ముకున్నాయి. స్థానికులు భయాందోళనకు గురయ్యారు. అగ్నిమాపక సిబ్బంది మంటలను కంట్రోల్ చేశారు.

## అంబేద్కర్... కరెప్షన్ కింగ్

హైదరాబాద్, సెప్టెంబర్ 18,వీడు మామూలోడు కాదు, మాయలోడు. పేరు అంబేద్కర్, వృత్తి ప్రభుత్వ కొలువు, సైడ్ ప్రొఫెషన్ మాత్రం లంచం మింగడం.. విద్యుత్‌శాఖ ౦ఆఇ అంబేద్కర్ అవినీతి లీలలు అన్నీ ఇన్నీ కావు.. ఎన్నో.. ఎన్నెన్నో.. నిన్న 11 ప్రాంతాల్లో సోదాలు చేసి అంబేద్కర్‌ను అరెస్టు చేసింది ఏసీబీ. అతడే ఇవాళ న్యూస్‌పేపర్లలో హెడ్‌లైన్ వార్తయ్యాడు. విద్యుత్ శాఖలో అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్‌గా పనిచేస్తున్న ఈ అవినీతి చక్రవర్తి అక్రమాస్తులు 200 కోట్లకు పైమాటే. శేర్లింగంపల్లిలో ఒక ఫ్లాట్, గచ్చిబౌలిలో ఐదు ఫ్లోర్ల బిల్డింగ్, 10 ఎకరాల్లో కెమికల్ కంపెనీ, 6 రెసిడెన్షియల్ ఓపెన్ ప్లాట్లు.. అంబేద్కర్ అక్రమాస్తుల చిట్టా చాలా పెద్దదే ఉంది. రిమాండ్ రిపోర్టులో అంబేద్కర్ అంతులేని అవినీతి చరిత్రను బైటపెట్టింది ఏసీబీ. గతంలో జిహెచ్‌ఎంసీలో ఏఈగా చేశారు. డిస్కమ్‌లో, పటాన్‌చెరు, కెపిహెచ్‌బీ, గచ్చిబౌలిలో కూడా పనిచేశారు. ఎక్కడ చార్జ్ తీసుకున్న ప్రతీసారీ రీచార్జ్ అయ్యేవాడు. డ్యూటీ ఎక్కితే చాలు పైసావసూలే. మిస్టర్ అంబేద్కర్? కింగ్ ఆఫ్ కరప్షన్ ఎలా అయ్యాడో క్లియర్‌గా చెబుతోంది అతడి రిమాండ్ రిపోర్ట్.

బినామీ సతీష్ ఇంట్లో రూ. 2.58 కోట్లు సీజ్ చేశారు. ఒకేసారి ఇంత మొత్తంలో డబ్బు దొరకటం ఏసీబీ చరిత్రలోనే ఫస్ట్‌టైమ్.

ప్రభుత్వ అధికారిగా ఉంటూనే కెమికల్ ఫ్యాక్టరీ పెట్టే స్థాయికి ఎదిగారంటే అంబేద్కర్ చేతివాటం ఎంతో అర్థం చేసుకోవచ్చు.

సూర్యాపేటలో అంతార్ కెమికల్స్ పేరుతో రెండేళ్ల కిందట ప్రారంభించిన కంపెనీలో ఈ పెద్దమనిషి డైరెక్టర్‌గా ఉన్నారు. తాను పక్కనే ఉండి బినామీలతోనే పనులు కానిస్తూ, అక్రమంగా సంపాదించిన పైసల్ని పదింతలు చేసుకునేవాడు. బినామీలకు కాంట్రాక్టు పనులు ఇప్పించినట్టు కూడా అభియోగాలున్నాయి.

ఐటీ కారిడార్‌లో హైరైజ్ బిల్డింగులు ఎక్కువ. వాటికి విద్యుత్ కనెక్షన్లు కావాలంటే సారువారి చేయి తడపందే పనయ్యేది కాదు.

కనెక్షన్ ఇచ్చేందుకు లోడ్ సరిపోదని సాకు చెబుతూ వారి వద్ద నుండి కోట్లలో లంచం తీసుకున్నట్టు రిమాండ్ రిపోర్ట్‌లో తేల్చారు. వట్టినాగులపల్లిలో వివాదాస్పద వెంచర్‌కు విద్యుత్ కనెక్షన్ ఇవ్వొద్దని హైకోర్టు ఆదేశించినా ఖాతరు చేయలేదని ఫిర్యాదులున్నాయి. ప్రభుత్వ అధికారిగా ఉంటూ ప్రైవేట్ కంపెనీలు పెట్టడం, ఊరూరా బినామీల్ని ఏర్పాటు చేసుకుని, వాళ్ల ద్వారా కథ నడిపించడం.. ఇలా రెచ్చిపోయిన అంబేద్కర్ సారు.. అసలు కంటే కొసరుకే ప్రయారిటీలిచ్చి, వందలకోట్లకు పడగలెత్తాడు. ఆ కథ కాస్తా అడ్డం తిరిగి, ఏసీబీకి చిక్కి ఇప్పుడు ఊచలు లెక్క బెడుతున్నాడు. ఏసీబీ కోర్టులో అంబేద్కర్ ను ప్రవేశపెట్టగా.. కోర్టు 14 రోజుల రిమాండ్ విధించింది. కాగా.. దర్యాప్తులో ముున్ముందు మరిన్ని అక్రమాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉందని అధికారులు పేర్కొంటున్నారు

## కోమటిరెడ్డి ఆగని దూకుడు

నల్గొండ, సెప్టెంబర్ 18, మునుగోడు కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి దూకుడు ఆగేటట్లు కనిపించడం లేదు. ఆయన ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నప్పటికీ పార్టీ నాయకత్వం పట్టించుకోవడం లేదు. చూసీ చూడనట్లు, వినీ విననట్లు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి వ్యాఖ్యలను కాంగ్రెస్ నాయకత్వం వ్యవహరిస్తుండటంతో ఆయన మరింతగా పార్టీకి తలనొప్పిగా తయారయ్యారన్నది పార్టీ నేతల నుంచి వినిపిస్తున్న మాట. మంత్రివర్గంలో స్థానం దక్కే అవకాశం లేదని తెలిసినప్పటి నుంచి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పార్టీని డ్యామేజీ చేస్తూ పలు రకమైన వ్యాఖ్యలు చేశారు. అయినా సరే పార్టీ క్రమశిక్షణ సంఘం కానీ, పీసీసీ కాని ఏమీ వినపడనట్లు మాత్రమే వ్యవహరిస్తుంది. చిన్నా చితకా నేతలతో పాటు కొందరి ముఖ్యమైన నేతలకు నోటీసులు ఇచ్చే క్రమశిక్షణ సంఘం తమకు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి వ్యాఖ్యలపై ఎవరూ ఫిర్యాదు చేయలేదని చెప్పడం విడ్డూరంగా అనిపిస్తుంది. పత్రికల్లో పతాక శీర్షికల్లోనూ, సోషల్ మీడియాలోనూ అవి కనిపిస్తున్నప్పటికీ తమకు తెలియదని క్రమశిక్షణ సంఘం బుకాయిస్తుందని పార్టీ నేతలే చెబుతున్నారు. ఇక మరొకవైపు పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ కూడా తమకు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి వ్యాఖ్యలపై ఎవరూ ఫిర్యాదు చేయలేదని, క్రమశిక్షణ సంఘం దృష్టికి వస్తే దానిని పరిశీలించవచ్చని అభిప్రాయపడ్డారు. దీంతో ఎవరికి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పార్టీపైన, ప్రభుత్వంపైన, ముఖ్యమంత్రి పైన వ్యతిరేకంగా చేసే వ్యాఖ్యలను మాత్రం పట్టించుకోవడం లేదన్న అభిప్రాయం అందరిలో వ్యక్తమవుతుంది. తాజాగా కోమటిరెడ్డి మరోసారి ప్రభుత్వానికి వ్యతిరేకంగా వ్యాఖ్యానించారు. మునుగోడు నియోజకవర్గంలో ప్రజాపాలన కార్యక్రమంలో ఆయన మాట్లడుతూ నిరుద్యోగ యువత ఖాళీలు భర్తీ చేయాలని డిమాండ్ చేయడం సహేతుకమైనదేనని అన్నారు. ఎన్నికలకు ముందు కాంగ్రెస్ మ్యానిఫెస్టో లో చెప్పిన దానిని అనుసరించి ఉద్యోగాలను భర్తీ చేయాలన్నారు. అంతేకాదు..గ్రూప్ 1 అవకతవకలపై ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళతానిని కూడా అన్నారు. దీంతో టీజీపీఎస్సీ అవకతవకలు జరగలేదని చెబుతుంటే, ప్రభుత్వంలోని పెద్దలు కూడా పరీక్షలు సజావుగాజరిగాయని చెబుతున్న నేపథ్యంలో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి వ్యాఖ్యలు మరోసారి కాక పుట్టిస్తున్నాయి. కానీ కాంగ్రెస్ హైకమాండ్ మాత్రం కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిపై చర్యలు తీసుకునేందుకు సిద్ధంగా ఈసారి కూడా ఉండకపోవచ్చు.



# 21నుంచి బతుకమ్మ సంబరాలు



హైదరాబాద్ సెప్టెంబర్ 18, బతుకమ్మ సంబురాలను అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు తెలంగాణ ప్రభుత్వం సిద్ధమైంది. రాష్ట్ర పర్యాటక శాఖ ఆధ్వర్యంలో ఈనెల 21 నుంచి 30వ తేదీ వరకు బతుకమ్మ వేడుకలను జరపనుంది. ఈ మేరకు కార్యక్రమాలకు సంబంధించిన షెడ్యూల్‌ను విడుదల చేసింది. ఈనెల 21వ తేదీన వరంగల్ జిల్లా వేయి స్తంభాల గుడిలో వేడుకలను ప్రారంభించి.. 30న హైదరాబాద్‌లోని ట్యాంక్ బండ్ వద్ద ముగింపు వేడుకలు జరపనున్నారు.పర్యాటక శాఖ ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించే బతుకమ్మ వేడుకలను విజయవంతం చేయాలని పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు పేర్కొన్నారు. సంస్కృతి, ప్రకృతి, పర్యాటకంతో మమేకమయ్యేలా వైభవంగా బతుకమ్మ సంబరాలు జరుపుకునేలా ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు. సంబురాల్లో భాగంగా సాంస్కృతిక కళాసారథుల సేవలను వినియోగించుకోవాలని కలెక్టర్లకు మంత్రి సూచించారు. హైదరాబాద్‌లో ఎంపిక చేసిన జంక్షన్లు, టూరిజం హోటళ్లు, రైల్వే, బస్ స్టేషన్లు, ఎయిర్ పోర్టులు, యూనివర్శిటీల్లో బతుకమ్మ ప్రతిమలు నెలకొల్పాలని అధికారులకు మంత్రి సూచించారు.

సంబురాల షెడ్యూల్ ఇలా..

ఈనెల 21న సాయంత్రం వేయి స్తంభాల గుడిలో బతుకమ్మ వేడుకలు

## 28న అక్కడ గిన్నిస్ రికార్డ్ స్థాయిలో వేడుకలు

ప్రారంభం. అదేరోజు ఉదయం హైదరాబాద్ శివారులో మొక్కలు నాటే కార్యక్రమం.

22న హైదరాబాద్ శిల్పారామం. మహబూబ్ నగర్ పిల్లలమర్రి వద్ద బతుకమ్మ వేడుకలు.

23న నాగార్జున సాగర్ బుద్ధవనం వద్ద.

24న జయశంకర్ జిల్లా కాళేశ్వర ముక్తేశ్వర ఆలయం ఆవరణంలో, కరీంనగర్ ఐటీ సెంటర్లో.

25న భద్రాచలం ఆలయం వద్ద, జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్‌లో బతుమకమ్మ వేడుకలు నిర్వహించనున్నారు.

25 నుంచి 29వ తేదీ వరకు హైదరాబాద్ స్టేట్ ఆర్ట్ గ్యాలరీలో బతుకమ్మ ఆర్ట్ క్యాంప్ ఉంటుంది.

26న నిజామాబాద్ అలీసాగర్ రిజర్వాయర్, అదిలాబాద్, మెదక్ జిల్లాల్లో సంబురాలు జరుగుతాయి. అదేరోజు హైదరాబాద్ నెక్లెస్ రోడ్డులో ఉదయం సైకిల్ ర్యాలీ ఉంటుంది.

27వ తేదీ ఉదయం హైదరాబాద్ ట్యాంక్ బండ్ వద్ద మహిళల బైక్ ర్యాలీ. సాయంత్రం ఐటీ కారిడార్‌లో బతుకమ్మ కార్నివాల్.

28వ తేదీన ఎల్బీ స్టేడియంలో 10వేలకుపైగా మహిళలతో గిన్నిస్ రికార్డ్ సాధించేలా బతుకమ్మ వేడుకలు నిర్వహణ. 50 అడుగుల ఎత్తున బతుకమ్మను అలంకరించనున్నారు.

29న పీపుల్స్ ప్లాజాలో బతుకమ్మ పోటీలు. డ్వాక్రా సంఘాల ఆధ్వర్యంలో సరస్ ఫెయిర్. అదేవిధంగా హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల్లో ఆర్‌డబ్ల్యూఏ , హైదరాబాద్ సాఫ్ట్‌వేర్ ఎంటర్ ప్రైజస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు, పోటీలు.

30న ట్యాంక్‌బండ్ వద్ద గ్రాండ్ ఫ్లోరల్ పరేడ్. వింటేజ్ కారు ర్యాలీ, బతుకమ్మ లైటింగ్ ఫ్లోట్స్, ఇకెబానా, జపనీయుల ప్రదర్శన నిర్వహిస్తారు. రాత్రికి సెక్రటేరియట్‌పై 3డీ మ్యాప్ లేజర్ షోతో సంబురాలు ముగుస్తాయి

చూడడానికి రెండు కళ్లు చాలవు

ఈ సంవత్సరం హైదరాబాద్‌లో ఎల్బీస్టేడియంలో ఈ నెల 28న 50 అడుగుల బతుకమ్మను ఆవిష్కరించనున్నారు. ప్రపంచంలోనే ఇది అతి ఎత్తైన బతుకమ్మగా రూపొందించనున్నారు. ఈ అద్భుతమైన రంగుల రంగుల పుష్పాలతో నిర్మితమై, కళ, ప్రకృతి అనుసంధానాన్ని ప్రదర్శిస్తుంది. ఈ రచన నిర్మాణంలో సాంప్రదాయ రీతులతో సమన్వయం చేసి, అద్భుతమైన దృశ్యాన్ని సృష్టించారు. ఈ 50 అడుగుల బతుకమ్మ కళాత్మక ల్యాండ్‌మార్క్‌గా, సాంస్కృతిక చిహ్నంగా నిలుస్తుంది. దీని డిజైన్ స్థానిక వృక్షజాతులు, బతుకమ్మ సంప్రదాయాల నుండి స్ఫూర్తి పొందింది. ఇది ఈ ఉత్సవానికి ఒక ప్రత్యేక ఆకర్షణను జోడిస్తుంది. ఎల్బీ స్టేడియంలో జరిగే కార్యక్రమాలు. ఈ భారీ బతుకమ్మ ఆవిష్కరణ హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో జరుగనుంది. ఈ కార్యక్రమంలో స్థానిక కళాకారుల సంగీత, నృత్య ప్రదర్శనలు, పూల రచనలపై వర్క్‌షాప్‌లు, బతుకమ్మ చరిత్రను తెలిపే ప్రదర్శనలు ఉంటాయి. మహిళలు అంతా పెద్ద ఎత్తున ఒకచోట చేరి, ఆనందం, సామూహిక భాగస్వామ్యం, సాంస్కృతిక గౌరవాన్ని పెంపొందిస్తుంది.బతుకమ్మ పండుగ విజయవంతం కావడంలో మహిళలు, స్వచ్ఛంద సేవకుల పాత్ర కీలకం. వారు తమ సమయం, నైపుణ్యాలతో కార్యక్రమాలను నిర్వహిస్తూ, ఉత్సవానికి ఒక ఉత్సాహభరిత వాతావరణాన్ని సృష్టిస్తారు. ఈ పండుగ సమాజంలో ఐక్యతను, సామూహిక ఆనందాన్ని తీసుకొస్తుంది. ప్రజలు ఈ సందర్భంలో ఒకచోట చేరి, తమ సంస్కృతిని, వారసత్వాన్ని జరుపుకుంటారు. బతుకమ్మ పండుగ ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందింది. ఇది తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రపంచానికి చాటిచెప్పింది. ఈ ఉత్సవం వివిధ సంస్కృతులను కలుపుతూ, ప్రకృతి మరియు సమాజం యొక్క సౌందర్యాన్ని జరుపుకుంటుంది.

# తీన్మార్ పార్టీకి స్పేస్ ఉందా

హైదరాబాద్, సెప్టెంబర్ 18, ఇప్పట్లో తెలంగాణ రాష్ట్రంలో జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక, స్థానిక సంస్థల ఎన్నికల మినహా చెప్పుకునే స్థాయిలో ఎలక్షన్స్ లేవు. ఇలాంటి పరిస్థితుల్లో తెలంగాణ రాష్ట్రంలో కొత్త రాజకీయ పార్టీల ఏర్పాటు అనేది దాదాపు కష్టమనే చెప్పాలి. కానీ తెలంగాణలో ఇప్పుడు ఎన్నికలకు ముందు ఉన్నట్టుగా వాతావరణం ఉంది. పైగా నాయకులు పోటా పోటీగా రాజకీయ పార్టీలను ఏర్పాటు చేస్తున్నారు. ఇటీవల భారత రాష్ట్ర సమితి నుంచి సస్పెండ్ అయిన కల్వకుంట్ల కవిత కొత్త రాజకీయ క్షేత్రాన్ని ఏర్పాటు చేస్తారని వార్తలు వచ్చాయి. అయితే ఇంతవరకు ఆ పార్టీ విషయంలో క్లారిటీ రాలేదు. మరోవైపు కాంగ్రెస్ పార్టీ నుంచి సస్పెండ్ అయిన తీన్మార్ మల్లన్న కొత్త రాజకీయ క్షేత్రాన్ని ఏర్పాటు చేస్తానని కొంతకాలంగా అంటున్నారు. చివరికి ఆ మాట నిలబెట్టుకున్నారు.కాంగ్రెస్ పార్టీ నుంచి ఎమ్మెల్సీగా గెలిచిన ఆయన కొంతకాలంగా పార్టీ వ్యవహార శైలి పట్ల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా కుల గణన విషయంలో అధికార పార్టీని ఆయన తీవ్రంగా తప్పుపట్టారు. ఓ సామాజిక వర్గాన్ని తీవ్రంగా విమర్శించారు. ఆయన వ్యవహార శైలి పట్ల ఆగ్రహం గా ఉన్న కాంగ్రెస్ పార్టీ అధిష్టానం సస్పెండ్ చేసింది. పార్టీ నుంచి బయటికి వచ్చిన తర్వాత తీన్మార్ మల్లన్న అనేక రకాలుగా తన రాజకీయ క్షేత్రాన్ని ఏర్పాటు చేసుకోవడానికి ప్రయత్నాలు చేశారు. చివరికి రాజకీయ పార్టీని ప్రకటించారు. దానికి తెలంగాణ రాజ్యాధికార పార్టీగా పేరు పెట్టారు. బహుజనులకు రాజ్యాధికారమే లక్ష్యంగా తన పార్టీ ఉంటుందని తీన్మార్ మల్లన్న ప్రకటించారు. భారీగా వచ్చిన కార్యకర్తలను ఉద్దేశించి తాజ్ బంజారా హోటల్లో తన పార్టీ పేరును ప్రకటించారు తీన్మార్ మల్లన్న.తీన్మార్ మల్లన్న రాజకీయ పార్టీ పెట్టడం ఆశ్చర్యం కాకపోయినప్పటికీ.. ఆయన ఎంతవరకు ఈ పార్టీని నడపగలుగుతారు.. ఎంతవరకు నిలబడగలుగుతారు అనేది ఇక్కడ ప్రధాన ప్రశ్న. ఎందుకంటే తీన్మార్ మల్లన్న రాజకీయ ప్రయాణం స్థిరంగా లేదు. మొదట్లో ఆయన బిజెపిలో చేరారు. ఆ తర్వాత కొద్ది రోజులకే బయటికి వచ్చారు. అనంతరం కాంగ్రెస్ పార్టీలో చేరారు. అందులో కూడా ఇమడ లేకపోయారు. బిజెపిలో చేరే ముందు ఆయన మీద కేసులు ఉండేవి. బిజెపిలో చేరిన తర్వాత బయటికి రాగలిగారు. అలాగని బిజెపిలో కూడా ఆయన స్థిరంగా ఉండలేకపోయారు. కొంతకాలానికే మళ్లీ కాంగ్రెస్లోకి వెళ్లిపోయారు. ఎమ్మెల్సీగా గెలిచిన తర్వాత ఆయన తన నిరసన స్వరాన్ని వినిపించడం మొదలుపెట్టారు. ఇలా రెండు ప్రధాన పార్టీల నుంచి త్వరగానే బయటికి వచ్చిన ఆయన కొత్త రాజకీయ పార్టీని ఏర్పాటు చేయడం ఒక రకంగా సంచలనమే అయినప్పటికీ.. దానిని ఎంతవరకు నిలుపుకుంటారనేది ఇప్పుడు ప్రధాన ప్రశ్న.

# త్రిముఖ పోరులో గెలుపు ఎవరిది

హైదరాబాద్, సెప్టెంబర్ 18, జూబ్లీహిల్స్ లో తీన్మార్ వార్ లోడింగ్ అవుతోంది. బైపోల్ చుట్టూ క్రమంగా మ్యాటర్ వేడెక్కుతోంది. డిసెంబర్ లోగా ఎన్నిక జరగాల్సి ఉండడంతో కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ అలర్ట్ అవుతున్నాయి. క్యాడర్ ను రెడీ చేస్తున్నాయి. రివ్యూలతో స్పీడ్ పెంచేస్తున్నాయ్. మాగంటి మరణంతో వస్తున్న ఈ బైపోల్ పొలిటికల్ గా ఉత్కంఠ పెంచుతోంది. గతంలో మునుగోడు బైపోల్ కు ఏమాత్రం తగ్గకుండా పాలిటిక్స్‌లోడ్ అవుతున్నాయి. కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీకి ప్రతిష్టాత్మకం. జూబ్లీహిల్స్ బైపోల్ కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ 3 పార్టీలతు చాలా ప్రతిష్మాత్మకంగా మారిపోయింది. ప్రజల్లో పట్టు పెరిగిందని నిరూపించుకోవడం కాంగ్రెస్ కు ముఖ్యం. మొన్న కంటోన్మెంట్ పోయింది.. ఇప్పుడు జూబ్లీహిల్స్ కూడా పోతే పార్టీ పరిస్థితి పూర్తిగా దిగజారిపోతుందన్న భయం బీఆర్ఎస్ ది. ఇక్కడ గెలవకపోతే పార్లమెంట్ ఎన్నికల్లో వచ్చిన వైబ్రేషన్ కంటిన్యూ చేయడం కష్టమని బీజేపీ అనుకుంటోంది. పైగా వచ్చేది గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ ఎలక్షన్స్. గ్రేటర్ పరిధిలో బీజేపీ క్రమంగా పుంజుకుంటోంది. ఇక్కడ గెలుపు ఆ పార్టీకే కాదు.. మిగితా పార్టీలకూ చాలా కీలకం. అందుకే జూబ్లీహిల్స్ లో పొలిటికల్ గేమ్ షురూ కాబోతోంది. దసరా తర్వాత రిలీజ్. జూబ్లీహిల్స్ బస్తీలన్నీ మార్మోగిపోవాల్సిందంతే. ముఖ్యమైన లీడర్లంతా జూబ్లీహిల్స్ లోనే మకాం వేసేలా స్కెచ్చులు రెడీ అవుతున్నాయ్. సో ఎప్పుడూ లేనంత పొలిటికల్ హీట్ ఖాయమైపోయింది. మరి జూబ్లీహిల్స్ జనం పల్స్ ఎటువైపు? జూబ్లీహిల్స్ బైపోల్ గెలుపు కోసం ఏ పార్టీ వ్యూహం ఎలా ఉంది? ఏ పార్టీకి గెలుపు అవకాశాలు ఎక్కువున్నాయ్? ఇప్పుడు వన్ బై వన్ డీ కోడ్ చేద్దాం. అసలు బలమైన అభ్యర్థుల వేట ముగిసిందా? బస్తీమే సవాల్ అంటారా? ముఖ్యమైన లీడర్లంతా జూబ్లీహిల్స్ ప్రచారంలో దిగాల్సిందేనా? అంటే అవునన్న సమాధానమే వస్తోంది. కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ పొలిటికల్ స్కెచ్ లు ఎలా ఉన్నాయ్? గతంలో కంటోన్మెంట్ బైపోల్ లో బీఆర్ఎస్ సిట్టింగ్ సీటు గెలిచి సత్తా చాటింది. అక్కడ శ్రీగణేష్ ఎమ్మెల్యేగా గెలిచారు. ఇప్పుడు కూడా సేమ్ సిచ్యువేషన్. జూబ్లీహిల్స్ బీఆర్ఎస్ గెలిచిన స్థానం. మాగంటి గోపీనాథ్ మరణంతో బైపోల్ వస్తోంది. మరి అక్కడ కూడా పాగా వేసేలా కథ మార్చాలనుకుంటోంది. నిజానికి బైపోల్స్ లో సాధారణంగా అధికారంలో ఉన్న పార్టీకి సహజంగానే ఎడ్జ్ ఉంటుంది. ఆ అనుకూలతను పార్టీ విజయం దిశగా మలచుకోవాలనుకుంటోంది. డివిజన్ల ఇన్‌ఛార్జిల మీటింగ్‌లో దిశానిర్దేశం. జూబ్లీహిల్స్ బైపోల్ కోసం ముగ్గురు మంత్రులు, అన్ని కార్పొరేషన్ల ఛైర్మన్లను కాంగ్రెస్ రంగంలోకి దింపింది. తుమ్మల, పొన్నం, వివేక్ ముగ్గురు మంత్రులకు ప్రచార వ్యూహాలు, నియోజకవర్గంలో గెలుపు బాధ్యతలు అప్పగించారు. ఇప్పటికే జూబ్లీహిల్స్ బైపోల్ కోసం సీఎం రేవంత్ రెడ్డి, టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్‌లు రివ్యూ చేశారు. కీలక ఆదేశాలు జారీ చేశారు. సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా నియోజకవర్గ పరిధిలోని డివిజన్ల ఇన్‌ఛార్జిలతో సమావేశం నిర్వహించారు. కాంగ్రెస్ అభ్యర్థి ఎవరనే విషయం పార్టీ అధిష్టానం చూసుకుంటుందని, అయితే పార్టీ గెలుపుకోసం పనిచేయాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. పోలింగ్ బూత్ ల వారీగా ప్రచార ప్రణాళికలను రెడీ చేసుకోవాలన్నారు. నియోజకవర్గంలో సమస్యలను ప్రభుత్వం పరిష్కరిస్తుందన్న భరోసా కల్పించాలన్నారు. సో కాంగ్రెస్ నుంచి ముగ్గురు నలుగురి పేర్లు వినిపిస్తున్నా నవీన్ యాదవ్ వైపే మొగ్గు చూపుతున్నట్లుగా తెలిసింది. ప్రజల్లో సానుకూలత నిరూపించుకునే టైం. తెలంగాణ అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ తమ పాలనపై ప్రజల్లో సానుకూలత ఉందని నిరూపించుకోవడానికి జూబ్లీహిల్స్ బైపోల్ గెలుపు చాలా కీలకం. తాము ఈ 20 నెలల్లో చేసిన కార్యక్రమాలు ప్రభుత్వ పనితీరుకు నిదర్శనం అన్న సంకేతాలు రుజువు చేసుకోవాలంటే ఇక్కడ విక్టరీ ఇంపార్టెంట్ గా మారింది. దీంతో రాబోయే జీహెచ్‌ఎంసీ ఎన్నికలపై పాజిటివ్ వైబ్ క్రియేట్ చేయవచ్చుని భావిస్తోంది హస్తం పార్టీ. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో గ్రేటర్ పరిధిలో కాంగ్రెస్ ఖాతా తెరవలేకపోయింది. దీంతో బైపోల్స్ లో పట్టు సాధించి గ్రేటర్ పోల్స్ లో సత్తా చాటాలనుకుంటోంది. ప్రతి డివిజన్‌కు రాష్ట్ర ప్రభుత్వ కార్పొరేషన్ల ఛైర్మన్‌లను నియమించారు. పైగా ముగ్గురు మంత్రులు పొన్నం, తుమ్మల, వివేక్‌లతో సమన్వయం చేసుకోవడం, రెగ్యులర్ గా క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తూ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని సీఎం సూచించారు. ఇన్‌ఛార్జుల నుంచి వివరాలు అడిగిన సీఎం. ఇప్పటికే క్షేత్రస్థాయిలో పర్యటించిన ఇన్‌ఛార్జులను సీఎం రేవంత్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రచారంలో ఏమైనా లోపాలుంటే మార్పులు చేసేందుకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనుల గురించి ఇంటింటికి వెళ్లి ప్రచారం చేయాలని రేవంత్‌రెడ్డి ఆదేశించారు. ఇప్పటికే జూబ్లీహిల్స్ నియోజకవర్గ పరిధిలోని పేదల్లో చాలా మందికి వైట్ రేషన్ కార్డులు కూడా ఇచ్చేశారు. పెండింగ్ రేషన్ కార్డుల్ని కూడా త్వరలో క్లియర్ చేసేలా చూసుకుంటున్నారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి. అటు బీఆర్ఎస్ కు జూబ్లీహిల్స్ ఉపఎన్నిక గెలుపు ఇంపార్టెంట్ గా మారింది. నిజానికి సిట్టింగ్ ఎమ్మెల్యేలు ఎవరైనా చనిపోతే వారి కుటుంబ సభ్యుల్నే ఏకగ్రీవం చేసే సంప్రదాయం గతంలో ఉండేది. కానీ కేసీఆర్ వచ్చాక.. అలాంటి సంప్రదాయానికి చెక్ పెట్టారు. గతంలో అభ్యర్థిని పెట్టారు. దీంతో ఇప్పుడు బీఆర్ఎస్ సిట్టింగ్ ఎమ్మెల్యే చనిపోయినా.. మిగితా పార్టీలు పోటీ పెడుతున్నాయి. తాజాగా జూబ్లీహిల్స్ లో అభ్యర్థిని బీఆర్ఎస్ ప్రకటించకపోయినా మాగంటి గోపీనాథ్ భార్య పేరునే పరిశీలిస్తున్నారంటున్నారు. మాగంటి కుమార్తెలు నియోజకవర్గంలో ఇప్పటికే అందరినీ కలుస్తున్నారు. ఇప్పటికే 2023 అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి, కంటోన్మెట్ ఉప ఎన్నికలో సిట్టింగ్ స్థానాన్ని చేజార్చుకోవడం, లోక్‌సభ ఎన్నికల్లో ఖాతా తెరవకపోవడం బీఆర్ఎస్‌కు ఇబ్బందికరంగా మారింది. మరోవైపు ఇటీవల కవిత సస్పెన్షన్ వ్యవహారం కూడా తీవ్ర దుమారం రేపింది. బీఆర్ఎస్ లో అవినీతి వ్యవహారాలపై ఆమె మాట్లాడడంతో పార్టీ ప్రతిష్ఠ మసకబారుతున్న పరిస్థితి. ఈ క్రమంలోనే వస్తున్న జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో గెలిచి సిట్టింగ్ స్థానాన్ని కాపాడుకోవడం గులాబీ పార్టీకి చాలా కీలకంగా మారింది. కొన్ని సర్వేల్లో తమకే అనుకూలంగా రిజల్ట్ వస్తోందని ఇప్పటికే బీఆర్ఎస్ పార్టీ ప్రచారాలు చేసుకుంటోంది. జూబ్లీహిల్స్‌లో గెలుపే లక్ష్యంగా బీజేపీ అడుగులు. ఇక బీజేపీ కూడా జూబ్లీహిల్స్ లో గెలవాలన్న లక్ష్యంతో ముందుకు సాగుతోంది. 2024 లోక్‌సభ ఎన్నికల్లో 8 ఎంపీ సీట్లు సాధించడం ఆ పార్టీకి కొత్త జోష్ తెచ్చింది. ఈ ఊపును కొనసాగించడం కమలం పార్టీ ప్రధాన లక్ష్యంగా కనిపిస్తోంది. ఇటీవలే తెలంగాణ బీజేపీ అధ్యక్ష పగ్గాలు చేపట్టిన ఎన్ రామచందర్‌రావుకు ఈ ఎన్నికలు తొలి సవాల్ గా మారబోతున్నాయి. పార్టీ అభ్యర్థి విజయంతో విక్టరీ షురూ చేయాలన్న టార్గెట్ తో ఉన్నారు. అయితే అభ్యర్థి ఎంపిక విషయంలో, ప్రచార సన్నాహక సమావేశాల్లో పార్టీ కాస్త స్లోడౌన్ అయినట్లుగా కనిపిస్తోంది

# జీరో పర్మిషన్‌తో ఎడా పెడా నిర్మాణాలు

హైదరాబాద్, సెప్టెంబర్ 18, నిజాంపేట్ కార్పొరేషన్ లో అక్ర మార్కులు రెచ్చిపోతున్నారు. ఏలా నిర్మిస్తే మాకెవ్వడు అడ్డు అనేలా విర్ర వీగుతూ ఎడా పెడా అక్రమ నిర్మాణాలకు ఆజ్యం పోస్తున్నారు.అంతంతా మాత్రమే అనుమతులు తీసుకొని అక్రమాల రాజ్యాలను నెలకొలపుతున్నారు.కమర్షియల్ భవంతులు ప్రమాద పుటంచున భవనాలు, అక్రమ షెడ్స్ నిర్మి స్తూ మున్సిపల్ ఆదాయానికి శఠగోపం పెడుతున్నారు.కళ్లేదుటే మున్సిపల్ ఆదాయానికి రూ. కోట్లు నష్టం చేస్తూ, పట్టణ ప్రణాళికను చిన్నా భిన్నం చేస్తూ ధర్జాగా అక్రమ నిర్మాణాలు చేపడుతున్న కంట్రోల్ చేయాల్సిన మున్సిపల్ అధికార యంత్రాంగం చేష్టలుడిగి చూసస్తూ కూర్చోవడం పలువురిని విస్మయానికి గురిచేస్తుంది.నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని జీపీఆర్ లే అవుట్ లో ఎలాంటి అనుమతులు లేకుండా కొందరు,పాక్షిక అనుమతు లు తీసుకుని కొందరు, అక్రమ షెడ్స్ వేస్తూ ఇంకొందరు ఇలా అక్రమ నిర్మాణాలు చేపడుతూ మున్సిపల్ ఆదాయానికి గండి కొడు తున్నారు.రూ. కోట్లలో మున్సిపల్ ఆదాయం అక్రమ నిర్మాణాలతో కోల్పోతున్నా టౌన్ ప్లానింగ్ అధికారులు ఏమాత్రం పట్టించుకోవ డం లేదు. ఇక్కడ ఓ బిల్డర్ హెచ్ఎం డీఏ అనుమతులు తీసుకొని సుమారు 400 చదరపు గజాల విస్తీర్ణంలో రెండు భవంతులు నిర్మిస్తున్నాడు.ఈ భవంతులను హెచ్ఎండీఏ అప్రూవల్ ప్లాన్ ప్రకారం కాకుండా ప్లాన్ వైలేట్ చేస్తూ అక్రమ ఫ్లోర్స్ నిర్మాణం చేపట్టాడు.వాటర్ ట్యాంక్ సాకుతో మరో 2బీహెచ్కే నిర్మాణం కోసం స్లాబ్స్ వేసి వదిలేశాడు. హెచ్ ఎం డీ ఏ నుండి ఓసీ, మార్టిగేజ్ లు రిలీజ్ అయ్యా క సడీ సప్పుడు కాకుండా దొంగ చాటుగా మరో అక్రమ నిర్మాణం చేపట్టెందుకు కుయుక్తులు పన్నుతు న్నాడు. ప్లాన్ ప్రకారం కాకుండా ఇలా ఎందుకు ఎక్స్‌ట్రా స్లాబ్స్ వేశావ్ అని మున్సిపల్ సిబ్బంది ప్రశ్నిస్తే నిర్లక్ష్యంగా సమాధానం చెబుతూ తన ప్రాపర్ అప్రూవల్ ప్లాన్ షో చేయకుండా అధికారులకు సవాల్ విసురుతు న్నాడు.జీపీఆర్ లే అవుట్ లో మరో బిల్డర్ ఏ మాత్రం మున్సిపల్ అనుమతులు లేకుండా సుమా రు 250 చదరపు గజాల విస్తీర్ణం లో ధర్జాగా జీ +1 భవంతి నిర్మిస్తున్నాడు.ఇక్కడ ఆర్ఓ గా పని చేసి వెళ్లిన ఓ అధికారి ప్రస్తుతం పక్క మున్సిపాలిటీ లో కమిషనర్ గా విధులు చేపడుతున్నాడు.ఆ కమిషనర్ ఇక్కడి నిజాంపేట్ మున్సిపల్ అధికారులకు ఆ అక్రమ నిర్మాణం తనదే అక్కడికి వెళ్ళకండి అంటూ హుకుం జారీ చేయడంతో టౌన్ ప్లానింగ్ అధికారులు గప్ చుప్ గా ఉంటూ అక్రమ నిర్మాణంకు ప్రత్యక్ష సహకారం అందిస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.అదే ప్రాంతంలో మరో బిల్డర్ సుమారు 200 చదరపు గజాలలో ఎలాంటి అనుమతులు తీసుకోకుండా జీ+2 బిల్డింగ్ నిర్మించి ధర్జాగా కమర్షియల్ షెటర్స్ ఏర్పాటు చేశాడు.

# సిటీలో కేబుల్ కష్టాలు



హైదరాబాద్, సెప్టెంబర్ 18, హైదరాబాద్ నగరంలో నెల రోజులుగా ఇంటర్నెట్, కేబుల్, టెలిఫోన్ సేవలు తీవ్ర అంతరాయాన్ని ఎదుర్కొంటున్నాయి. విద్యుత్ స్తంభాలపై ఉన్న కేబుల్స్‌ను అధికారులు కత్తిరించడంతో ఈ సమస్య తలెత్తింది. హైకోర్టు ఆదేశాల నేపథ్యంలో వేలాడే తీగలను తొలగించాలనే ఉద్దేశంతో తీసుకున్న చర్యలు, ప్రజల రోజువారీ జీవనాన్ని దెబ్బతీస్తున్నాయి. ఈ నిర్ణయం వల్ల సచివాలయం వంటి కీలక సంస్థల నుంచి సామాన్య పౌరుల వరకు అందరూ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.విద్యుత్ స్తంభాలపై సుమారు 2 వేల కిలోమీటర్ల పొడవైన ఇంటర్నెట్, కేబుల్ టీవీ, మరియు టెలిఫోన్ కేబుల్స్ ఉన్నాయి. ఈ కేబుల్స్ నగర జీవనానికి అత్యవసరమైనవి. అయితే, వేలాడే తీగలు వాహనాలకు ఇబ్బంది కలిగిస్తున్నాయని, ఇటీవల రామాంతాపూర్‌లో జరిగిన ప్రమాదం వంటి సంఘటనలు జరుగుతున్నాయని హైకోర్టు ఆందోళన వ్యక్తం చేసింది. దీని పరిష్కారంగా, కోర్టు ఆదేశాలతో అధికారులు కేబుల్స్‌ను తొలగిస్తున్నారు. కానీ, ఈ చర్యలు సమస్యను పరిష్కరించడానికి బదులు, సచివాలయం వంటి కీలక ప్రాంతాల్లో సేవల నిలిచిపోవడానికి దారితీశాయి. వర్క్ ఫ్రం హోం ఉద్యోగులు, చిన్న వ్యాపారులు, మరియు విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.హైకోర్టు ఆదేశాలను అమలు చేసే క్రమంలో అధికారులు తొందరపాటు నిర్ణయాలు తీసుకుంటున్నారని విమర్శలు వస్తున్నాయి. కేబుల్స్‌ను నిర్వహించే ఆపరేటర్లు లేదా ఇంటర్నెట్ సర్వీస్ ప్రొవైడర్లపై చర్యలు తీసుకోవడానికి బదులు, అధికారులు కేబుల్స్‌ను నేరుగా కత్తిరించడం ద్వారా ప్రజలకు సేవలను ఆపేస్తున్నారు. ఇది ప్రజల రోజువారీ జీవనాన్ని దెబ్బతీస్తోంది. టీవీ ప్రసారాలు నిలిచిపోవడం, ఫోన్ సేవలు అందుబాటులో లేకపోవడం, మరియు ఆన్‌లైన్ తరగతులకు అంతరాయం కలగడం వంటి సమస్యలు తలెత్తాయి. ఈ చర్యలు చిన్న వ్యాపారాలను మూతపడే పరిస్థితికి తీసుకొస్తున్నాయి.ఇంటర్నెట్, టెలీకమ్యూనికేషన్ సేవలు నీటి, విద్యుత్ వంటి ప్రాథమిక అవసరాలుగా మారాయి. చట్టప్రకారం, బిల్లులు చెల్లించే ప్రజలకు ఈ సేవలు అందించడం సర్వీస్ ప్రొవైడర్ల బాధ్యత. అయితే, అధికారుల నిర్ణయాలు ఈ ప్రాథమిక హక్కును ఉల్లంఘిస్తున్నాయని ఆరోపణలు వస్తున్నాయి. గతంలో సుప్రీం కోర్టు కూడా ఇంటర్నెట్ సేవలను అంతరాయం కలిగించడం ప్రజల హక్కుల ఉల్లంఘనగా పరిగణించింది. అయినప్పటికీ, హైదరాబాద్‌లో ఈ సమస్యకు పరిష్కారం కనిపించడం లేదు.ఈ సమస్యకు పరిష్కారంగా, అధికారులు కేబుల్ నిర్వాహకులు, సర్వీస్ ప్రొవైడర్లపై కఠిన చర్యలు తీసుకోవాలి. వేలాడే తీగల సమస్యను పరిష్కరించడానికి కేబుల్స్‌ను సరిగ్గా నిర్వహించేలా నిబంధనలు అమలు చేయాలి, కానీ సేవలను నిలిపివేయడం సరైన పరిష్కారం కాదు. సమస్యకు బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవడం ద్వారా, ప్రజల ఇబ్బందులను తగ్గించవచ్చు. అలాగే, ఇంటర్నెట్ మరియు కేబుల్ సేవలను పునరుద్ధరించడానికి తక్షణ చర్యలు తీసుకోవాలి.

# లండన్ ను చుట్టేస్తున్న లోకేష్

విజయవాడ, సెప్టెంబర్ 18, ఏపీకి పెట్టుబడులు తీసుకొచ్చేందుకు మంత్రి నారా లోకేష్ గట్టిగానే ప్రయత్నాలు చేస్తున్నారు. ఆయన తరచూ విదేశాల్లో పర్యటిస్తూ దిగ్గజ పారిశ్రామికవేత్తలను కలుస్తున్నారు. ఇలా కలిసే క్రమంలో చాలామంది పారిశ్రామికవేత్తలు ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వస్తున్నారు. ఈ క్రమంలో తాజాగా నారా లోకేష్ లండన్ పర్యటన ప్రాధాన్యత సంతరించుకుంది. ఏపీలో పెట్టుబడి పెట్టబోయే పారిశ్రామికవేత్తలతో సమావేశం అవుతున్నారు. కేవలం పెట్టుబడులను ఆకర్షించేందుకు మాత్రమే నారా లోకేష్ లండన్ పర్యటన కొనసాగుతోంది. మరోవైపు తన పర్యటన విజయవంతంగా జరుగుతున్నట్లు నారా లోకేష్ స్వయంగా తన ట్విట్టర్



ఖాతా ద్వారా తెలిపారు. లోకేష్ పర్యటన ఆంధ్రప్రదేశ్లో కొత్త పెట్టుబడులను ఆకర్షించేందుకు దోహదపడుతుందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.విశాఖ సమ్మిట్ కు ప్రచారంగా.. విశాఖలో త్వరలో ఏపీ ప్రభుత్వం పార్టనర్షిప్ సమ్మిట్-2025 నిర్వహిస్తోంది. నవంబర్ 14, 15 తేదీల్లో జరగనున్న ఈ సమ్మిట్ కు సంబంధించి లండన్ లో లోకేష్ భారీ రోడ్ షో నిర్వహించారు. ఈ సమ్మిట్ ను భారత ప్రభుత్వ డిపార్ట్మెంట్ ఫర్ ప్రమోషన్ ఆఫ్ ఇండస్ట్రీ అండ్ ఇంటర్నల్ ట్రేడ్, ఏపీ ప్రభుత్వం, కాన్ఫిడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ సంయుక్తంగా నిర్వహిస్తున్నాయి. లండన్ లో పెట్టుబడుదారులను ఆకర్షించేందుకుగాను సుమారు 150 మంది పెట్టుబడిదారులతో ఈ రోడ్ షో కొనసాగనుంది. ముఖ్యంగా లోకేష్ ఫైనాన్షియల్ సర్వీసెస్, ఎడ్యుకేషన్, ఫిన్ టెక్, ఫార్మా, హెల్త్ కేర్, డీప్ టెక్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మెడ్ టక్ వంటి రంగాలపై దృష్టి పెట్టారు. ఈ రంగాలలో ఏపీలో ఉన్న అవకాశాలను వివరించే ప్రయత్నం చేశారు.లోకేష్ లండన్ పర్యటన విజయవంతంగా జరుగుతోంది. ఏపీలో పెట్టుబడులకు ఉన్న అనుకూల వాతావరణాన్ని ఆయన వివరించే ప్రయత్నం చేస్తున్నారు. ప్రధానంగా చంద్రబాబు విజన్, డిజిటల్ గవర్నెన్స్, ఈస్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ వంటి విధానాలను అక్కడి పారిశ్రామికవేత్తలకు వివరిస్తున్నారు. ఈ రోడ్డు షో ద్వారా పెట్టుబడులను ఆకర్షించి.. కొత్త ఉద్యోగాలను సృష్టించాలన్నదే లోకేష్ లక్ష్యంగా కనిపిస్తోంది. గత ఏడాది అమెరికాలో పర్యటించారు నరా లోకేష్. శాన్ ఫ్రాన్సిస్కో లో కూడా ఇలాంటి ప్రచారాలు నిర్వహించారు. అప్పట్లో మైక్రోసాఫ్ట్ సీఈవో సత్య నాదెళ్ల, అడోబ్ సీఈవో శాంతను నారాయణన్ తో సమావేశం అయ్యారు. దీంతో కొన్ని సంస్థలు ఏపీలో కార్యకలాపాలు ప్రారంభించేందుకు సిద్ధపడ్డాయి. ఆ మధ్యన లోకేష్ సీఎం చంద్రబాబు తో కలిసి సింగపూర్ పర్యటనకు వెళ్లారు. కొన్ని సంస్థలతో ఒప్పందాలు కూడా చేసుకున్నారు. ఇప్పుడు తాజాగా లండన్ పర్యటన ఏపీకి గేమ్ చేంజర్ అవుతుందని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి.

# వైసీపీ ఓటర్లపై కమలం గురి





కాకినాడ, సెప్టెంబర్ 18, ఇదే సరైన సమయం. వైసీపీతో మనకు ఎలాంటి చీకటి ఒప్పందం లేదు. అంతర్గత దోస్తీ అంతకంటే లేదు. ఈ విషయం ఏపీ ప్రజలకు క్లారిటీ ఇవ్వాలి. ఏపీలో కాషాయం బలపడాలంటే ఫ్యాన్ పార్టీ ఓటు బ్యాంకు మనకు టర్న్ కావాల్సిందే. వైసీపీ ఓటర్లు బీజేపీ వైపు మళ్లాలంటే ఆ పార్టీపై సాఫ్ట్ కార్నర్ ఉంటే కుదరదు. వైసీపీకి ఇచ్చి పడేస్తేనే ఏపీ పొలిటికల్ పిచ్‌లో సెట్ అయిపోవచ్చు.ఇప్పుడిదే ప్లాన్‌తో ఉందట బీజేపీ. మొన్నటి దాక పొత్తులు..మద్దతు అంటూ ఊగిసలాడిన కమలనాథులు నవ్యాంధ్రలో బలపడడానికి ఇదే సరైన టైమ్ అని భావిస్తున్నారట. వైసీపీ అపోజిషన్‌లో ఉన్నప్పుడే ఆ పార్టీని మరింత వీక్ చేస్తే..టీడీపీకి షిఫ్ట్ కాని వైసీపీ ఓటర్లంతా తమకు వైపు మళ్లుతారని లెక్కలు వేసుకుంటున్నారట. ఈ పొలిటికల్ గేమ్‌తోనే ఏపీ సెంట్రిక్‌గా పెద్ద గేమ్ స్టార్ట్ చేసిందట బీజేపీ.వైసీపీని బీజేపీ రాజకీయంగా దూరంగానే పెడుతోంది. 2024 ఎన్నికల వేళ కూడా గుంటూరులో జరిగిన సభలో మోదీ వైసీపీపై తీవ్ర విమర్శలు చేశారు. అవినీతి ప్రభుత్వం అని నాడు బీజేపీ పెద్దలు అన్నారు. అదే నిజమని ఇప్పుడు మరోసారి బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా విశాఖ వేదికగా వైసీపీ మీద తీవ్ర వ్యాఖ్యలే చేశారు. ఈ సారి ఇంకాస్త డోస్ పెంచారనే చెప్పొచ్చు. 2024 ఎన్నికల్లో ఏపీలో అవినీతి ప్రభుత్వాన్ని సాగనంపారని..వైసీపీది అసమర్థ అస్తవ్యస్తమైన పాలన అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు.మోదీ, అమిత్‌షాతో సహా బీజేపీ అగ్రనేతలెవరూ ఇప్పటివరకు ఈ స్థాయిలో వైసీపీని టార్గెట్ చేయలేదు. బీజేపీ జాతీయ అధ్యక్షుడి హోదాలో నడ్డా చేసిన కామెంట్స్ ఇప్పుడు కమలం క్యాడర్‌లో జోష్‌ను నింపుతున్నాయి. వైసీపీని ఒక డెత్ ట్రాప్‌గా అభివర్ణించారు నడ్డా.కూటమిగానే ఉంది. కేంద్రంలో టీడీపీ, జనసేన ఎంపీల మద్దతుతోనే అధికారంలో కొనసాగుతోంది బీజేపీ. అయితే ఏపీలో ఒంటరిగా బలపడి డిసైడింగ్ ఫ్యాక్టర్‌గా ఉండాలని..అవసరమైతే సొంతంగా అధికారంలోకి వచ్చేంత స్ట్రాంగ్ కావాలని కలలు కంటోంది కమలం పార్టీ. ఇప్పుడు తమ బలం పెంచుకోవడానికి..కూటమిగానే ఉంటామంటోంది.అలా అని రాజకీయ వ్యూహాల విషయంలో ఏ మాత్రం తగ్గడం లేదు. కూటమిని డిస్ట్రబ్ చేయకుండా..సొంతంగా బలపడాలంటే వైసీపీని టార్గెట్ చేయడం తప్ప మరో మార్గం లేదని డిసైడ్ అయిపోయింది కమలం పార్టీ. వైసీపీకి 40 శాతం ఓటింగ్ ఉంది. ఆ పార్టీ ఓటు బ్యాంకును తమవైపునకు తిప్పుకునే స్కెచ్ వేస్తోంది బీజేపీ. అందుకు అనుగుణంగా గతంలో ఏ బీజేపీ జాతీయ నాయకుడు చేయని విధంగా జేపీ నడ్డా వైసీపీని టార్గెట్ చేశారు. ఏకంగా వైసీపీని ఎమ్మెల్సీనే చేర్చుకుని..గత వైసీపీ పాలనపై నడ్డా సహా నేతలంతా తీవ్ర విమర్శలు చేయటం హాట్ టాపిక్‌గా మారింది.ఆ 40 శాతం పొలిటికల్ వాక్యూమ్ మీదే కమలనాథులు ఫోకస్ పెట్టినట్లు క్లియర్ కట్‌గా అర్థమవుతోంది. వైసీపీ విషయంలో సాఫ్ట్ కార్నర్‌తో ఉన్నా.. విమర్శలు చేయకుండా ఉన్నా తమకే నష్టమని భావిస్తున్నారట బీజేపీ నేతలు. భవిష్యత్‌లో వైసీపీ బలపడటం, తిరిగి అధికారంలోకి రావడమన్న సంగతి తర్వాత..ఇప్పుడు ఏపీలో మనం బలపడాలి. అంతకంటే ముందు ఏపీ ప్రజలు మనల్ని నమ్మాలని పెద్ద వ్యూహమే రచిస్తున్నారట. ఇక నుంచి మీటింగ్ ఏదైనా..విషయం మరేదైనా వైసీపీ టార్గెట్‌గా అటాక్ మొదలు పెట్టకపోతే పొలిటికల్‌గా పికప్ అవడం కష్టమని లెక్కలు వేసుకుంటున్నారట.కూటమిలోనే ఉన్నా.. జగన్‌తో బీజేపీ అగ్రనేతలకు సన్నిహిత సంబంధాలున్నాయని ఇన్‌సైడ్ టాక్ నడుస్తుంటుంది. జగన్ మీద బీజేపీ ఏ యాక్షన్ తీసుకోవడం లేదు.. తీసుకోలేదన్న గుసగుసలు ఉన్నాయి. వీటన్నింటికి చెక్ పెడుతూ ఏపీలో తమ రాజకీయ శత్రువు వైసీపీనే అని బీజేపీ క్లియర్ కట్‌గా చెప్పేస్తోంది. ఆ పార్టీ ఓటు బ్యాంకు టార్గెట్‌గానే ఫ్యూచర్ ప్లాన్స్ ఉంటాయని కమలనాథులు చెప్పకనే చెప్తున్నారు.ఇప్పటికే ఏపీ బీజేపీ ప్రెసిడెంట్ పీవీఎన్ మాధవ్..రాయలసీమ నుంచే తన పర్యటనలకు శ్రీకారం చుట్టారు. జగన్ ఇలాకాగా, వైసీపీ కంచుకోటగా పేరున్న రాయలసీమలో ఆ పార్టీ ఓటు బ్యాంకులో చీలిక తెస్తే వైసీపీ వీక్ అయి తమకు కలిసి వస్తుందని లెక్కలు వేసుకుంటున్నారు. వైసీపీ ఓటు బ్యాంకును తమవైపునకు టర్న్ చేసుకోవాలని బీజేపీ వేస్తున్న ఎత్తులు వర్కౌట్ అవుతాయో లేదో చూడాలి మరి.

# గంటా అవకాశం కోసం ఎదురుచూపులు



విశాఖపట్టణం, సెప్టెంబర్ 18, గంటా శ్రీనివాస్. కాపు సామాజికవర్గానికి చెందిన నేత. ఏపీ పాలిటిక్స్‌లో ఆయన రూటే సెపరేటు. గెలిచిన చోటు నుంచి తిరిగి పోటీ చేయకపోవడం ఆయన ప్రత్యేకత. అయితే అందుకు భిన్నంగా భీమిలి నుంచి వరుసగా రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిచారు గంటా. ఇప్పటివరకు ఓటమి ఎరుగని నేతగా పేరున్న ఆయన గతంలో మంత్రిగా కూడా పనిచేశారు. కాకపోతే ఇప్పుడు అధికార పార్టీలో ఉండి కూడా సొంత నియోజకవర్గానికే పరిమితయ్యే పరిస్థితి ఉందట. ఇప్పుడు మళ్లీ మంత్రి కావాల్సిన జాతకం అయితే..బొమ్మ తిరగబడినట్లు అయిందట పరిస్థితి. అయితే టీడీపీ అధిష్టానంతో గంటాకు టర్మ్స్ అంత బాలేవట. అందుకే మొన్నటి ఎన్నికల ముందు అయితే భీమిలీ టికెట్ కోసం ఆయన తీవ్ర ప్రయత్నాలే చేశారట.టీడీపీ అధిష్టానం ఆయనకు నో కాన్ఫిడెన్స్ బోర్డు పెట్టేసిందని, ఇప్పట్లో దాన్ని మార్చే పరిస్థితులు కూడా కనిపించడం లేదని చెప్పుకుంటున్నారు. విశాఖ ఎంపీ శ్రీభరత్, గంటా మధ్య దూరం బహిరంగ రహస్యం. ఇటీవల భీమిలి నియోజకవర్గంలో సిట్టింగ్ ఎమ్మెల్యేకు వ్యతిరేకంగా ఇద్దరు కార్పొరేటర్లు గళం విప్పితే మందలించాల్సిన జిల్లా నాయకత్వం దానికి విస్తృతమైన ప్రచారం కల్పించడంతో పాటు హైకమాండ్ వరకు మోసిందట.ఇక విశాఖ నుంచి విజయవాడకు విమాన సర్వీసులు కుదించడంపై గంటా పెట్టిన సోషల్ మీడియా పోస్ట్ చర్చకు దారి తీసింది. హైకమాండ్ ఆయన తీరుపై అసహనం వ్యక్తం చేసినట్లు ప్రచారం జరిగింది.

ఇలాంటివన్నీ పార్టీ పెద్దలతో ఆయనకు గ్యాప్ పెంచడానికి రీజన్స్‌గా మారాయట. అయితే ఇదంతా ఇప్పటికిప్పుడు వచ్చింది కాదని, బ్యాక్‌గ్రౌండ్ కూడా గట్టిగానే ఉందంటున్నారు.2014-19 మధ్య చంద్రబాబు క్యాబినెట్‌లో ఊఖీఆ మంత్రిగా పనిచేశారు గంటా. అప్పట్లో పార్టీ సీనియర్ నేత, ప్రస్తుత స్పీకర్ అయ్యన్నపాత్రుడుతో వర్గ పోరు నడిచింది. విశాఖ భూకుంభకోణం సహా అనేక అంశాలపై అయ్యన్న, గంటాల మధ్య వార్ పీక్స్‌లో నడిచింది. అధినాయకత్వంతో విభేదించడం, అలకపూనడం వంటి చర్యలు గంటా మీద చంద్రబాబుకు ఒక అభిప్రాయం ఏర్పడటానికి కారణం అయ్యాయంటున్నారు.ఇక 2019లో టీడీపీ ఓడిపోయినా విశాఖ జిల్లాలో మాత్రం నాలుగు సీట్లు గెలుచుకుంది. వీటిలో గంటా విజయం సాధించిన విశాఖ నార్త్ ఒకటి. అప్పట్లో గంటా శ్రీనివాస్ తమను లైట్ తీసుకున్నారన్న అభిప్రాయం టీడీపీ పెద్దల్లో బలంగా ఉందట. అందుకు తగ్గట్టే అధినేత కార్యక్రమాలకు దూరంగా ఉండేవారాయన. హైకమాండ్ ఫోన్లకు అందుబాటులో లేకపోవడం, నియోజకవర్గ బాధ్యతలు ఇంచార్జ్ చేతుల్లో పెట్టేయడం వంటివి టీడీపీ పెద్దల దృష్టిలో ఆయన పలుచన కావడానికి కారణం అయ్యాయట.అదే సమయంలో గంటా వైసీపీకి దగ్గరవుతున్నారని, ఫ్యాన్ పార్టీ గూటికి చేరేందుకు ముహూర్తం కూడా పెట్టేసుకున్నారంటూ అప్పట్లో ప్రచారం జరిగింది. ఆ వార్తలను గంటా ఖండించకపోవడంలో కూడా టీడీపీ పెద్దలకు నచ్చలేదట. అంతేకాదు రుషికొండ వివాదం, చంద్రబాబు అరెస్ట్, లోకేశ్ పర్యటనల్లో జరిగిన వివాదంపై కూడా గంటా రియాక్ట్ కాలేదు. ఈ అంశాలే ఆయనకు టీడీపీ పెద్దలతో గ్యాప్‌కు దారి తీశాయట. దీంతో పొలిటికల్ ప్లాన్స్ వేయడంలో దిట్ట అయిన గంటా ఇప్పుడు స్టైల్ మార్చారట. తొందరగానే తత్వాన్ని గ్రహించి..ఇప్పుడు చంద్రబాబు, లోకేష్‌ను ప్రసన్నం చేసుకునే పనిలో పడ్డారట. వైసీపీపై ఘాటు విమర్శలు చేస్తూ చంద్రబాబు దృష్టిలో పడేందుకు తాపత్రయ పడుతున్నారట గంటా.గతంలో పార్టీ పెద్దలు జిల్లాకు వస్తే కూడా లైట్ తీసుకున్న గంటా ఇప్పుడు ఎదురెళ్ళి మరీ స్వాగతం పలికే వరకు వచ్చిందట వ్యవహారం. ఈ మధ్య లోకేశ్ తరచూ విశాఖలో పర్యటిస్తున్నారు. గతానికి భిన్నంగా గంటా శ్రీనివాస్ ఎయిర్ పోర్టుకు వెళ్లి మరీ స్వాగతం పలుకుతుండటాన్ని చూసి సొంత పార్టీ నేతలే అవాక్కవుతున్నారట. తాజాగా రెండు రోజుల పర్యటన కోసం విశాఖకు వచ్చిన లోకేశ్‌తో కలిసి ఒకే వేదికను పంచుకున్నారు గంటా. భీమిలి నియోజకవర్గంలోని ఓ స్కూల్స్‌లో ఏఐ ల్యాబ్స్‌ను ప్రారంభించడం కొంత సానుకూలతగా భావిస్తున్నారు.ఇక ఒకే పార్టీలో ఉన్నా ఇన్నాళ్లు ఉప్పునిప్పులా కనిపించిన అయ్యన్న, గంటాలు ఈ మధ్యే యాదృచ్ఛికంగా కలిశారు. ఓ ఆలయ ప్రతిష్టాపన కార్యక్రమంలో స్పీకర్‌తో మర్యాదపూర్వక కరచాలనం చేశారు గంటా. ఇవన్నీ ఒక్కొక్కటిగా పేర్చుకుని చూసుకుంటే మాజీ మంత్రికి ఆలస్యంగా తత్వం బోధపడినట్టే కనిపిస్తోందంటున్నారు రాజకీయ పరిశీలకులు.త్వరలో క్యాబినెట్ విస్తరణ జరిగితే చోటు దక్కించుకునే ప్లాన్‌తో పాటు..వచ్చే ఎన్నికల నాటికి తన కుమారుడు రవితేజ కోసం ఇప్పటి నుంచే ప్లాట్ ఫామ్ రెడీ చేయాలనుకుంటున్నట్టు చెబుతున్నారు గంటా. ఇప్పటికే భీమిలి పార్టీ వ్యవహారాల్లో క్రియాశీలంగా వ్యవహరిస్తున్నారు సన్నాఫ్ గంటా. అలా మెల్లిగా రవితేజను లోకేశ్ టీమ్‌లో చేర్చగలిగితే..ఇక సమస్య ఉండబోదన్నది భీమిలి ఎమ్మెల్యే వ్యూహంగా ప్రచారం జరుగుతోంది. ఏదేమైనా ఆయనలో వచ్చిన ఈ మార్పుపై మాత్రం పార్టీ వర్గాల్లో ఆసక్తికరమైన చర్చ జరుగుతోంది.

# టీడీపీకి మరో గవర్నర్ పదవి

విజయవాడ, సెప్టెంబర్ 18, ఆంధ్రప్రదేశ్ లో తెలుగుదేశం పార్టీకి కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం మరో బిగ్ ఆఫర్ ఇచ్చినట్లు తెలిసింది. కూటమి గా ఏర్పడిన గత ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్ లో జరిగిన ఎన్నికల్లో సూపర్ సక్సెస్ సాధించిన తర్వాత టీడీపీకి బీజేపీ వరస ఆఫర్లు ఇస్తుంది. అందులో భాగంగా కేంద్రంలో రెండు ముఖ్యమైన మంత్రి పదవులు ఇవ్వడమే కాకుండా రాష్ట్ర ప్రభుత్వానికి అవసరమైన అన్ని రకాలుగా ఆర్థిక సాయం అందిస్తుంది. పెండింగ్ లో ఉన్న ప్రాజెక్టులకు వెనువెంటనే గ్రీన్ సిగ్నల్ ఇస్తుంది. అప్పులు చేయడానికి అవసరమైన అనుమతులను కూడా వేగంగా ఇస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేయడానికి చేయూతగా కేంద్ర ప్రభుత్వం నిలుస్తుంది.దీంతో పాటు తాజాగా మరొక కీలమైన కబురు కేంద్ర బీజేపీ నుంచి వచ్చినట్లు తెలిసింది. విశాఖలో యోగాడే అద్భుతంగా నిర్వహించిన చంద్రబాబుకు ప్రధాని మోదీ గిఫ్ట్ ల మీద గిఫ్ట్ లు ఇస్తున్నట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. అందులో భాగంగానే ఇప్పటికే ఏపీకి రెండు గవర్నర్ పదవులు ఇచ్చాయి. ఒకటి బీజేపీకి చెందిన హరిబాబుకు గవర్నర్ పదవి లభించగా, మరొకటి టీడీపీకి చెందిన అశోక్ గజపతి రాజుకు గవర్నర్ పదవి దక్కింది. సీనియర్ నేతగా ఉన్న అశోక్ గజపతి రాజు గోవా గవర్నర్ గా బాధ్యతలను స్వీకరించారు. ఇప్పుడు టీడీపీకి మరొక గవర్నర్ పదవి ఇచ్చేందుకు కేంద్ర ప్రభుత్వం సుముఖం వ్యక్తం చేసిందన్న సమాచారం అందడంతో ఎవరిని ఎంపిక చేస్తారన్న దానిపై పార్టీలో చర్చ జరుగుతుంది. చాలా మంది సీనియర్లు... టీడీపీలో చాలా మంది సీనియర్లకు గత ఎన్నికల్లో టిక్కెట్లు లభించలేదు.కొందరు టీడీపీ సీనియర్లు పార్టీలో తొలి నుంచి సేవలు అందించారు. వయసు పెరిగి పోవడంతో వారి సేవలను పార్టీకి కాని, మరొక రూపంలో కానీ వినియోగించుకోవాలని టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు యోచిస్తున్నారు. అందులో యనమల రామకృష్ణుడు పేరు వినిపించినప్పటికీ దాని విషయంలో కొన్ని ఇబ్బందులున్నాయి. యనమల కుటుంబానికి ఇప్పటికే చాలా పదవులు ఇచ్చారు. అదే సమయంలో యనమల తనకు రాజ్యసభ పదవి కావాలని కోరుతున్నారు. అందుకే రాజకీయాల నుంచి పూర్తిగా తప్పుకున్న కేఈ కృష్ణమూర్తి పేరును చంద్రబాబు నాయుడు పరిశీలిస్తున్నట్లు సమాచారం. గోవా గవర్నర్ అశోక్ గజపతి రాజు ఉత్తరాంధ్ర జిల్లాకు చెందిన క్షత్రియ సామాజికవర్గానికి చెందిన వారు కావడంతో, రాయలసీమకు చెందిన బీసీ నేత కృష్ణమూర్తిని గవర్నర్ గా పంపాలని చంద్రబాబు దాదాపు డిసైడ్ అయినట్లు చెబుతున్నారు. మరి నిర్ణయం ఎలా ఉంటుందో?

# శనిశ్వర విగ్రహంపై రాజకీయం

తిరుపతి, సెప్టెంబర్ 18, తిరుపతిలో అసంపూర్తిగా ఉన్న శనీశ్వర విగ్రహంపై రెండు దశాబ్దాల తర్వాత అకస్మాత్తుగా రాజకీయ దుమారం చెలరేగింది. ఇది విష్ణుమూర్తి విగ్రహమంటూ మాజీ టీటీడీ చైర్మన్ భూమన కరుణాకరరెడ్డి ఆరోపణలు తీవ్ర చర్చకు దారితీశాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత హిందూ ధర్మానికి తూట్లు పొడుస్తున్నారంటూ ఆయన చేసిన వ్యాఖ్యలు రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారింది. నిన్న తిరుపతిలోని శ్రీ వేంకటేశ్వర శిల్పకళాశాల సమీపాన ఉన్న ఓ విగ్రహం పాదపీఠికకు మొక్కి భూమన కళ్లకద్దుకున్నారు. కోనేటిరాయుడా ఏమిటీ నీకీ దుస్థితి అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. విష్ణుమూర్తి విగ్రహాన్ని పడేసి, అక్కడ మూత్ర విసర్జన చేస్తున్నారని, మద్యం తాగుతున్నారని ఆయన ఆరోపించారు. హిందూ సంఘాలన్నీ ఏకమై ఈ అపచారాన్ని ఖండించాలని పిలుపునిచ్చారు. ఈ ఘటనపై సోషల్ మీడియాలో పోస్టులు పెట్టడంతో వైరల్ అయింది. భూమన కరుణాకర్‌రెడ్డి ఆరోపణలపై టీడీపీ నేతలు వెంటనే స్పందించారు. ఆ విగ్రహం విష్ణుమూర్తిది కాదని, అది అభయ శనేశ్వర విగ్రహమని వారు రుజువు చేశారు. గత రెండు దశాబ్దాలుగా ఆ విగ్రహం అక్కడే ఉందని స్పష్టం చేస్తూ.. రాజకీయ ప్రయోజనాల కోసం భూమన ఇలాంటి అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. హిందువుల మనోభావాలను దెబ్బతీయడమే భూమన టార్గెట్ అని కూటమి నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో రెండుసార్లు టీటీడీ చైర్మన్‌గా పనిచేసిన భూమనకు ఈ విషయం తెలియదా అంటూ వారు ప్రశ్నించారు. ఈ వివాదంపై తిరుమలలో జరిగిన టీటీడీ పాలకమండలి సమావేశంలో తీవ్ర చర్చ జరిగింది. తప్పుడు ప్రచారాలు చేసేవారిపై క్రిమినల్ కేసులు పెడతామని, జైలుకు పంపిస్తామని టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు హెచ్చరించారు. ఇకపై టీటీడీ, శ్రీవారి భక్తుల మనోభావాలు దెబ్బతినేలా వ్యాఖ్యలు చేసినా, సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు చేసే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని టీటీడీ చైర్మన్ తీవ్రంగా హెచ్చరించారు. టీటీడీపై దుష్ప్రచారం చేస్తూ.. హిందువుల మనోభావాలను దేభతెస్తున్నారంటూ టీటీడీ డీఈఈ గోవిందరాజులు భూమన?పై అలిపిరి పోలీసులకు ఫిర్యాదు చేశారు.

# అవినాష్ రెడ్డికి ఉచ్చు..

కడప, సెప్టెంబర్ 18,వివేకానంద కేసు కొత్త మలుపు తిరుగుతోందా? ఈ కేసు దర్యాప్తు మళ్లీ మొదటికి వస్తుందా? అవినాష్‌రెడ్డికి కష్టాలు పొంచి ఉన్నాయా? సుప్రీంకోర్టు తీర్పుతో సునీత మళ్లీ పిటిషన్ దాఖలు చేసేందుకు రంగం సిద్ధమైంది. కింది కోర్టు టైమ్ బాండ్ విధించి ఈసారి విచారణకు ఆదేశిస్తుందా? అవుననే సంకేతాలు బలంగా వినిపిస్తున్నాయి. మాజీ మంత్రి వివేకానందరెడ్డి హత్య కేసు దర్యాప్తు మళ్లీ మొదటికి వచ్చినట్టు కనిపిస్తోంది. సుప్రీంకోర్టు ఆదేశాలతో సునీత రెండు వారాల్లో పూర్తి వివరాలతో సీబీఐ న్యాయస్థానంలో పిటిషన్ దాఖలు చేయనున్నారు. ఆమె పిటిషన్ దాఖలు చేసిన 8 వారాల్లోపు ట్రయల్ కోర్టు తన నిర్ణయాన్ని వెల్లడించనుంది. సునీత ప్రస్తావించబోయే అంశాలు బట్టి మళ్లీ సీబీఐ దర్యాప్తు కొనసాగించాలా? లేదా అనేది ఆధారపడి ఉంటుంది. ఒకవేళ న్యాయస్థానం సీబీఐ విచారణకు ఆదేశిస్తే అవినాష్‌రెడ్డి ఇబ్బందులు తప్పవని అంటున్నారు. ఈసారి అరెస్టు నుంచి



ఆయన్ని ఎవరూ కాపాడలేరని అంటున్నారు. సునీత బాధిత కుటుంబం కావడంతో ఆమెకు అనుకూలంగా తీర్పు రావచ్చని సునీత మద్దతుదారుల మాట. వివేకానంద కేసులో మళ్లీ సీబీఐ దర్యాప్తు అవసరమా? లేదా అన్నదానిపై క్లారిటీ ఇచ్చారు. మంగళవారం సుప్రీంకోర్టులో సీబీఐ వివరణ ఇచ్చింది. న్యాయస్థానం ఆదేశిస్తే విచారణ చేసేందుకు తాము సిద్ధమేనని తెలిపింది. సునీత పిటిషన్‌పై మెరిట్స్ ఆధారంగా విచారించి నిర్ణయాన్ని వెల్లడిస్తామని పేర్కొంది న్యాయస్థానం. ఈ క్రమంలో సునీత తరపు న్యాయవాది సిద్ధార్థలుథ్రా తన వాదనలు వినిపించారు. న్యాయస్థానానికి అందజేశారు. నిందితులకు బెయిల్ రద్దుతోపాటు మళ్లీ దర్యాప్తు కోరుతున్నట్లు అడ్వకేట్ వివరించారు. ఈ క్రమంలో సునీత లాయర్‌కు న్యాయమూర్తి పలు ప్రశ్నలు సంధించారు. మీ అప్లికేషన్‌పై నిర్ణయం తీసుకునే వరకు ముందుకు సాగదన్నారు. ట్రయల్ పూర్తి కావడానికి దశాబ్దం పడుతుందని వ్యాఖ్యానించారు. ఈ కేసు విచారణ ఆరునెలల్లో ముగిస్తే తాము ఏదో ఒకటి ఆలోచిస్తామన్నారు. చివరకు ఈ కేసు దర్యాప్తు సాగాలా? వద్దా అనే దానిపై నిర్ణయం తీసుకునే అధికారం మళ్లీ సీబీఐ కోర్టుకి అప్పగించింది. పిటిషన్ వేయడానికి రెండువారాలు, దానిపై నిర్ణయం చెప్పడానికి న్యాయస్థానానికి ఎనిమిది వారాలు గడువు ఇచ్చింది సుప్రీంకోర్టు. దీని తర్వాత అవినాష్ రెడ్డితోపాటు పలువురు నిందితుల బెయిల్ రద్దు పిటిషన్లపై అప్పుడు విచారణ చేస్తామని పేర్కొంది

# అమాత్య కోసం అయ్యన్న చూపులు

శ్రీకాకుళం, సెప్టెంబర్ 18,ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ అయ్యన్న పాత్రుడిని మంత్రివర్గంలోకి తీసుకోవాలన్న డిమాండ్ పార్టీ నేతల నుంచి ఎక్కువగా వినిపిస్తుంది. శాసనసభ స్పీకర్ గా ఆయన మంచి పదవిలోనే ఉన్నారు. అయితే స్పీకర్ పదవిలో కంటే అయ్యన్నపాత్రుడు మంత్రిపదవిలో ఉంటేనే పార్టీకి మంచిదన్న అభిప్రాయాలు తెలుగుదేశం పార్టీ సోషల్ మీడియా నుంచి టీడీపీ నాయకత్వానికి ఎక్కువగా అందుతున్నాయి. తెలుగుదేశ పార్టీ ఎప్పుడు అధికారంలోకి వచ్చినప్పటికీ ఉత్తరాంధ్ర జిల్లాల నుంచి అదీ విశాఖ ప్రాంతం కోటా కింద ఖచ్చితంగా అయ్యన్నపాత్రుడికి మంత్రి పదవి దక్కుతుంది. కానీ ఈసారి సీనియర్ నేతలకు అవకాశం దక్కకపోవడంతో అయ్యన్నను అవమానించడం ఇష్టలేని నాయకత్వం శాసనసభ స్పీకర్ గా ఎంపిక చేసింది. అయితే కూటమి ప్రభుత్వం ఏర్పాటయి పదిహేను నెలలు గడుస్తున్నప్పటికీ మంత్రులు పనితీరు సరిగా లేదని అధినాయకత్వం కూడా భావిస్తుంది. మంత్రి వర్గ సమావేశాల సందర్భంగా ప్రతి సారీ చంద్రబాబు నాయుడు మంత్రులను హెచ్చరిస్తున్నారు.

# రోజూ ఇదో చెంచా తింటే .. చిరుత పులిలా చెలరేగిపోతారు!



అవిసె గింజలు, చిన్నవిగా కనిపించే ఈ గింజలు, ఆరోగ్యానికి చేసే మేలు మాత్రం చాలా గొప్పది. వీటిలో ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్లు, ఫైబర్, లిగ్నాన్స్ వంటి పోషకాలు పుష్కలంగా ఉన్నాయి. అందుకే వీటిని సూపర్ ఫుడ్ అని కూడా అంటారు. అనేక రోగాలను తగ్గించే గుణాలు ఈ గింజల్లో ఉన్నాయి. రోజూ ఒక చెంచా అవిసె గింజల పొడిని తీసుకోవడం వలన మన శరీరానికి ఎన్నో విధాలుగా మేలు జరుగుతుంది. గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది: అవిసె గింజలలో ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్లు సమృద్ధిగా ఉంటాయి. ఇవి మన గుండె ఆరోగ్యాన్ని కాపాడడంలో కీలక పాత్ర పోషిస్తాయి. ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్లు రక్తంలో చెడు కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించి, మంచి కొలెస్ట్రాల్ స్థాయిలను పెంచుతాయి. దీనివల్ల రక్తనాళాలు ఆరోగ్యంగా ఉంటాయి, రక్తపోటు నియంత్రణలో ఉంటుంది, గుండె జబ్బులు వచ్చే ప్రమాదం తగ్గుతుంది.! జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది: అవిసె గింజలలో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఫైబర్ జీర్ణక్రియను మెరుగుపరచడంలో చాలా ముఖ్యమైనది. ఇది మలబద్ధకాన్ని నివారిస్తుంది, పేగు కదలికలను సులభతరం చేస్తుంది, జీర్ణవ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. అంతేకాకుండా, ఫైబర్ కడుపు నిండిన భావనను కలిగిస్తుంది, దీని వలన అతిగా తినడం తగ్గుతుంది, బరువు నియంత్రణలో కూడా సహాయపడుతుంది. రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రిస్తుంది: ఈ గింజలలోని ఫైబర్ రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది. ఫైబర్ ఆహారం నుండి చక్కెరను నెమ్మదిగా రక్తప్రవాహంలోకి విడుదల చేస్తుంది, దీని వలన రక్తంలో చక్కెర స్థాయిలు అకస్మాత్తుగా పెరగకుండా ఉంటాయి. ఇది మధుమేహం ఉన్నవారికి లేదా మధుమేహం వచ్చే ప్రమాదం ఉన్నవారికి చాలా ఉపయోగకరంగా ఉంటుంది. బరువు తగ్గడానికి సహాయపడుతుంది: అవిసె గింజలలో ఫైబర్ , ఆరోగ్యకరమైన కొవ్వులు ఉంటాయి. ఈ రెండూ బరువు తగ్గడానికి సహాయపడతాయి. ఫైబర్ కడుపు నిండిన భావనను కలిగిస్తుంది, దీని వలన తక్కువ ఆహారం తీసుకుంటాము. ఆరోగ్యకరమైన కొవ్వులు జీవక్రియను పెంచుతాయి . కొవ్వును కరిగించడంలో సహాయపడతాయి. అవిసె గింజలలో ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్లు, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి చర్మం , జుట్టు ఆరోగ్యానికి చాలా మేలు చేస్తాయి. ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్లు చర్మాన్ని తేమగా ఉంచుతాయి, పొడిబారకుండా చేస్తాయి . చర్మం మృదువుగా మరియు కాంతివంతంగా ఉండటానికి సహాయపడతాయి. యాంటీఆక్సిడెంట్లు చర్మాన్ని ఫ్రీ రాడికల్స్ నుండి రక్షిస్తాయి, వృద్ధాప్య ఛాయలను తగ్గిస్తాయి . చర్మ వ్యాధులను నివారిస్తాయి. అలాగే, అవిసె గింజలు జుట్టు పెరుగుదలను ప్రోత్సహిస్తాయి, జుట్టును బలంగా , ఆరోగ్యంగా ఉంచుతాయి. కీళ్ల నొప్పులు, ఆర్థరైటిస్ సమస్యలను తగ్గిస్తుంది. అవిసె గింజలలో ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్లు , లిగ్నాన్స్ ఉంటాయి. ఈ రెండింటికి శోథ నిరోధక లక్షణాలు ఉన్నాయి. ఇవి శరీరంలో మంటను తగ్గించడంలో సహాయపడతాయి. దీర్ఘకాలిక మంట అనేక ఆరోగ్య సమస్యలకు కారణమవుతుంది, అవిసె గింజలు దీన్ని నివారించడంలో సహాయపడతాయి. కీళ్ల నొప్పులు, ఆర్థరైటిస్ వంటి సమస్యలు ఉన్నవారికి అవిసె గింజలు చాలా ఉపయోగకరంగా ఉంటాయి. రోగనిరోధక శక్తిని పెంచుతుంది: అవిసె గింజలలో యాంటీఆక్సిడెంట్లు , పోషకాలు పుష్కలంగా ఉన్నాయి. ఇవి రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయపడతాయి. బలమైన రోగనిరోధక వ్యవస్థ వ్యాధులు , ఇన్ఫెక్షన్ల నుండి మనల్ని రక్షిస్తుంది. హార్మోన్ల సమతుల్యతను మెరుగుపరుస్తుంది: అవిసె గింజలలో లిగ్నాన్స్ ఉంటాయి. ఇవి ఫైటోఈస్ట్రోజెన్‌లు, ఇవి శరీరంలో ఈస్ట్రోజెన్ హార్మోన్ లాగా పనిచేస్తాయి. లిగ్నాన్స్ మహిళల్లో హార్మోన్ల సమతుల్యతను మెరుగుపరచడంలో సహాయపడతాయి, ముఖ్యంగా రుతుక్రమం ఆగిన తర్వాత వచ్చే సమస్యలను తగ్గించడంలో సహాయపడతాయి. క్యాన్సర్ నివారణకు సహాయపడుతుంది: అవిసె గింజలలో లిగ్నాన్స్ , యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. ఈ రెండింటికి క్యాన్సర్ నివారణ లక్షణాలు ఉన్నాయి. కొన్ని అధ్యయనాల ప్రకారం, అవిసె గింజలు రొమ్ము క్యాన్సర్, ప్రోస్టేట్ క్యాన్సర్, పెద్దప్రేగు క్యాన్సర్ వంటి కొన్ని రకాల క్యాన్సర్ల ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడతాయి. అయితే, ఈ విషయంలో మరింత పరిశోధన అవసరం. ఎలా తీసుకోవాలి: అవిసె గింజల పొడిని రోజుకు ఒక చెంచా తీసుకోవడం చాలా సులభం. మీరు దీన్ని వివిధ రకాలుగా తీసుకోవచ్చు. దీనిని స్మూతీలలో కలుపుకోవచ్చు. పెరుగు లేదా ఓట్‌మీల్‌లో కలిపి తీసుకోవచ్చు. సలాడ్‌లు లేదా కూరగాయలపై చల్లుకోవచ్చు. బేకింగ్ వంటకాల్లో ఉపయోగించవచ్చు. నేరుగా నీటితో కలిపి తీసుకోవచ్చు. అయితే అవిసె గింజలను ఎప్పుడూ వేయించకుండా లేదా వేడి చేయకుండా తీసుకోవాలి. వేడి చేస్తే వాటిలోని పోషకాలు తగ్గిపోతాయి. ఈ పొడిని నిల్వ చేయడానికి గాలి చొరబడని కంటైనర్‌లో రిఫ్రిజిరేటర్‌లో ఉంచాలి. అవిసె గింజల పొడిని తీసుకునేటప్పుడు తగినంత నీరు త్రాగాలి, ఎందుకంటే అవి ఫైబర్ అధికంగా కలిగి ఉంటాయి. మీరు ఏదైనా వైద్యపరమైన సమస్యలతో బాధపడుతుంటే లేదా మందులు వాడుతుంటే, అవిసె గింజల పొడిని తీసుకునే ముందు మీ వైద్యుడిని సంప్రదించడం మంచిది.

# పరగడుపున ఈ నీళ్లను తాగితే... షుగర్ తో పాటు వంద రోగాలకు స్వస్తి!

ఆరోగ్యమే మహాభాగ్యం అంటారు. ఆరోగ్యంగా ఉండాలి అనుకునేవారు ప్రతిరోజు మనకు ఆరోగ్యాన్ని ఇచ్చే దినుసులను గురించి తెలుసుకొని వాటిని ఉపయోగించాలి. అలా మనకు ఆరోగ్యాన్ని ఇచ్చే వాటిలో మెంతులు ఒకటి. మెంతులను రాత్రి నీళ్లలో నానబెట్టి తెల్లవారుజామున తాగితే అనేక అనారోగ్య సమస్యలు దూరమవుతాయి. మెంతులు మీ డయాబెటిస్ ను కంట్రోల్ చేస్తుంది. బరువు పెరగకుండా నిరోధిస్తుంది. మీ ఆకలిని అదుపులో ఉంచుతుంది. మలబద్ధకం వంటి సమస్యలను దూరం చేస్తుంది. మెంతి గింజల నీటితో ఆరోగ్యం ప్రతిరోజు ఒకటి నుంచి రెండు టీ స్పూన్ల మెంతి గింజలను రాత్రిపూట నానబెట్టి పరగడుపున తాగితే మీ జీవక్రియ వేగవంతం కావడమే కాకుండా రక్తంలో కొలెస్ట్రాల్ స్థాయిలు నియంత్రించేలా చేస్తుంది. ప్రతిరోజు ఉదయం పరగడుపున మెంతి గింజల నీళ్లను తాగితే జీర్ణ క్రియ మెరుగుపడుతుంది. ఫైబర్ జీర్ణవ్యవస్థలోని ఆహార కదలికలను ప్రోత్సహించడంతోపాటు మలబద్ధకాన్ని నివారిస్తాయి. బరువును తగ్గించే మెంతి గింజల నీళ్ళు రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడమే కాకుండా డయాబెటిస్ ను కంట్రోల్ లో ఉంచుతుంది. మెంతి గింజల నీరు కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గిస్తుంది .మెంతి గింజలలో ఉండే ఫైబర్ చెడు కొలెస్ట్రాల్ ను తగ్గించడానికి, గుండె జబ్బులను నివారించడానికి ఉపయోగపడుతుంది. మెంతి గింజల నీళ్లు మన బరువును తగ్గించడానికి ఎంతగానో దోహదం చేస్తుంది. ఇది మనకు కడుపు నిండిన భావనను కలిగించి అధిక ఆహారం తీసుకోకుండా చేస్తుంది. మెంతి గింజల నీళ్లతో రోగ నిరోధక శక్తి మెంతి గింజల నీళ్లు చర్మ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. మెంతి గింజలలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు మన చర్మ ఆరోగ్యాన్ని మెరుగుపరచడంతో పాటు మొటిమలు లేదా మచ్చలను తగ్గించడంలో సహాయ పడతాయి. మెంతి గింజల నీళ్లు రోగ నిరోధక శక్తిని పెంచడంతోపాటు, శరీరం ఇన్ఫెక్షన్లతో పోరాడే సామర్థ్యాన్ని పెంచుతాయి. ఇది నొప్పులను, వాపులను తగ్గిస్తుంది. ఆర్థరైటిస్ వంటి లక్షణాలను తగ్గించడానికి కూడా మెంతి గింజల నీళ్లు ఉపయోగపడతాయి. మెంతి గింజల నీళ్ళతో జుట్టుకు ఆరోగ్యం మెంతి గింజలు నీళ్లు గుండె ఆరోగ్యాన్ని ప్రోత్సహిస్తాయి. మహిళలలో రుతు సమస్యలను తగ్గిస్తాయి. జుట్టు పెరుగుదలకు మెంతి గింజల నీళ్లు ఉపయోగపడతాయి. మెంతి గింజలు ప్రోటీన్, నికోటినిక్ ఆమ్లానికి మంచి మూలం. ఇవి జుట్టు ఆరోగ్యానికి మేలు చేస్తాయి. మెంతి గింజల నీళ్లు తాగడం వల్ల ఇది జుట్టు పెరుగుదలకు దోహదం చేస్తుంది. జుట్టు రాలడాన్ని తగ్గిస్తుంది.




# ఈ మసాలా దినుసులతో కలిగే ఆరోగ్య ప్రయోజనాలు అన్నీ ఇన్నీ కావు!




మన నిత్యజీవితంలో ఉపయోగించే మసాలా దినుసులు మనకు ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలను చేకూరుస్తాయి అనే విషయం ప్రతి ఒక్కరికి ఖచ్చితంగా తెలుసుకోవాలి. మసాలా దినుసులను మనం వివిధ రకాల వంటకాలలో సువాసనను, రుచిని పెంచడానికి ఉపయోగిస్తూ ఉంటాం. అయితే అటువంటి మసాలా దినుసులు మనకు కావాల్సిన ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు దాగున్నాయి .అవి మన శరీరానికి ఆరోగ్యాన్ని ఇస్తున్నాయి. వాటి గురించి ప్రస్తుతం తెలుసుకుందాం. లవంగాలు లవంగాలలో యాంటీ ఫంగల్ లక్షణాలు ఉంటాయి. లవంగాలు వంటల రుచిని పెంచడమే కాకుండా జలుబు, దగ్గు, పంటి నొప్పి వంటి సమస్యలకు ఎంతో బాగా పనిచేస్తాయి. లవంగాలను ఆహారంలో భాగంగా చేసుకోవడం వల్ల మన జీర్ణక్రియ, అజీర్ణం, గ్యాస్ సమస్యలు తగ్గుతాయి. రోగనిరోధక శక్తి పెరుగుతుంది. రక్తంలో చక్కెర స్థాయిలను లవంగాలు నివారిస్తాయి. యాలుకలు వివిధ వంటకాలలో ఉపయోగించే యాలకులు మనకు ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలను కలిగిస్తాయి. యాలుకలను ఆహారంలో భాగంగా చేసుకోవడం వల్ల అధిక రక్తపోటు నియంత్రించబడుతుంది. డిప్రెషన్ ను తగ్గించడానికి యాలుకలు ఎంతో ఉపయోగపడతాయి. యాలకులు జీర్ణక్రియను మెరుగుపరిచి జీర్ణ సంబంధిత సమస్యలకు పరిష్కారంగా ఉంటాయి. ఒత్తిడిని, ఆందోళనను తగ్గించడంలో యాలుకలు ఎంత బాగా ఉపయోగపడతాయి. దాల్చిన చెక్క దాల్చిన చెక్క మనకు ఆరోగ్యాన్ని ఇవ్వడానికి ఎంతగానో దోహదం చేస్తుంది. గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. చర్మ ఆరోగ్యాన్ని, మెదడు పనితీరును మెరుగుపరుస్తుంది. జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. అధిక రక్తపోటును తగ్గిస్తుంది. డయాబెటిస్ తగ్గించడానికి కూడా ఎంతగానో దోహదం చేస్తుంది. దాల్చిన చెక్కలో మన చర్మానికి ఆరోగ్యాన్నిచ్చే గుణాలు కూడా ఉన్నాయి. మన శరీరంలో చెడు కొలెస్ట్రాల్ ను తగ్గిస్తాయి. బిర్యానీ ఆకు బిర్యానీ ఆకు మన శరీరంలో వ్యాధి నిరోధక శక్తిని పెంచుతుంది. ఇది యూరినరీ ట్రాక్ ఇన్ఫెక్షన్ లను నివారిస్తుంది. చర్మ ఆరోగ్యాన్ని కూడా బిర్యానీ ఆకు మెరుగుపరుస్తుంది. డయాబెటిస్ ను ఒత్తిడిని తగ్గిస్తుంది. జీర్ణ వ్యవస్థను బలోపేతం చేస్తుంది. కడుపునొప్పి, తలనొప్పి, జలుబు వంటి వాటికి ఎంతో బాగా ఉపయోగపడుతుంది. బిర్యానీ ఆకులో మన శరీరానికి కావాల్సిన ఎన్నో పోషకాలు ఉంటాయి.


# డయాబెటిస్ రోగులు పుచ్చకాయ తింటే ప్రాణాలకే ప్రమాదమా?

పుచ్చకాయ వేసవి కాలంలో చాలా మందికి ఇష్టమైన పండు, ఇది రుచికరమైనది మాత్రమే కాకుండా ఆరోగ్య ప్రయోజనాలను కూడా కలిగి ఉంటుంది. అయితే, డయాబెటిస్ ఉన్నవారు పుచ్చకాయ తినడం గురించి జాగ్రత్తగా ఉండాలి, ఎందుకంటే ఇది రక్తంలో చక్కెర స్థాయిలను ప్రభావితం చేస్తుంది. డయాబెటిస్ ఉన్నవారు పుచ్చకాయ తినవచ్చా లేదా అనేది తెలుసుకోవడానికి, పుచ్చకాయ యొక్క పోషక విలువలు, గ్లైసెమిక్ సూచిక మరియు గ్లైసెమిక్ లోడ్ గురించి తెలుసుకోవడం ముఖ్యం. పుచ్చకాయలో పోషక విలువలు: పుచ్చకాయలో నీరు ఎక్కువగా ఉంటుంది, దాదాపు 92% నీరు ఉంటుంది. కేలరీలు తక్కువగా ఉంటాయి. విటమిన్లు, ఖనిజాలు కూడా ఉన్నాయి. దీనిలో విటమిన్ సి, ఎ, పొటాషియం, మెగ్నీషియం, లైకోపీన్ వంటి పోషకాలు ఉన్నాయి. దీనిలోని విటమిన్ ఎ రోగనిరోధక శక్తికి, చర్మ ఆరోగ్యానికి అవసరమైన యాంటీఆక్సిడెంట్. దీనిలోని పొటాషియం రక్తపోటును నియంత్రించడానికి , గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి అవసరం. పుచ్చకాయలో ఉండే లైకోపీన్ యాంటీఆక్సిడెంట్, ఇది గుండె జబ్బులు , కొన్ని రకాల క్యాన్సర్ల ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడుతుంది. చూస్తేనే వాంతులు ఖాయం పుచ్చకాయతో ఆరోగ్య ప్రయోజనాలు: మితంగా తిన్నప్పుడు పుచ్చకాయ డయాబెటిస్ ఉన్నవారికి కొన్ని ఆరోగ్య ప్రయోజనాలను కలిగి ఉంటుంది. దీనిలో నీరు ఎక్కువగా ఉంటుంది, ఇది డయాబెటిస్ ఉన్నవారికి ముఖ్యమైనది, ఎందుకంటే వారు నిర్జలీకరణానికి గురయ్యే ప్రమాదం ఉంది. దీనిలోని విటమిన్ సి , లైకోపీన్ వంటి యాంటీఆక్సిడెంట్లు ఉన్నాయి, ఇవి కణాలను నష్టం నుండి రక్షించడంలో సహాయపడతాయి. పుచ్చకాయలో విటమిన్ ఎ, పొటాషియం , మెగ్నీషియం వంటి విటమిన్లు , ఖనిజాలు ఉన్నాయి, ఇవి మొత్తం ఆరోగ్యానికి అవసరం. దీనిలోని ఫైబర్ తక్కువగా ఉన్నప్పటికీ, ఇది ఇప్పటికీ కొంత ఫైబర్‌ను అందిస్తుంది, ఇది రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో మరియు జీర్ణక్రియను మెరుగుపరచడంలో సహాయపడుతుంది. । గ్లైసెమిక్ సూచిక: గ్లైసెమిక్ సూచిక (ఉఎ) అనేది ఒక ఆహారం రక్తంలో చక్కెర స్థాయిలను ఎంత త్వరగా పెంచుతుందో కొలిచే సంఖ్య. అధిక ఉఎ ఆహారాలు రక్తంలో చక్కెర స్థాయిలను త్వరగా పెంచుతాయి, అయితే తక్కువ ఉఎ ఆహారాలు రక్తంలో చక్కెర స్థాయిలను నెమ్మదిగా పెంచుతాయి. గ్లైసెమిక్ లోడ్ అనేది ఆహారంలోని పరిమాణం మరియు ఉఎ రెండింటినీ పరిగణలోకి తీసుకునే సంఖ్య. ఉఒ అనేది రక్తంలో చక్కెర స్థాయిలపై ఒక ఆహారం యొక్క మొత్తం ప్రభావాన్ని మరింత ఖచ్చితంగా అంచనా వేస్తుంది. డయాబెటిస్ రోగులు పుచ్చకాయ తింటే: డయాబెటిస్ ఉన్నవారు పుచ్చకాయ తినవచ్చా లేదా అనేది వారి వ్యక్తిగత ఆరోగ్య పరిస్థితి , రక్తంలో చక్కెర స్థాయిలపై ఆధారపడి ఉంటుంది. సాధారణంగా, డయాబెటిస్ ఉన్నవారు పుచ్చకాయను మితంగా తినవచ్చు. పుచ్చకాయలో చక్కెర ఎక్కువగా ఉన్నప్పటికీ, దానిలో ఫైబర్ , నీరు కూడా ఉన్నాయి, ఇవి చక్కెర శోషణను నెమ్మదిస్తాయి . రక్తంలో చక్కెర స్థాయిలు త్వరగా పెరగకుండా నిరోధిస్తాయి. ఇతర ఆహారాలతో కలిపితింటే?: అయితే, డయాబెటిస్ ఉన్నవారు పుచ్చకాయను తినేటప్పుడు కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. పుచ్చకాయను చిన్న భాగాలలో తినడం ముఖ్యం. ఒక కప్పు పుచ్చకాయలో దాదాపు 15 గ్రాముల కార్బోహైడ్రేట్లు ఉంటాయి. పుచ్చకాయను ప్రోటీన్ , ఆరోగ్యకరమైన కొవ్వులు కలిగిన ఇతర ఆహారాలతో కలిపి తినడం రక్తంలో చక్కెర స్థాయిలు త్వరగా పెరగకుండా నిరోధించడంలో సహాయపడుతుంది. మీరు పుచ్చకాయను గింజలు, విత్తనాలు లేదా పెరుగుతో తినవచ్చు. రక్తంలో చక్కెర స్థాయిలను పర్యవేక్షించడం: పుచ్చకాయ తిన్న తర్వాత రక్తంలో చక్కెర స్థాయిలను పర్యవేక్షించడం ముఖ్యం, అది మీ రక్తంలో చక్కెర స్థాయిలను ఎలా ప్రభావితం చేస్తుందో తెలుసుకోవడానికి. డయాబెటిస్ ఉన్నవారు పుచ్చకాయ తినడం గురించి సందేహాలు ఉంటే, వైద్యుడు లేదా డైటీషియన్‌ను సంప్రదించడం మంచిది. వారు మీ వ్యక్తిగత ఆరోగ్య పరిస్థితికి అనుగుణంగా సరైన సలహా ఇవ్వగలరు. డయాబెటిస్ ఉన్నవారు పుచ్చకాయను మితంగా తినవచ్చు. పుచ్చకాయలో చక్కెర ఎక్కువగా ఉన్నప్పటికీ, దానిలో ఫైబర్ మరియు నీరు కూడా ఉన్నాయి, ఇవి చక్కెర శోషణను నెమ్మదిస్తాయి . రక్తంలో చక్కెర స్థాయిలు త్వరగా పెరగకుండా నిరోధిస్తాయి. అయితే, డయాబెటిస్ ఉన్నవారు పుచ్చకాయను తినేటప్పుడు భాగం నియంత్రణను పాటించాలి. రక్తంలో చక్కెర స్థాయిలను పర్యవేక్షించాలి.






# మౌళికి మరో బంపరాఫర్



: సినీ ఇండస్ట్రీలో బ్యాక్ గ్రౌండ్ అనేది ఎంట్రీ వరకే పనికొస్తుంది తప్పించి ఆ తర్వాత సొంత టాలెంట్ లేకపోతే వాళ్లని ఆడియన్స్ ఎంకరేజ్ చేయరు. టాలెంట్ ఉంటే కాస్త లేటైనా సరే స్టార్లుగా మారొచ్చని ఇప్పటికే ఎంతోమంది ప్రూవ్ చేశారు. టాలెంట్ ఎవరి సొత్తూ కాదు అని అదేదో పాటలో ఉన్నట్టు మంచి కథ, దాన్ని ఆడియన్స్ వరకు తీసుకెళ్లే టాలెంట్ ఉంటే ఎవరైనా సక్సెస్ అవొచ్చు. మిరాయ్ తో సూపర్ సక్సెస్ ఇదే విషయాన్ని చెప్తున్నారు మంచు మనోజ్. మోహన్ బాబు కొడుకుగా ఇండస్ట్రీలోకి అడుగుపెట్టిన మనోజ్, ఆ తర్వాత తనకంటూ సొంత గుర్తింపు తెచ్చుకున్నారు. కానీ కొంత కాలంగా మనోజ్ కెరీర్ ఫామ్ లో లేదు. రీసెంట్ గా మిరాయ్ సినిమాతో మంచి సక్సెస్ ను అందుకున్న మనోజ్, మిరాయ్ సక్సెస్‌మీట్ కొన్ని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. సక్సెస్ అవాలంటే స్టార్ల కొడుకులే కానక్కర్లేదు టాలీవుడ్ లో రీసెంట్ గా సక్సెస్ అయిన సినిమాల గురించి మాట్లాడుతూ లిటిల్ హార్ట్స్ సక్సెస్ గురించి ప్రస్తావించారు మనోజ్. ఇండస్ట్రీలో హీరోగా నిలదొక్కుకోవాలంటే చిరంజీవి, మోహన్ బాబు కొడుకులే కానక్కర్లేదని, మంచి టాలెంట్, కష్టపడే తపన ఉండే ఎవరైనా సక్సెస్ అవొచ్చని రీసెంట్ గా లిటిల్ హార్ట్స్ మూవీతో యూట్యూబర్ మౌళి నిరూపించాడని మనోజ్ ప్రశంసించారు. అక్కడితో ఆగకుండా నీ సినిమాలో ఎప్పుడైనా విలన్ పాత్ర ఉంటే నేను తప్పకుండా చేస్తానని మౌళికి మీడియా ముఖంగా బంపరాఫర్ ఇచ్చారు మంచు మనోజ్. మిరాయ్ మూవీ సక్సెస్ విషయంలో ఎమోషనల్ అయిన మనోజ్, సినిమా చూశాక తన తల్లి తనను హగ్ చేసుకుని ఎమోషనల్ అవడంతో పాటూ మహావీర్ లామా క్యారెక్టర్ లో నా బిడ్డ అదరగొట్టాడని చెప్పడమే తనకు దక్కిన పెద్ద కాంప్లిమెంట్ అని చెప్పారు మనోజ్. రాజాసాబ్ రికార్డులు తిరగరాస్తుంది ఈ మధ్య ఆడియన్స్ థియేటర్లకు రావడం లేదనే అపోహ జనాల్లో బాగా ఉండిపోయిందని, కానీ మంచి కంటెంట్ తో వస్తే తెలుగు ఆడియన్స్ ఎప్పుడూ ఎంకరేజ్ చేస్తారని చెప్పిన మనోజ్, టి.జి విశ్వప్రసాద్ లాంటి మంచి నిర్మాతను తానెప్పుడూ చూడలేదని, సినిమా కోసం ఆయన ఏమైనా చేస్తారని, ప్రభాస్ హీరోగా రాబోయే రాజా సాబ్ రికార్డులు తిరగరాస్తుందని చెప్పారు. తన నెక్స్ట్ మూవీగా డేవిడ్ రెడ్డి రానుందని, ఆ తర్వాత అబ్రహం లింకన్, రక్షక్ సినిమాలు చేస్తున్నట్టు మనోజ్ వెల్లడించారు.

# కళ్లు చూసి ఎగతాళి చేశారు.. కానీ ఇప్పుడు..



: మనిషి అన్న తర్వాత లోపాలు సహజం. అయితే కొన్ని లోపాలకు భగవంతుడు పుట్టుకతోనే ఇస్తే మరికొన్ని మాత్రం మనం చేతులారా చేసుకుంటే వస్తాయి. ఆ లోపాలను చూసి కొందరు ఎగతాళి చేస్తూ ఉంటారు. ఫేమస్ డ్యాన్స్ మాస్టర్ గా పేరు సంపాదించుకున్న శాండీ మాస్టర్ ను కూడా అలానే గేలి చేశారట. తన కళ్లను చూసి డెత్ గోట్ ఐస్ అంటూ ఏడిపించేవారని చెప్పారు శాండీ. కళ్లను చూసి ఏడిపించారు లియో, లోక, తాజాగా కిష్కింధపురి సినిమాల్లో విభిన్న పాత్రల్లో విలన్ గా నటించి అందరి దృష్టిని ఎట్రాక్ట్ చేసిన శాండీ మాస్టర్ రీసెంట్ గా తన జర్నీ గురించి ఇంట్రెస్టింగ్ విషయాలను బయటపెట్టారు. అందరూ ఏడిపించిన ఆ కళ్ల వల్లే తాను ఇవాళ ఈ స్థాయిలో ఉన్నానని, ఆ కళ్లు చూసే లోకేష్ కనగరాజ్ తనకు లియోలో సైకో క్యారెక్టర్ ను ఆఫర్ చేశారని అన్నారు. స్క్రీన్ పై చూసి అంతా షాకయ్యారు లియో సినిమా తర్వాత తనకు సైకో క్యారెక్టర్లు ఎక్కువగా వస్తున్నాయని, ఆ సినిమా లేకపోతే కిష్కింధపురిలో ఛాన్స్ వచ్చేది కాదని చెప్పారు. కౌశిక్ తన క్యారెక్టర్ ను డిజైన్ చేసిన విధానం ఎంతో ఎగ్జైట్ చేసిందని, అందుకే ఆ క్యారెక్టర్ ను రిలీజ్ వరకు సీక్రెట గా ఉంచామని, రిలీజయ్యాక స్క్రీన్ పై తనను అలా చూసి ఆడియన్స్ ఆశ్చర్యపోయారని చెప్పారు శాండీ. విశ్వవ పుత్ర గా మెప్పించిన శాండీ కిష్కింధపురిలో విశ్వవ పుత్ర అనే దెయ్యం పాత్రలో నటించిన శాండీకి అందరి నుంచి మంచి ప్రశంసలు వస్తున్నాయి. విశ్వవపుత్ర క్యారెక్టర్ చేయడం అంత ఈజీ కాదు. అంగవైకల్యం ఉన్నట్టు కనిపించాలి, ప్రతీ సీన్ లోనూ తన పాత్రకు గూని ఉన్నట్టు చూపించాలి. అయినప్పటికీ ఆ పాత్రను ఎంతో ఈజ్ తో చేసి అందరినీ మెప్పించారు. రూ. 100, 150 కోసం డ్యాన్స్ చేశా తాను ఈ పొజిషన్ రావడానికి ఎంతో కష్టపడ్డానని, చిన్నప్పుడు రూ.100, రూ.150 కోసం గుళ్లల్లో, పెళ్లిళ్లలో డ్యాన్సులు వేశానని చెప్పిన శాండీ ప్రస్తుతం తన ఫోకస్ అంతా యాక్టింగ్ పైనే ఉందని, ప్రస్తుతం పా. రంజిత్ నిర్మాణంలో హీరోగా ఓ సినిమాను చేస్తున్నానని, మలయాళంలో కథనార్ లో విలన్ రోల్ చేస్తున్నానని చెప్పారు. అలా అని డ్యాన్స్ ను వదిలేయడం లేదని, రెండింటిని బ్యాలెన్స్ చేసన్తూ కెరీర్ లో ముందుకెళ్లాలనుకుంటున్నట్టు శాండీ చెప్పారు.



# ఓజి కంప్లీట్ యాక్షన్ మూవీ కాదు

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హీరోగా టాలీవుడ్ యంగ్ టాలెంట్ సుజిత్ దర్శకత్వంలో తెరకెక్కిన గ్యాంగ్‌స్టర్ డ్రామా ఓజి. ప్రియాంక అరుళ్ మోహన్ హీరోయిన్. అనౌన్స్‌మెంట్ నుంచే ఓజి పై అందరికీ మంచి అంచనాలున్నాయి. ఇమ్రాన్ హష్మీ విలన్ గా నటిస్తున్న ఈ సినిమా సెప్టెంబర్ 25న ప్రేక్షకుల ముందుకు రానుంది. రిలీజ్ దగ్గర పడుతున్న నేపథ్యంలో చిత్ర యూనిట్ ప్రమోషన్స్ ను మొదలుపెట్టింది. ఓజిలో యాక్షన్ ను మించి ఫ్యామిలీ డ్రామా ప్రమోషన్స్ లో భాగంగా మీడియా ముందుకొచ్చిన హీరోయిన్ ప్రియాంక, సినిమా గురించి, పవన్ తో స్క్రీన్ షేర్ చేసుకున్న అనుభవం గురించి పలు ఇంట్రెస్టింగ్ విషయాలను వెల్లడించారు. ఇదిలా ఉంటే ఓజి సినిమాను అనౌన్స్ చేసినప్పటి నుంచే ఇదొక స్టైలిష్ గ్యాంగ్‌స్టర్ డ్రామా అని ఎంతో హైప్ ఇచ్చుకుంటూ వస్తున్న సంగతి తెలిసిందే. అయితే ఓజి సినిమా కేవలం గ్యాంగ్‌స్టర్ యాక్షన్ డ్రామా మాత్రమే కాదని, ఇందులో యాక్షన్ ను మించి ఫ్యామిలీ డ్రామా ఉంటుందని చెప్పి అందరికీ షాకిచ్చారు.‾ పవన్ కళ్యాణ్ తో స్క్రీన్ షేర్ చేసుకోవడం నా అదృష్టం ఫ్యామిలీ డ్రామా చుట్టూ యాక్షన్ ఓ పార్ట్ లా ఉంటుంది తప్పించి, ఓజి కంప్లీట్ యాక్షన్ డ్రామా కాదని ప్రియాంక చెప్పారు. సినిమాలో ఓజాస్ లైఫ్ ను మలుపు తిప్పే కణ్మణి పాత్రలో కనిపిస్తానని చెప్పిన ప్రియాంక, ఇప్పటివరకు తాను చేసిన పాత్రల్లో ఈ క్యారెక్టర్ తనకెంతో స్పెషల్ అని, పవన్ తో కలిసి స్క్రీన్ షేర్ చేసుకునే ఛాన్స్ రావడం ప్రతీ రోజూ అదృష్టంగానే భావిస్తానని ఆమె చెప్పారు. ఇప్పుడు పవన్ మరింత బాధ్యతగా ఉంటున్నారు ఓజి కోసం రెండున్నరేళ్లుగా వర్క్ చేస్తున్నానని చెప్పిన ప్రియాంక, ఎలక్షన్స్ లో గెలవక ముందు పవన్ ఎప్పుడు చూసినా సెట్ లో కూడా ఏదోకటి ఆలోచిస్తూనే ఉండేవారని, అస్సలు ఖాళీగా ఉండేవారు కాదని, పార్టీకి సంబంధించిన ఎవరితోనైనా మాట్లాడటం, లేదంటే పుస్తకాలు చదవడం లాంటివో చేసేవారని, ఎలక్షన్స్ లో గెలిచి డిప్యూటీ సీఎం అయ్యాక ఆయన సంతోషంగా, ప్రశాంతంగా మరింత బాధ్యతగా కనిపిస్తున్నారని, గతంతో పోలిస్తే ఇప్పుడు కాస్త నవ్వుతున్నారని, అంత పెద్ద స్థాయిలో ఉన్నా ఆయనెప్పుడూ సింపుల్ గానే ఉంటారని, నిత్యం ప్రజల గురించే ఆలోచిస్తుంటారని ప్రియాంక తెలిపారు. పవన్ క్రేజ్ ను ఊహించలేకపోయా పవన్ కళ్యాణ్ కు మంచి క్రేజ్ ఉందనే విషయం తనకు ముందే తెలుసని, కానీ ఆ క్రేజ్ ఈ స్థాయిలో ఉంటుందని తనకు తెలియదని, ఆయనతో కలిసి జర్నీ చేయడం మొదలుపెట్టాకే అసలు విషయం తెలిసిందని, ఎంత క్రేజ్, స్టార్‌డమ్, ఫేమ్ ఉన్నా ఆయన మాత్రం చాలా సింపుల్ గా ఉండటానికే ఇష్టపడుతూ, అందరినీ ఒకేలా చూస్తారని, అప్పుడప్పుడు ఆయన ఒక్కరే కూర్చుని ఉన్నప్పుడు పక్కకెళ్లి కూర్చునేదాన్నని, ఆ టైమ్ లో తనకు పుస్తకాల గురించి, పాలిటిక్స్ గురించి చెప్పేవారని ఆయన ఆన్ స్క్రీన్ పైనే కాదు, ఆఫ్ స్క్రీన్ లోనూ హీరోనే అని ప్రియాంక తన అభిమానాన్ని చాటుకున్నారు.

# మరోసారి విజయ్ హాలీవుడ్ టచ్.. ఈసారైనా సక్సెస్ అవుతాడా?



విజయ్ దేవరకొండను కింగ్డమ్ సినిమా నిరాశ పర్చింది. తొలుత సినిమాకు మంచి రెస్పాన్స్ వచ్చినా లాంగ్ రన్ లో నిలదొక్కుకోలేకపోయింది. దీంతో సరైన హిట్ కోసం విజయ్ ఇంకా ఎదురు చూడాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఆయన తన తదుపరి సినిమాపైనే ఆశలన్నీ పెట్టుకున్నారు. ప్రస్తుతం విజయ్ ప్రముఖ దర్శకుడు రాహుల్ సంకృత్యాన్ తో ఓ సినిమా చేస్తున్నారు. ఇది ఎఆ 14 ప్రాజెక్ట్ టైటిల్ తో పాన్ ఇండియా లెవెల్ లో తెరకెక్కుతుంది. మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌పై ఈ సినిమా రూపొందుతోంది. నేషనల్ క్రష్ రష్మిక మంధన్నా హీరోయిన్ గా నిటిస్తుంది. టాలీవుడ్ లో వీళ్లది జోడీ సెన్సేషల్ జోడీ కావడంతో సినిమాపై హైప్ ఉంది. అయితే ఇంకో విషయం ప్రస్తుతం ఆసక్తిని రేపుతోంది. అదేంటంటే, హాలీవుడ్ స్టార్ ఆర్నాల్డ్ వోస్లూ ఈ సినిమాలో విలన్ పాత్రలో కనిపించనుండడమే! హాలీవుడ్‌లో ది మమ్మీ సిరీస్ ద్వారా పాపులారిటీ తెచ్చుకున్న ఆర్నాల్డ్ వోస్లూ.. ఈ చిత్రంతో టాలీవుడ్ లో తన అరంగేట్రం చేయబోతున్నారు. ఈ సినిమా కథలో విజయ్ దేవరకొండ డైనమిక్ రోల్ లో కనిపించబోతున్నారు. రాహుల్ సంకృత్యాన్ తన స్టోరీ టెల్లింగ్ తో సినిమాకు ప్రత్యేక ఆకర్షణను తీసుకురావడం, అలాగే హాలీవుడ్ స్టార్ ఆర్నాల్డ్ తో కలిసి స్క్రీన్ షేర్ చేయడం ఈ సినిమాకు గ్లోబల్ లెవెల్ లో మార్కెట్ అయ్యే ఛాన్స్ ఉంది. దీంతో ఈ సినిమాపై సోషల్ మీడియాలో ప్రస్తుతం భారీ హైప్ క్రియేట్ అయ్యింది. విజయ్ ఫ్యాన్స్ కూడా ఈ సినిమాకు గ్లోబల్ మార్కెట్ లో మంచి రెస్పాన్ ఉంటుందని భావిస్తున్నారు. అంతేకాకుండా ఈ ప్రాజెక్ట్ ఇండియన్ సినిమా స్కేల్ ను మరింత పెంచడంలో కీలకంగా మారవచ్చని టాలీవుడ్ వర్గాలు భావిస్తున్నాయి. ప్రస్తుతం ఈ ప్రాజెక్ట్ హైదరాబాద్ లో షూటింగ్ జరుపుకుంటుంది. కాగా, విజయ్ కు సరైన హిట్ పడక చాలా కాలం అయ్యింది. గతంలో ఎన్నో అంచనాలతో వచ్చిన లైగర్, వరల్డ్ ఫేమల్ లవర్, ఖుషి. ఫ్యామిలీ స్టార్ అన్ని సినిమాలు బాక్సాఫీస్ వద్ద డీలా పడ్డాయి. కింగ్డమ్ ఫర్వాలేదనిపించినా.. ఆశించిన స్థాయి విజయం అయితే కాదు. మరి పాన్‌ఇండియా రేంజ్ లో తెరకెక్కుతున్న ఈ ప్రాజెక్ట్ విజయ్ ను నిలబెడుతుందా లేదా అనేది చూడాలి.

# హిట్ కాంబో బ్యాండ్ మేళం వాయిస్తున్నారు..!

ఒక సినిమా హిట్ పడితే ఆ కాంబోకి ఎంత క్రేజ్ వస్తుందో అందరికీ తెలిసిందే. అది స్టార్స్ మాత్రమే కానక్కర్లేదు. యంగ్ పెయిర్ కి కూడా అదే రేంజ్ క్రేజ్ ఉంటుంది. రీసెంట్ గా కోర్ట్ సినిమాతో సూపర్ హిట్ జోడీగా పాపులర్ అయ్యారు. హర్ష్ రోషన్, శ్రీదేవి. నాని నిర్మాతగా రామ్ జగదీష్ డైరెక్షన్ లో తెరకెక్కిన కోర్ట్ సినిమా సూపర్ హిట్ అయ్యింది. ఈ సినిమాలో హర్ష్, శ్రీదేవి జోడీ కూడా అదిరిపోయింది. కథలెన్నో చెప్పారు కవితల్ని రాశారంటూ ఇద్దరి ప్రేమకథకు ఆడియన్స్ ఆమోదం తెలిపారు. బ్యాండ్ మేళం ఫస్ట్ గ్లింప్స్.. కోర్ట్ సినిమా కథ వేరు కానీ అందులో ఈ యువ జంట తమకు స్కోప్ ఉన్నంత వరకు ఇంప్రెస్ చేసింది. ఆ సినిమా ఎలాగు హిట్ అయ్యింది కాబట్టి అదే హిట్ పెయిర్ తో మరో సినిమా చేస్తున్నారు. కోనా ఫిల్మ్ కార్పొరేషన్ బ్యానర్ లో మ్యాంగో మాస్ మీడియా సమర్పణలో బ్యాండ్ మేళం సినిమా వస్తుంది. ఈ సినిమాను కావ్య, శ్రీవ్య నిర్మిస్తున్నారు. సినిమాను సతీష్ జువ్వాజీ డైరెక్ట్ చేస్తున్నారు. బ్యాండ్ మేళం సినిమా ఫస్ట్ గ్లింప్స్ రిలీజ్ చేశారు మేకర్స్. కోర్ట్ సినిమాలో ఇద్దరి పాత్రలకు భిన్నంగా ఇద్దరు బ్యాండ్ మేళంలో యువ ప్రేమికులుగా కనిపిస్తున్నారు. ఈ సినిమా ఫస్ట్ గ్లింప్స్ ఇంప్రెస్ చేసింది. సినిమాకు విజయ్ బుల్గానిన్ మ్యూజిక్ అందిస్తున్నారు. కోర్ట్ సినిమాకు ఈ జంటకు ఆయనే అదిరిపోయే సాంగ్ ఇచ్చాడు. ఇప్పుడు అతనే మళ్లీ ఈ బ్యాండ్ మేళం సినిమాకు పనిచేస్తున్నారు. కోనా వెంకట్ ప్రొడక్షన్ నుంచి కొద్దిపాటి గ్యాప్ తర్వాత వస్తున్న సినిమా ఇది. బ్యూటిఫుల్ లవ్ స్టోరీగా.. సూపర్ హిట్ జోడీ కాబట్టి స్టోరీ, స్క్రీన్ ప్లే ఏమాత్రం ఆసక్తికరంగా ఉన్నా కూడా సినిమా సక్సెస్ అవుతుంది. ఈమధ్య యువ నటులు తమ సత్తా చాటుతున్నారు. క్యూట్ లవ్ స్టోరీస్ తో వాళ్లు చేస్తున్న హంగామా ఒక రేంజ్ లో ఉంది. కోర్ట్ తో హర్ష్ రోషన్, శ్రీదేవి జోడీ సూపర్ పాపులర్ కాగా ఆ జంట కలిసి చేస్తున్న బ్యాండ్ మేళం కూడా సంథింగ్ స్పెషల్ గా ఉండబోతుంది. బ్యాండ్ మేళం సినిమా ఒక బ్యూటిఫుల్ లవ్ స్టోరీగా రాబోతుంది. రిలీజ్ చేసిన గ్లింప్స్ లో హీరో, హీరోయిన్ ఇద్దరు తెలంగాణా యాసలో మాట్లాడుతున్నారు. సో ఈ సినిమా తెలంగాణా విలేజ్ బ్యాక్ డ్రాప్ కథగా వస్తుందని చెప్పొచ్చు.



# అనేక గ్రామాల్లో తొలగని బురద

## సీజనల్ వ్యాధుల నివారణకు ఇదే మార్గం

## సవాల్‌గా మారిన పారిశుద్ధ్య నిర్వహణ

ఏలూరు,సెప్టెంబర్18: ఏటా వానాకాలంలో అంటు వ్యాధులు ప్రబలడం సర్వసాధారణంగా మారింది. చలికాంల వచ్చే సరికి స్వైన్ ఫ్లూ లాంటి వ్యాధులు విజృంభిస్తుంటాయి. పట్టణాలు,పల్లెలు అనే తేడా లేకుండా స్వచ్ఛంగా ఉంచాలని పదేపదే ప్రచారం చేస్తున్నా ప్రజలు పట్టించుకోవడం లేదు. ఎవరికి వారు తమకేంటన్న భావనతో అపరిశుభ్రతకు కారణమవుతున్నారు. పశ్చిమగోదావరి జిల్లాలో ఇటీవలి వర్షాలు వరదల కారణంగా పలుప్రాంతాలు కంపు కొడుతున్నాయి. అనేక లంకగ్రామాలు, విలీన మండలాల గ్రామాలు ఇంకా బురదలోనే ఉన్నాయి.ప్రజలు దీంతో సహవాసం చేస్తూ అవస్థలు పడుతున్నారు. మురుగునీటి పారుదల సక్రమంగా లేకపోవడం వల్ల ఏలూరులో వింతవ్యాధి ఇటీవల ప్రజలను తీవ్రంగా భయపెట్టింది. ఇకపోతే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతున్నామని నాయకులు చెపుతున్నా వాస్తవం వేరే రకంగా కనిపిస్తోంది. పారిశుద్ధ్య లేమి కారణంగానే ఇటువంటి వ్యాధులు ప్రబలు తున్న విషయం సుస్పష్టం. అపరిశుభ్రత కారణంగా దోమలు విజృంభించడం, వింతవ్యాధులు విజృంభించడం ప్రజలను ఆందోళనకు గురిచేస్తున్నది. సీజనల్ వ్యాధుల నివారణ ప్రజల భాగస్వామ్యం తోనే సాధ్యమవుతుందని అధికారులు అభిప్రాయపడ్డారు. బహిరంగ ప్రదేశాలు, పట్టణ ప్రాంతాల్లో మున్సిపాలిటీలు దోమల నివారణతో పాటుగా పారిశుద్ధ్య నిర్వహణ చేసేందుకు అన్ని విధాలుగా ప్రయత్నాలు చేస్తున్నారు. ప్రతి ఒక్కరూ తమ ఇళ్లలో పారిశుద్ధ్య నిర్వహణ పైన దృష్టి సారించి, ప్రభుత్వ ప్రయత్నాలతో కలిసి రావాలి.ముఖ్యంగా దోమల ద్వారా వ్యాపించే వ్యాధుల నివారణకు సొంత ఇళ్లలోని పారిశుద్యం అత్యంత కీలకమైన అంశం. ఇళ్ళలో పారిశుద్ధ్య నిర్వహణ కోసం ప్రత్యేక డ్రైవ్ చేపట్టాల్సి ఉంది. ఎప్పటికప్పుడు ప్రజలను చైతన్యవంతం చేసి, పారిశుద్ధ్య నిర్వహణలో వారిని భాగస్వాములను చేసేందుకు ప్రభుత్వ అధికారులు, పురపాలక ప్రతినిధులు కృషి చేస్తూనే ఉన్నారు. ఇళ్ళలో పారిశుద్ధ్య నిర్వహణ చేపట్టి ప్రజలకు ఆదర్శంగా నిలవాలని పదేపదే కోరుతున్నారు. ముఖ్యంగా దోమల వృద్ధికి అవకాశం ఉన్న ఉన్న నీటి తొట్లు, నీటి నిలువ ప్రదేశాల్లో నీటిని తొలగించే చర్యలు తీసుకోవాలన్నారు. దీంతోపాటు ఇంటి మూలల్లో ఉన్న ఉపయోగంలో లేని వస్తువులను తీసివేసి, దోమల లార్వా వృద్ధికి అవకాశం లేకుండా చేసే చర్యలను చేపట్టాలన్నారు.

ప్రతి ఒక్కరూ ఇంటి పారిశుద్ధ్య నిర్వహణ పైన పైన దృష్టి సారించి సీజనల్ వ్యాధుల బారి నుంచి కాపాడుకునే ప్రయత్నం ప్రారంభిం చాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా ఇళ్ళ ముందు కానీ లేదా ఇంటి లోపల నీటి నిలువ ఉండే ప్రాంతాల్లో నీటిని తొలగించే ప్రయత్నం చేయడం లేదా వాటిపైన నూనెను చల్లడం వంటి కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. దీంతోపాటు ఇళ్లలో ఉన్న పనికిరాని లేదా ఉపయోగం లేని లేని వస్తువులను తొలగించుకోవాలని కోరారు. అప్పుడేసీజనల్ వ్యాధులను రాకుండా నిరోధించగలమని అన్నారు. కాలువల్లో వాడిపడేసిన వ్యర్తాలను, స్లాస్టిక్‌ను పడేయడం వల్ల కూడా మురికినీరు నిలిచి పోతోంది. దీనికి ప్రజలే బాధ్యత వహించాలి.

# ప్రతిపక్ష హోదా కోసం పట్టుబట్టమేంటి

## ఎమ్మెల్యేగా ఎన్నికయ్యాక అసెంబ్లీకి రావాల్సిందే

## జగన్, కెసిఆర్‌ల తీరుపై మండిపడ్డ నారాయణ

విజయవాడ,సెప్టెంబర్18: తెలుగు రాష్ట్రాల్లో మాజీ ముఖ్యమంత్రులు అసెంబ్లీకి రాకపోవడంతో సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయినప్పటి నుంచి ఇరు రాష్ట్రాల మాజీ సీఎంలు అసెంబ్లీకి ముఖం చూపించిన దాఖలాలే లేవని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఎమ్మెల్యేలుగా గెలిచిన.. ప్రజా సమస్యల తరఫున వారు మాట్లాడక పోవడంతో.. నియోజకవర్గ ప్రజల్లో నుంచి అసంతృప్తి వ్యక్తం అవుతుంది. అయితే.. ఏపీలో మాజీ సీఎం జగన్ తనకు ప్రతిపక్ష హోదా ఇస్తేనే అసెంబ్లీలో అడుగు పెడతానంటూ.. భీష్మించుకుని కూర్చున్న సంగతి తెలిసిందే. రాజ్యాంగంలో ప్రతిపక్ష హోదాకు ఉన్న నియమ నిబంధనల ప్రకారం జగన్‌కు ప్రతిపక్ష హోదా ఇచ్చేది లేదని కూటమి ప్రభుత్వం ఇప్పటికే పలుమార్లు స్పష్టం చేసింది. మరోవైపు తెలంగాణలో మాజీ సీఎం కేసీఆర్ తన అనారోగ్య సమస్యల వల్ల అసెంబ్లీ సమావేశాలకు రాలేకపోతున్నానని.. కాలం గడుపుతున్నారు. ఈ నేపథ్యంలో తెలుగు రాష్ట్రాల మాజీ సీఎంలపై సీపీఐ నేత నారాయణ కీలక వ్యాఖ్యలు చేశారు. ఎన్నికల్లో పోటీ- చేసి ఎమ్మెల్యేలుగా గెలిచిన మాజీ సీఎం జగన్ రెడ్డి, తెలంగాణ మాజీ సీఎం చంద్రశేఖర్ రావులు అసెంబ్లీకి రావాలని ఆయన డిమాండ్ చేశారు. అసెంబ్లీకీ రాకపోవడం అంటే.. మీకు ఓటు- వేసిన ప్రజానీకాన్ని మోసం చేయటడమే అని మండిపడ్డారు. ప్రతిపక్ష హోదా ఇవ్వలంటే కొన్ని లెక్కలు వుంటాయని.. అవేవి తెలియకుండా జగన్ మాట్లాడుతున్నారని విమర్శించారు. ఎన్నికల్లో గెలిచి అధికారం వస్తే అసెంబ్లీకి వస్తారు.. లేకపోతే ముఖం చాటేస్తారా అని నిలదీశారు. అధికారం ఉన్నా లేకపోయినా అసెంబ్లీకి రావాలని ఆయన డిమాండ్ చేశారు. ఎమ్మెల్యేలుగా గెలిచి అసెంబ్లీకి రాకపోవటం అంటే.. పెళ్లి చేసుకుని కాపురానికి రాకపోవటమే అని నారాయణ సంచలన వ్యాఖ్యలు చేశారు.

# యూరియా కొరతపై వైసిపి వాయిదా తీర్మానం

## మండలిలో చర్చకు పట్టుబట్టిన వైకాపా సభ్యులు

## గందరగోళం మధ్య పది నిముషాలు వాయిదా

అమరావతి,సెప్టెంబర్18: ఏపీ శాసనమండలి సమావేశాలు ప్రారంభమైన కొద్ది సేపటికే వైసీపీ సభ్యుల ఆందోళనతో వాయిదా పడింది. సభ మొదలవగానే యూరియా కొరత, గిట్టుబాటు- ధరలపై వైసీపీ వాయిదా తీర్మానం ఇచ్చింది. అయితే వైసీపీ వాయిదా తీర్మానాన్ని చైర్మన్ తిరస్కరించారు. దీంతో వైసీపీ సభ్యులు సభలో నినాదాలు చేశారు. అయితే యూరియా, గిట్టు-బాటు- ధరలపై సమయం కేటాయించాలని మంత్రి అచ్చెన్నాయుడు కోరారు. చర్చకు తము రెడీ అంటూ సమాధానం ఇచ్చారు. ఎవరి ప్రభుత్వంలో ఏం చేశారు అనేది చర్చలో తేలుద్దామంటూ మంత్రి సవాల్ విసిరారు. యూరియా, పంటలకు గిట్టు-బాటు- ధరలపై బీఏసీ సమావేశంలో సమయం కేటాయిస్తే ఎన్ని గంటలు అయినా చర్చ చేయడానికి ప్రభుత్వం సిద్ధం అని అచ్చెన్న స్పష్టం చేశారు. అయితే మంత్రి సమాధానం చెప్పినప్పటికీ వైసీపీ ఎమ్మెల్సీలు నినాదాలు చేస్తూ చైర్మన్ పోడియం వద్ద ఆందోళనకు దిగారు. యూరియా కొరత సిగ్గు సిగ్గు అంటూ నినాదాలు చేశారు. పంటలకు గిట్టు-బాటు- ధరలు లేవంటూ సిగ్గు సిగ్గు చైర్మన్ పోడియం దగ్గర నినాదాలు చేస్తూ ఆందోళనకు దిగారు వైసీపీ సభ్యులు. అయితే వైసీపీ ఎమ్మెల్సీలకు టీ-డీపీ ఎమ్మెల్సీ కావలి గ్రీష్మ స్ట్రాం÷-రగ్ కౌంటర్ ఇచ్చారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వసతులు కల్పించక పోవడం సిగ్గు సిగ్గు అంటూ ప్రశ్న బీఏసీ సమావేశంలో సమయం కేటాయిస్తే చర్చించేందుకు తాము సిద్ధం అని మంత్రి చెబుతున్నారని వైసీపీ ఎమ్మెల్సీలకు నచ్చచెప్పేందుకు చైర్మన్ ప్రయత్నించారు. అయినా వైసీపీ సభ్యులు నినాదాలు ఆపని పరిస్థితి. మరోవైపు సభలో వైసీపీ సభ్యుల నినాదాలకు పోటీగా టీడీపీ సభ్యులు కూడా నినాదాలు చేశారు.

# మహిళలపై అకృత్యాలకు చర్యలేవీ

## కఠినంగా శిక్షలు వేస్తేనే మార్పు సాధ్యం

అమరావతి,సెప్టెంబర్18: ఇటీవల నల్లగొండలో ఫోక్సో కోర్టులు రేపిస్టులకు జైలుశిక్షలు వేశాయి. సీవిత ఖైదు విధించాయి. అయితే ఇవన్నీ ఆలస్యంగానే అమలవుతున్నాయి. కఠిన శిక్షలు వెంటనే అమలు కావాల్సిన అసవరం ఉంది. ఎన్ని కఠిన చట్టాలను తీసుకుని వచ్చినా లైంగిక వేదింపులు, ప్రేమదాడులు ఆగడం లేదు. అలాగే వరుస ఘటనలు ఎపిలో ఆందోళన కలిగిస్తున్నాయి. మృగాళ్ల కారణంగా ఆడపిల్లలకు భయం కలుగుతోంది. ఆడపిల్లలను కన్న తల్లిదండ్రులు మరింత క్షోభకు గురవుతున్నారు. ఇప్పుడు భయపడేలా పరిస్థితులు దాపురించాయి. దేశవ్యాప్తంగా మహిళలపై జరుగుతున్న అత్యాచారాలు, హత్యలకు కఠిన శిక్షలు పడేలా చూడాలని సత్వర శిక్షలు అమలు చేయాలని యావత్ దేశం కోరుకుంటున్న వేళ కఠిన చట్టాలపై ఆలోచన చేయాలి. మహిళలు, బాలికలపై అత్యాచారాలు, అఘాయిత్యాలకు పాల్పడితే ఉరిశిక్ష విధించేలా చట్టాన్ని రూపొందించాలి. దీనిని నిర్దారించే ఆధారాలున్నప్పుడు 21 రోజుల్లోనే తీర్పు ఇచ్చేలా చారిత్రాత్మక నిర్ణయం తీసుకోవాలి. మహిళలపై అత్యాచారానికి పాల్పడితే అతి త్వరగా నిందితులకు మరణశిక్ష పడేలా చట్టం తీసుకుని రావాలి ఇటువంటి కేసుల్లో నిందితులను దోషులుగా నిర్ధారించే ఆధారాలున్నప్పుడు మూడు వారాల్లోగా అంటే 21 వర్కింగ్ డేస్ ల్లో తీర్పు వచ్చేలా క్రిమినల్ లా చట్టంలో మార్పులు తేవాలి.. కానీ ఇటీవలి ఘటనలు మృగాళ్లలో భయాన్ని కలిగించడం లేదని తెలిస్తోంది. ప్రేమించిన అమ్మాయి పెళ్లికి నిరకారించందనో లేక తనను ప్రేమించడం లేదనో లేకపోతే..ఒంటరి అమ్మాయిలను లేదా మహిళలను లక్ష్యంగా చేసుకుని రెచ్చిపోతున్నారు. రేప్‌లు చేయడం, హత్యలు చేయడం చాలా సులువైన పనిగా చూస్తున్నారు. మహిళలు, చిన్నారులపై నేరాల విచారణకు ప్రతి జిల్లాలోను ప్రత్యేక ఫాస్ట్ ట్రాక్ కోర్టుల్ని ఏర్పాటు చేయాలి. అత్యాచారం, యాసిడ్ దాడులు, వేధింపులు, లైంగిక వేధింపులు వంటి హింసాత్మక ఘటనల్లో నేరాల విచారణకు ప్రతి జిల్లాల్లోను ప్రత్యే కోర్టుల ఏర్పాటుకు ప్రభుత్వాలు ముందుకు రావాలి. అంతేకాదు సోషల్ మీడియా వేదికగా బాధిత మహిళలకు వ్యతిరేకంగా జరుగుతున్న ప్రచారాలకు అడ్డుకట్టవేసేలా చట్టాన్ని రూపొందించాలి. మహిళల గౌరవానికి భంగం కలిగించేలా పోస్టింగ్‌లు పెట్టేవారిపై ఉక్కుపాదం మోపాలి. నిజానికి ఆడవాళ్లపై అకృత్యాలు జరిగిన వెంటనే ఉపశమనం కలిగే చట్టం రావాలని తల్లిదండ్రులు, ప్రతి మహిళ, చెల్లి, ప్రతి ఇంట్లోని ఆడపిల్ల ఎదురు చూస్తోంది. ప్రభుత్వం కఠిన చట్టంతో మహిళలకు భద్రత ఇస్తోందన్న భరోసా రావాలి. అయితే చట్టాలు ఉన్నా ప్రజల్లో మార్పులు మాత్రం రావడం లేదు. దుండగులను కఠినంగా అణచివేస్తే తప్ప మహిళలకు రక్షణ ఉండదని తేలిపోయింది. కఠినంగా అణచివేత చర్యలకు ఉపక్రమించాలన్ని సర్వత్రా విజ్ఞప్తులు వస్తున్నాయి. భయం కలిగేలా పోలీసులు వ్యవహరించాలని కూడా యువతులు కోరుకుంటున్నారు.

# అర్హులందరికీ పెన్షన్ ఇస్తున్నాం

## 11,98,501 మంది పింఛన్ సౌకర్యం

## ఎవ్వరినీ కూడా జాబితా నుంచి తొలగించలేదు

## మండలిలో సభ్యుల ప్రశ్నలకు మంత్రి శ్రీనివాస్ సమాధానం

అమరావతి,సెప్టెంబర్18: అర్హులయిన వారికి పింఛన్లు ఎక్కడా తొలగించలేదని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ స్పష్టం చేశారు. లబ్ధిదారులు ఎవరైనా చనిపోతే వెంటనే ఆ కుటుంబంలో మరొకరికి ఇస్తున్నామని చెప్పారు. అనర్హులకు మాత్రమే నోటీసులు ఇస్తున్నామని చెప్పారు. పింఛను పథకంపై శాసన మండలిలో ప్రశ్నోత్తరాలు సమయంలోపలువురు సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రి సమాధానమిచ్చారు. రాష్ట్రంలో 50-59 ఏళ్ల మధ్య ఉన్న 11,98,501 మంది పింఛను పొందుతున్నారని చెప్పారు. కూటమి ప్రభుత్వం వచ్చాక పేదలకు ఇచ్చే పింఛన్లను రూ.3వేల నుంచి రూ.4వేలకు ఒకేసారి పెంచామన్నారు. అనర్హులకు నోటీసులు ఇచ్చి 2 నెలల్లో రీ వెరిఫికేషన్ చేయాలని వైద్యశాఖకు సూచించామని తెలిపారు. అర్హులైన వారందరికీ ప్రభుత్వం పింఛన్లు ఇస్తోందన్నారు. శాసనమండలి సమావేశాల్లో ప్రశ్నోత్తరాల్లో 50 ఏళ్లకు పింఛన్ పథకంపై చర్చ జరిగింది. సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రి కొండపల్లి శ్రీనివాస్ సమాధానం ఇచ్చారు. 50-59 వయసు మధ్య ఉన్నవారు 11,98,501 మంది పింఛన్ పొందుతున్నారని.. ప్రతి నెలా ఒకటో తేదీన పేదలకు పింఛన్లు ఇస్తున్నామని వెల్లడించారు. వృద్ధులకు ఇచ్చే పింఛన్లను 3 వేల నుంచి 4 వేలకు ఒకేసారి పెంచామని... అర్హులకు ఎక్కడా పింఛన్లు తొలగించలేదని స్పష్టం చేశారు. పెన్షన్ తీసుకునే భర్త చనిపోతే భార్యకు స్పౌజ్ పెన్షన్ అందిస్తున్నామన్నారు. పెన్షన్‌లను 200 నుంచి వెయ్యి రూపాయలు చేసినా, ఆ తర్వాత నాలుగు వేలు చేసినా, 15 వేల వరకు పెన్షన్ అందిస్తోన్న ఘనత ఎన్డీయే ప్రభుత్వానిదే అని మంత్రి చెప్పుకొచ్చారు. పెన్షన్‌లు పెంచుకుంటూ పోతామని మాయ మాటలు చెప్పలేదన్నారు. అత్యవసర పరిస్థితిలో ఊరు దాటి వెళ్ళిన వాళ్లకు మూడు నెలలు సమయం ఇచ్చామని.. తెలిపారు. అర్హులకు ఎక్కడా పెన్షన్‌లను తొలగించలేదని, ప్రతీ అర్హుడికి ఈ ప్రభుత్వంలో పెన్షన్ అందుతుందని స్పష్టం చేశారు. చేనేత కార్మికులకు 50 సంవత్సరాల వయస్సు వారికి ఫించన్ మంజూరు చేశామన్నారు. ఆదివాసి గిరిజనులకు, కల్లు గీత కార్మికులకు పెన్షన్‌లను మంజూరు చేస్తున్నామని మంత్రి కొండపల్లి చెప్పారు. పెన్షన్‌ల పంపిణీపై వైసీపీ తప్పుడు ప్రచారాలు మానుకోవాలని హితవుపలికారు. మూడు వేల పెన్షన్‌ను 5 వేలు పెంచారని, ఇచ్చిన మాట ప్రకారం అధికారంలోకి వచ్చిన వెంటనే మూడు నెలల పెంచిన పెన్షన్ కూడా ఇవ్వడం జరిగిందన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రులలో డయాలసిస్ చేయించు కుంటున్న వారికి వయస్సుతో సంబంధం లేకుండా పెన్షన్ ఇచ్చిన ఘనత ఈ ప్రభుత్వానిదే అని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ సమాధానం ఇచ్చారు.

# సాఫ్ట్‌వేర్‌తో ఓట్ల తొలగింపు అసాధ్యం

## రాహుల్ విమర్శలను ఖండించిన ఇసి

## అబద్దాల ప్రచారంతో అస్థిరత సృష్టించే యత్నం

## రాహుల్ విమర్శలపై మండిపడ్డ బిజెపి నేతలు

న్యూఢిల్లీ,సెప్టెంబర్18: ప్రత్యేక సాఫ్ట్‌వేర్ వాడి ఓట్లను తొలగిస్తున్నారంటూ కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ చేసిన విమర్శలను కేంద్ర ఎన్నికల సంఘం ఖండించింది. అదంతా నిరాధార, అసత్య ప్రచారమని వెల్లడించింది. ఆన్‌లైన్ వేదికగా ఓట్లను తొలగించడం సాధ్యం కాదని స్పష్టం చేసింది. ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేసింది. సంబంధిత వ్యక్తికి సమాచారం ఇవ్వకుండా ఏ ఒక్కరి ఓటు తొలగించడం లేదు.. ఆన్‌లైన్‌లో మరెవరూ తొలగించలేరని కూడా వివరించింది. 2023లో అలంద్ అసెంబ్లీ నియోజవర్గంలో ఓటర్ల తొలగింపునకు విఫల ప్రయత్నాలు జరిగాయి. ఆ వ్యవహారంపై దర్యాప్తు కోసం ఎన్నికల సంఘమే ఫిర్యాదు చేసింది. రికార్డుల ప్రకారం.. అలంద్ అసెంబ్లీకి 2018లో జరిగిన ఎన్నికల్లో భాజపా ఇలా తొలగంపు అన్నది జరగదని కూడా ఇసి స్పష్టం చేసింది. ఇదిలావుంటే ఓట్ల తొలగింపు అంటూ రాహుల్ కావడం లేదు. 2014 నుంచి మోదీజీ సాధిస్తున్న విజయాలన్నీ నిజం కాదని ఆయన ఆరోపిస్తున్నారు. ఈ వ్యాఖ్యలు దేశ ప్రజలకు, ఓటర్లకు అవమానం. ఆయన బాంబు గురించి మాట్లాడుతున్నారు. ఈ ప్రకటనలను తీవ్రంగా ఖండిస్తున్నాను అని మాజీ కేంద్రమంత్రి రవిశంకర్ ఆగ్రహం వ్యక్తంచేశారు. హైడ్రోజన్ బాంబు పేలుస్తామని కాంగ్రెస్ వాళ్లు అంటున్నారు. ఆ బాంబ్ ఇలాగే ఉంటుందా..? వాళ్లు ఓటమిని చవిచూస్తున్నారు. ఈ సమయంలో వారు చేయాల్సింది దానిని అంగీకరించడం. కష్టపడి మా స్థాయికి వస్తామనేలా వారి మాటలు ఉండాలి. అంతేకానీ దానికి బదులుగా వారు కోర్టుల జోక్యాన్ని కోరుకుంటున్నారు. లేకపోతే వేరొకరిపై నిందలు వేస్తున్నారని దిల్లీ మంత్రి మజీందర్ సింగ్ సిర్సా మండిపడ్డారు. బంగ్లాదేశ్, నేపాల్ తరహా అశాంతి భారత్‌లో సృష్టించాని రాహుల్ భావిస్తున్నారని కమలం పార్టీ నేత అనురాగ్ ఠాకూర్ విమర్శించారు. రాహుల్ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ దాదాపు 90 ఎన్నికల్లో ఓటమి చవిచూసిందని, దాంతో ఆయన అసహనం రోజురోజుకూ పెరుగుతోందని ఎద్దేవా చేశారు. క్షమాపణలు కోరడం, కోర్టు మందలింపులు ఆయనకు పరిపాటిగా మారిపోయాయని అన్నారు.

# ప్రతిపక్షహోదా కాదు..సభకు వచ్చి మాట్లాడు

## సభకు రాకుండా హోదా కావాలనడం సిగ్గుచేటు

## ఇలాంటి వారి గూబ పగులగొట్టాలన్న అచ్చన్న



అమరావతి,సెప్టెంబర్18: మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్సీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై మంత్రి అచ్చెన్నాయుడు తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. జగన్ ప్రతిపక్ష హోదా అడగడం పట్ల మండిపడ్డారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ... ప్రతిపక్ష హోదా అడుగుతున్న జగన్ చెంప పగలగొట్టాలంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. 11 సీట్లు- వచ్చిన పార్టీ నేతలు ప్రతిపక్ష హోదా అడుగుతుంటే గూబ పగలగొట్టాలి అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఓడిపోయిన నాయకుడు అసెంబ్లీలోకి వచ్చి కూర్చుంటే ఎంత తప్పో ... జగన్ ప్రతిపక్ష హోదా అడగటం కూడా అంతే తప్పు అని అన్నారు. వైసీపీ ఎమ్మెల్యేల అనర్హత వేటుపై అసెంబ్లీలో చర్చించి స్పీకర్ నిర్ణయం తీసుకుంటారని.. అది స్పీకర్ పరిధిలోని అంశమని వెల్లడించారు. జగన్ ప్రతిపక్ష హోదా అడగటం మానేసి అసెంబ్లీకి వచ్చి ప్రజా సమస్యలపై చర్చించాలి అంటూ అచ్చెన్నాయుడు హితవుపలికారు. వైసీపీ నేతలపై శాసనమండలి చీఫ్ విప్ పంచమర్తి అనురాధ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టిన జగన్, వైసీపీ నేతలు బావిలో దూకాలంటూ మండిపడ్డారు. పోలవరం కట్టనందుకు జగన్ బావిలో దూకాలన్నారు. శాసనమండలిలో వైసీపీ ఎమ్మెల్సీలు పిచ్చి పిచ్చి ప్రశ్నలు అడిగి సమాధానం వినకుండా సభ నుంచి పారిపోతున్నారంటూ వ్యాఖ్యలు చేశారు. వార్డు మెంబర్‌గా కూడా గెలవని సజ్జల కూటమిపై విమర్శలు చేస్తున్నారన్నారు. వైసీపీ నేతలు బయట ఉండి పిచ్చిపిచ్చి విమర్శలు చేస్తే సహించమని.. సభకు వచ్చి మాట్లాడాలని అనూరాధ హితవు పలికారు.

# కాకులకే ఎందుకు పిండం పెట్టాలి ?

(ఆధ్యాత్మిక చింతన )

తిరుమల,సెప్టెంబర్18: మహాలయంలో అంటే పితృపక్షాల సమయంలో మనం కాకులకు ఆహారం ఎందుకు పెడతాము? మన పూర్వీకులు కాకులుగా మారారా? అయితే ఇంతటి అల్ప పక్షిగా ఎందుకు మారారు? ఏదైనా పెద్ద స్థాయిలో ఉన్న పక్షిగా ఎందుకు మారలేదు?'అని భక్తుడొకరు పరమాచార్య స్వామివారిని అడిగాడు. స్వామివారు ఒకసారి చిరునవ్వి, 'తమిళంలో మనం కాకిని 'కాకా' అని పిలుస్తాము. ఇక ఏదైనా ప్రాణిని మనం అవి చేసే శబ్దాలతో పిలుస్తామా? పిల్లిని 'మ్యావ్' అని, చిలుకలు కికి అంటాయి కాబట్టి వాటిని 'కికి' అని పిలుస్తామా? లేదు! కాకిని దాని అరుపుతో పిలుస్తాము. అదే దాని ప్రత్యేకత. క అంటే కాపాత్తు (కాపాడు), రక్షించు అని అర్థం. కనుక నువ్వు కాకికి ఆహారం పెట్టి 'కా కా' అని పిలిస్తే, కాపాడు అని పితృదేవతలని అడిగినట్టు!విరివిగా ఉంటాయి, ఏది పడితే అది తింటాయి కాబాట్టి కాకిని నువ్వు అల్పపక్షి అంటున్నావు. కాకి ఎంత గొప్పదో ఇప్పుడు చెబుతాను విను.

# ఎపి లిక్కర్ స్కామ్ కేసులో ఇడి దాడులు

## ఏకకాలంలో 20 చోట్ల పెద్ద ఎత్తున తనిఖీలు

## సిట్నివేదిక ఆధారంగా రంగంలోకి దగిన ఇడి

అమరావతి,సెప్టెంబర్18(ఆర్‌ఎన్‌ఎ):రూ.3,500 కోట్ల విలువైన ఏపీ లిక్కర్ స్కామ్ అంశంలో కీలక పరిణామం చోటు చేసుకుంది. తెలంగాణ, ఏపీ, తమిళనాడు, కర్ణాటక, దిల్లీలో ఈడీ తనిఖీలు చేపట్టింది. మద్యం కుంభకోణం కేసులో నిందితుల సంస్థలు, కార్యాలయాల్లో అధికారులు సోదాలు చేశారు. 5 రాష్ట్రాల్లోని 20 ప్రాంతాల్లో ఈ సోదాలు జరిగాయి. మరోవైపు ఏపీ మద్యం కుంభకోణం కేసులో సిట్ ఇప్పటివరకూ 29 మంది వ్యక్తులు, 19 సంస్థలను నిందితులుగా చేర్చింది. 12 మందిని అరెస్టు చేసింది. ధనుంజయరెడ్డి (ఏ-31), కృష్ణమోహన్‌రెడ్డి (ఏ-32), బాలాజీ గోవిందప్ప (ఏ-33), పైలా దిలీప్ (ఏ-30)లు బెయిల్‌పై బయటకు రాగా.. చెవిరెడ్డి భాస్కరరెడ్డి, వెంకటేశ్‌నాయుడు సహా మొత్తం 8 మంది ఇంకా జైల్లోనే ఉన్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో ఏకకాలంలో తెలంగాణ, ఏపీ, తమిళనాడు, కర్ణాటక, ఢిల్లీలలోని 20 ప్రాంతాల్లో దాడులు జరిగాయి. మద్యం కుంభకోణం నిందితుల సంస్థలు, కార్యాలయాల్లో అధికారులు సోదాలు చేశారు. లిక్కర్ స్కాంలో ఉన్న నిందితుల ఇళ్లలోనూ ఈడీ సోదాలు జరిగాయి. నకిలీ ఇన్వాయిస్‌లు, పెంచిన మద్యం ధరల వెనుక భారీ స్కాం జరిగినట్లు ఈడీ గుర్తించింది. ఈ కేసులో సిట్ ఇప్పటివరకూ 29 మంది వ్యక్తులు, 19 సంస్థలను నిందితులుగా చేర్చి.. 12 మందిని అరెస్టు చేసింది.ఏపీ మద్యం కుంభకోణం మొత్తం విలువ రూ. 3,500 కోట్లుగా ఈడీ అంచనా వేసింది. నకిలీ ఇన్‌వాయిస్‌లు, పెంచిన బిల్లుల ఆధారంగా కిక్ బ్యాక్‌లు చెల్లింపులు జరిగాయని దర్యాప్తులో బయటపడింది. పలు కంపెనీలు, మద్య వ్యాపారాలకు సంబంధించిన కీలక వ్యక్తులు ఈ స్కాంలో ప్రమేయం ఉన్నట్లు- అనుమానం వ్యక్తం చేస్తోంది. ఫ్రంట్ కంపెనీలు ద్వారా డబ్బు లావాదేవీలు జరిగాయని ఈడీకి ఆధారాలు లభించాయి. కిక్ బ్యాక్‌ల కోసం తప్పుడు ఖర్చుల చూపులు, మేనిప్యులేటెడ్ బిల్లులు వాడారని ఆరోపణలు ఉన్నాయి. నిందితుల ఇళ్లు, ఆఫీసులు, గోదాములు, సంబంధిత అకౌంటింగ్ సంస్థల ప్రాంగణాల్లో శోధనలు జరుగుతున్నాయి.

# పిల్లల రక్షణకు వివిధ శాఖల మధ్య సమన్వయం అవసరం

**శ్రీ రాజశేఖర్,డియల్ యస్ఏ సెక్రెటరీ.**




అనంతపురం(విజయసారథి):గురువారం జిల్లా న్యాయ సేవ సంస్థ డీయల్ యస్ఏమరియు చిల్డ్రన్ ఆఫ్ ఇండియా ఫౌండేషన్ సంస్థ సంయుక్త ఆధ్వర్యంలోజిల్లా న్యాయ సేవ సదన్సమావేశపు హాలులో డీఎల్ యస్ఏ సెక్రెటరీ రాజశేఖర్ అధ్యక్షతనఅనంతపురం ఉమ్మడి జిల్లా స్థాయి పోలీస్,విద్యా, మహిళ శిశు సంక్షేమ,ఆరోగ్య, (మల్టీ స్టేక్ హోల్డర్స్ కన్సల్టెసన్) వివిధ శాఖ అధికారులతో నిర్వహించిన సమ్మేళనంలో ఆన్లైన్ నందు బాలలపై జరిగే దోపిడీ, వేధింపులు,అకృత్యాలకు ఉన్న పాలసీలు,విధానాలు, చట్టాలు మరియు వివిధ శాఖల మధ్య సమన్వయం ఎలా నిర్వహించుకోవాలి,పిల్లలకు ఉన్న సేవలు అందించేందుకు చర్యలు, పిల్లల హక్కుల విభాగం యొక్క ప్రాముఖ్యత గురించి, అధికారుల భాద్యత సూచనలు,పన్నాగాలు రూపకల్పన చేయడం జిల్లాను పిల్లల స్నేహ పూర్వకంగా మార్చడానికి నిబద్ధత కలిగి ఉండటం, ఆన్లైనులో పిల్లలపై లైంగిక దోపిడీ (సిఎస్సి)ని అధికారుల సమన్వయంతో నిరోధించడానికి ప్రభుత్వ విభాగాలు కలిసి పని చేయలని మాట్లాడారు.పిల్లల స్నేహపూర్వక సేవలను అర్థం చేసుకోవడంపిల్లల స్నేహపూర్వక సేవలను అందుబాటులో ఉండేలా చూసుకోవడం పిల్లలకు సురక్షితమైనవిగా పిల్లల అందరిని కలుపుకొనిపోయేవి మరియు పిల్లల అవసరాలకు సున్నితంగా ఉండేలా చూడటం. పిల్లల లైంగిక దోపిడీని ఆఫ్లైన్, ఆన్లైన్ లో దుర్వినియోగం జరగకుండా అవగాహన కల్పించడం. పిల్లల పట్ల జరిగే చర్యల గురించి ముందస్తు గుర్తించడం, డిపార్ట్మెంట్ స్థాయి అధికారులు పాఠశాలలు, బాలికల హాస్టళ్లలో పిల్లల భద్రతా గురించి వాకబు చేయడం.కౌమారదశలో ఉన్నవారిలో ఆన్లైన్ డిజిటల్ భద్రతా అవగాహన, సురక్షితమైన ఇంటర్నెట్ వినియోగాన్ని ప్రోత్సహించండం.జిల్లాలో ప్రతి బిడ్డకు సురక్షితమైన, సమ్మిళితమైన, ప్రతిస్పందించే వ్యవస్థను నిర్మించడానికి ప్రతి శాఖ అధికారి కృషి చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సీఐఎఫ్ జిల్లా కోర్డినేటర్ కొండప్ప, హ్యాండ్స్ డైరెక్టర్ నారాయణ,స్వామి,జిల్లా మిషన్ కోఆర్డినేటర్ శ్రీదేవి, విద్యాశాఖ ఎడి శ్రీనివాసరావు,సిఐ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# లాటరీ ద్వారా 11 బార్ల కేటాయింపు



విశాఖపట్నం(విజయసారథి):జీవీఎంసీ పరిధిలో రెండవ దశ బార్ నోటిఫికేషన్ గురువారం నగరంలో డ్రా జరిగింది. జాయింట్ కలెక్టర్ మయూరి అశోక్ 11 బార్లకు డ్రా తీసి అర్హులను నిర్ణయించారు. 2025 - 2028 సంవత్సరాల కు గాను విశాఖపట్నం జిల్లాలో ప్రభుత్వం 121 బార్లకు ఓపెన్ క్యాటగిరిలో గెజిట్ నోటిఫికేషన్ జారీ చేయడం జరిగింది. వీటిలో గత నెల 30 న జరిగిన డ్రాలో 58 బార్లకు లైసెన్స్ జారీ చేయడం జరిగింది. మిగిలిన 63 బార్లకు రెండవ దశలో నోటిఫికేషన్ జారీ చేయగా 11 బార్లకు 44 అప్లికేషన్ రావడం జరిగింది. అభ్యర్థుల సమక్షంలో జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్ లాటరీ నిర్వహించి సెలెక్ట్ అయిన అభ్యర్థులను ప్రకటించారు. వారు ప్రభుత్వ నిర్ణయించిన రిటైల్ ఎక్సైజ్ టాక్స్ కట్టిన తర్వాత బార్లు ప్రారంభించుకోవచ్చని ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ రామచంద్ర మూర్తి, ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఆర్. ప్రసాద్ తెలిపారు.

# విద్యార్థిపై దాడి

మంత్రాలయం(విజయసారథి):మంత్రాలయంలోని గ్లోబల్ జీనియస్ పాఠశాల వాహన చోదకుడు నరేశ్ విద్యార్థిని బుధవారం చెంపదెబ్బ కొట్టి గాయపరిచాడు. దీనిపై గురువారం విద్యార్థి తల్లిదండ్రులు, బంధువులు, విద్యార్థి సంఘాల నాయకుల ఆధ్వర్యంలో ధర్నా చేశారు. చిన్నారిని కొట్టడానికి కారణం ఏంటని వారు పాఠశాల యాజమాన్యాన్ని ప్రశ్నించారు. పాఠశాలను సీజ్ చేయాలని, ఎంఈఓ?డీఈఓ డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. ప్రైవేటు పాఠశాల బస్సు డ్రైవర్ విద్యార్థిపై దాడి చేసిన ఘటనలో తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు ఎంఈఓ మోహినుద్దీన్ రాగన్న, రెవెన్యూ అధికారులు గురు రాజారావు, జనార్దన్ స్వామి విచారణ జరిపారు. విచారణ అనంతరం డ్రైవర్ను ఉద్యోగం నుంచి తొలగిస్తామని పాఠశాల యాజమాన్యం ప్రకటించింది. మరోవైపు విద్యార్థి సంఘాల నాయకులు పాఠశాల ఫర్నిచర్ను ధ్వంసం చేశారు.ఈ విషయమై విద్యార్థి సంఘాల నాయకులు పాఠశాల యాజమాన్యం, స్థానిక ఎంఈఓలతో వాగ్వాదానికి దిగారు. పాఠశాల యాజమాన్యంపై డీఈఓతో విచారణ జరపాలని పట్టుబట్టారు. అధికారులు డీఈఓకు సమాచారం అందించడంతో ఆయన పాఠశాలకు వచ్చి విచారించారు. పాఠశాల రికార్డులు, హాజరు పట్టికలు, బోధనా సిబ్బంది



# 6.29 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన రహదారిని పరిశీలించిన జిల్లా కలెక్టర్

**గోరుకలు రిజర్వాయర్ రక్షణ పనులు నాణ్యతతో చేపట్టండి.**

**జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా**

.నంద్యాల(విజయసారథి):పాణ్యం నుండి గోరుకల్ రిజర్వాయర్ వరకు 6.29 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన రహదారి పనులను జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి గురువారం సాయంత్రం పరిశీలించారు. కొండజుటూరు, గోరుకల్ , ఎస్ కొట్టాల, దుర్వేసి గ్రామాలను కలుపుతూ 13.125 కి.మీ. పొడవున 6.29 కోట్ల రూపాయల వ్యయంతో పూర్తయిన రహదారి పనులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ రహదారి నిర్మాణం వల్ల 4 గ్రామాలకు సులభ రవాణా సౌకర్యం, వ్యవసాయ ఉత్పత్తుల రవాణాకు సంబంధించి రైతులకు ఉపయోగకరంగా ఉంటుందని కలెక్టర్ పేర్కొన్నారు. రహదారి పనులు నాణ్యత ప్రమాణాలకు లోబడి, సమయానికి పూర్తయ్యేలా అధికారులు కృషి చేసారన్నారు.అనంతరం గోరుకల్లు రిజర్వాయర్ బండ్ పై చేపట్టిన రక్షణ పనులను కలెక్టర్ పరిశీలించారు. ఈ పనులకు 2.5 కోట్ల రూపాయల నిధులు డిఎంఎఫ్ ద్వారా మంజూరయ్యాయని, అందులో ఇప్పటివరకు 60 లక్షల రూపాయల విలువైన పనులు పూర్తయ్యాయని ఎస్ఆర్బిసి ఎస్ఈ శుభకుమార్ కలెక్టర్ కు నివేదించారు. రిజర్వాయర్ బండ్ పై రక్షణ పనులు పూర్తయితే నీటి నిల్వ సామర్థ్యం పెరిగి, సాగు అవసరాలు తీర్చడంతో పాటు స్థానికులకు త్రాగునీటి సౌకర్యం చేకూరుతుందని కలెక్టర్ అన్నారు. ప్రజలకు మౌలిక సదుపాయాలు, సాగు నీరు, రవాణా సౌకర్యాలు కల్పించడమే ఈ పనుల ముఖ్య ఉద్దేశమని కలెక్టర్ స్పష్టం చేశారు. పనుల అమలులో ఎటువంటి జాప్యం చోటుచేసుకోకుండా త్వరితి గతిన పూర్తి చేసి ప్రజలకు ఉపయోగకరంగా మార్చాలని కలెక్టర్ ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు.



# స్విమ్స్ ఆధ్వర్యంలో లింగేశ్వరనగర్ లో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్

**వైద్యాధికారి డాక్టర్ ఉదయశ్రీ**

తిరుపతి(విజయసారథి):మహిళల ఆరోగ్యం కోసం కేంద్ర ప్రభుత్వం అమలుచేస్తున్న స్వస్థ్ నారీ సశక్త్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా టీటీడీకి చెందిన తిరుపతి శ్రీ వెంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ(స్విమ్స్) ఆధ్వర్యంలో గురువారం తిరుపతి రూరల్ మండలం లింగేశ్వర నగర్ లో ఉచిత మొబైల్ క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించినట్టు వైద్యాధికారి డాక్టర్ ఉదయశ్రీ తెలిపారు. ముందుగా క్యాన్సర్ వ్యాధి లక్షణాలు, ముందస్తు నివారణ చర్యలపై అవగాహన కల్పించారు.రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ సహకారంతో తిరుపతి జిల్లాలో పింక్ బస్సు ద్వారా క్యాన్సర్ పై అవగాహన కార్యక్రమాలు, మొబైల్ క్యాన్సర్ స్క్రీనింగ్ వేగవంతంగా జరుగుతున్నాయి. బిపి, షుగరు పరీక్షలతోపాటు పింక్ బస్సులో మహిళలు, పురుషులకు నోటి క్యాన్సర్ పరీక్షలు, మహిళలకు రొమ్ము క్యాన్సర్ నిర్ధారణకు మామోగ్రామ్, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నిర్ధారణ కోసం పాప్ స్మియర్ పరీక్షలను ఉచితంగా నిర్వహించారు. మహిళలు, పురుషులు విశేషంగా విచ్చేసి క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకున్నారు.పింక్ బస్ క్యాంపుల వివరాలు.- సెప్టెంబర్ 22న మంగళం, తారకరామానగర్.స్విమ్స్ డైరెక్టర్ కమ్ వైస్ చాన్సలర్ డాక్టర్ ఆర్వీ కుమార్ ఆదేశాల మేరకు కమ్యూనిటి మెడిసిన్ విభాగాధిపతి డాక్టర్ కె.నాగరాజ్, నోడల్ ఆఫీసర్లు డాక్టర్ టివిడి.ప్రత్యూష, డాక్టర్ ఎం.లలిత్ పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమాల్లో స్విమ్స్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ హరిత, ఎంపిహెచ్ఈఓ శ్రీనివాసులు, సూపర్ వైజర్లు కృష్ణప్రియ, కృష్ణప్రసాద్, ఎమ్ఎల్ హెచ్ పి హేమలత, పీహెచ్సీ సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.




# సాగునీటిపై గళమెత్తిన శంకరన్న

**నియోజకవర్గంలో సాగునీటి సమస్యలపై అసెంబ్లీలో ప్రస్తావన**

**గార మండలంలో టైలెండ్ ప్రాంత రైతుల సమస్యలను సభ దృష్టికి తెచ్చిన శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్**

**స్పందించిన రాష్ట్ర నీటిపారుదలశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు**

**నియోజకవర్గంలో 22 గ్రామాలకు త్వరలో పూర్తిస్థాయిలో సాగునీరందిస్తామన్న మంత్రి**

శ్రీకాకుళం(విజయసారథి):అసెంబ్లీ సాక్షిగా శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ శ్రీకాకుళం నియోజకవర్గ రైతుల సాగునీటి సమస్యలపై గళం విప్పారు. వంశధార రైట్ కెనాల్ నుంచి గార మండలంలోని 37టీ టైల్యాండ్ పరిధిలో ఉన్న గ్రామాలకు సాగునీరందక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని సభ దృష్టికి తెచ్చారు. 37టీని 2006లో పనులు ప్రారంభించి 2009లో నిలుపుదల చేశారని దీంతో 2600 ఎకరాలకు సాగునీరు నిలిచిపోయిందని వివరించారు. ఈ పనులకు సంబంధించి రూ.10.10 కోట్లతో పనులు ప్రతిపాదనలు చేశామని కానీ పాత కాంట్రాక్టు నిలుపుదల చేయకపోవడం వలన పనులు ప్రారంభించలేదని ఎమ్మెల్యే తెలిపారు. నీటిపారుదల విభాగం దీనిని సుమోటోగా స్వీకరించి ఆ కాంట్రాక్టును మూసివేసి పనులు మరలా ప్రారంభించాలని విజ్ఞప్తి చేశారు. దీనికి నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు స్పందిస్తూ గార మండలంలో ఎండిపోయిన ఆయకట్టుకు నీటి సరాఫరా చేసేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. అలాగే గార మండలంలోని అంబళ్లవలస, కొత్తవలస ఎత్తిపోతల సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణానికి సిద్ధంగా ఉన్నట్టు వివరించారు. అంబళ్లవలస ప్రాజెక్టుకు నిధులు మంజూరు చేసి తిరిగి రూపొందిస్తామని స్పష్టం చేశారు. వంశధార రైట్ కెనాల్ పరిధిలోని పలు గ్రామాలకు సంబంధించి 37 టైలాండ్ కు సంబంధించి 4,600 ఎకరాలకు నీరు అందించాల్సి ఉందన్నారు. ఇక్కడ ప్రస్తుతం 2,537 ఎకరాలకు మాత్రమే సాగునీరు అందుతోందని, త్వరలోనే మిగిలిన ప్రాంతానికి పూర్తిస్థాయిలో సాగునీరు అందిస్తామని చెప్పారు. ఈ ప్రాజెక్టు పనులకు సంబంధించి ఏప్రిల్ 22న శ్రీకాకుళం కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వమించిన రివ్యూ మీటింగ్లో ఎమ్మెల్యే ఈ సమస్యలను తమ దృష్టికి తీసుకువచ్చామని సంబంధిత నీటిపారుదల శాఖ అధికారులతో చర్చించి పలు సూచనలు చేశామన్నారు. టైల్యాండ్ ప్రాంతానికి ఎమ్మెల్యే అడిగినట్టు మూడు కిలోమీటర్ల మేర లైనింగ్ నిర్మాణానికి రూ.10 కోట్లతో ప్రతిపాదనలు చేశామన్నారు. పాత కాంట్రాక్టును నిలుపుదల చేసి త్వరలో పనులు ప్రారంభించి టైలెండ్ పరిధిలోని 11 గ్రామాలకు సాగునీరు అందిస్తామని వివరించారు. అలాగే ఉత్తరాంధ్రలో నిలిచిపోయిన సాగునీటి ప్రాజెక్టులను రెండు దశలో పూర్తి చేస్తామన్నారు. శ్రీకాకుళం నియోజకవర్గ రైతుల సమస్యలపై ఎంతో చిత్తశుద్ధి చూపుతున్న ఎమ్మెల్యే శంకర్ కు రైతులు అభినందనలు తెలుపుతున్నారు.



# సూగూరులో రాష్ట్రీయ పోషణ మాసం కార్యక్రమం



.మంత్రాలయం(విజయసారథి):మంత్రాలయం మండలం సుగురు అంగన్వాడీ సెంటరులో గురువారం 8వ రాష్ట్రీయ పోషణ మాసం కార్యక్రమాన్ని సీడీపీవో రాజేశ్వరి, సూపర్వైజర్ సుమిత్ర ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఢిల్లీలో ప్రారంభించారని వారు తెలిపారు. బాల్యదశలో పోషణ, సంరక్షణ, విద్య, స్థూలకాయం వంటి అంశాలపై తల్లులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఏఎన్ఎం సుమంజి, అంగన్వాడీ కార్యకర్త ద్రాక్షయాని పాల్గొన్నారు.

## మంత్రాలయం బస్టాండులో ప్రైవేటు ఆటోలు



మంత్రాలయం(విజయసారథి):ప్రముఖ పుణ్యక్షేత్రం మంత్రాలయంలో రాఘవేంద్ర స్వామి దర్శించేందుకు పెద్ద సంఖ్యలో భక్తులు చేరుతున్నారు. అయితే ఆర్టీసీ అధికారులు తగినన్ని బస్సులు ఏర్పాటు చేయకపోవడంతో ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గతిలేని పరిస్థితుల్లో ఆటోలపై ఆధారపడాల్సి వస్తోందని భక్తులు చెప్పారు. సంబంధిత అధికారులు తక్షణమే అవసరమైన బస్సులు అందుబాటులోకి తేవాలని కోరుతున్నారు.

# బోధన్ సబ్ రిజిస్టర్ ఆఫీస్ కి తాళం.










బోధన్(విజయసారథి):అద్దె బకాయిలు గడిచిన 30 నెలల నుంచి చెల్లించకపోవడంతో భవన యజమానులు తాళం వేశారు ప్రైవేటు భవనం లో సబ్ రిజిస్టర్ ఆఫీసర్ నిర్వహించడం అద్దె బకాయిల కోసం ఎన్నిసార్లు విన్నవించిన అధికారులు పట్టించుకోకపోవడంతో, సుమారు 25 లక్షలు బకాయి ఉన్నట్లు సమాచారం భవన యజమానులు గురువారం ఉదయం తాళం వేశారు, దీంతో అధికారులు బయటే ఉండి పోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. దూర ప్రాంతాల నుంచి రిజిస్ట్రేషన్ కి సంబంధించిన పనుల గురించి వచ్చిన ప్రజలు సైతం బయట ఉండిపోయారు.

# పట్టపగలు దొంగల హల్చల్

నిజామాబాద్(విజయసారథి): నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలం కుర్నాపల్లి గ్రామంలో పట్టపగలు దొంగల హల్చల్. తులసి నరేందర్ రెడ్డి ఇంట్లో, ఉదయం ఇంట్లో వాళ్ళు బయటకు వెళ్లి వచ్చేసరికి ఇల్లు గుల్ల చేసిన దొంగలు. మూడున్నర తులాల బంగారం 30 వేల నగదును దోచుకెళ్లారు, కానీ చీరల మధ్యలో ఉంచినటువంటి 36 తులాల బంగారాన్ని దొంగలు గమనించలేదు. దీంతో కుటుంబ సభ్యులు కొంతమేర ఊపిరి పీల్చుకున్నారు. అనంతరం పోలీసులకు సమాచారం అందించగా ఎ సి పి శ్రీనివాస్ ఆధ్వర్యంలో రూరల్ సీఐ విజయ్ బాబు, ఎడపల్లి ఎస్సై రామ వెంటనే సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



PRINTED, EDITED, PUBLISHED AND OWNED BY P.VENKATESWARLU, PRINTED AT UTTEJITHA PRINTERS, H.No.801, BUDHAWARPETA, KURNOO 518001,A.P, PUBLISHED FROM HO.NO.45/403- 10, BHAGATSING NAGAR, KURNOOL AP, Cell : 9700370499, Email : vijayasarathi2010@gmail.com